తెలుగుకలం

TELUGUKALAM TELUGUDAILY తెలుగు దిన పత్రిక

అనంతపురం | కర్నూలు | కడప | చిత్తూరు | ప్రకాశం | గుంటూరు | విజయవాడ | హైదరాబాద్

సంపుటి : 01 సంచిక : 94 ఎడిటర్. అచుకట్ల ఖాదర్ బాషా పేజిలు : 08 శుక్రవారం 06 - 11 - 2026 వెల రూ. 2 రూ/

నవంబర్ 15లోగా గ్లోబల్ సమ్మిట్ ప్రణాళిక సిద్ధం చేయాలి

- అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు
- హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో గ్లోబల్ సమ్మిట్
- ప్రతి అంతర్జాతీయ ప్రతినిధికి ప్రత్యేక లైజనింగ్ అధికారి నియామకం
- సమ్మిట్‌లో భద్రతకు అత్యంత ప్రాధాన్యత.. పటిష్ట ఏర్పాట్లు చేయాలి
- పర్యాటక, విద్యా రంగాల ప్రగతిని ప్రపంచానికి పరిచయం చేయాలి
- వాతావరణ మార్పులపై ప్రత్యేక చర్చలు నిర్వహించాలని సూచన
- ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఆహ్వానం
- ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో దీపావళి వేడుకల్లో పాల్గొనాలని పిలుపు



హైదరాబాద్ :

తెలంగాణలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. సమ్మిట్‌కు హాజరయ్యే ప్రతినిధులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పక్కాగా ఉండాలని అధికారులను ఆదేశించారు. గ్లోబల్ సమ్మిట్‌కు హాజరయ్యే ప్రతి ప్రతినిధికి ప్రత్యేకంగా ఒక లైజనింగ్ అధికారిని నియమించాలని సీఎం సూచించారు.విమానాశ్రయానికి ప్రతినిధులు చేరుకున్న వెంటనే రిజిస్ట్రేషన్, పాస్‌ల జారీ ప్రక్రియ పూర్తి చేయాలని సమావేశానికి ముందుగానే వారికి అవసరమైన పూర్తి సమాచారాన్ని అందించాలని స్పష్టం చేశారు. ప్రతి విభాగానికి ప్రత్యేక అధికారితో పాటు భద్రతా అధికారిని నియమించాలని రేవంత్ రెడ్డి ఆదేశించారు. సమ్మిట్ నిర్వహణలో భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు.తెలంగాణ రాష్ట్రంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతాలు, చారిత్రక కట్టడాలు, ప్రకృతి అందాలను - మిగతా 2 లో

బీసీ సంఘాల భవనాలకు భారీగా నిధులు



- హైదరాబాద్‌లో 38 బీసీ కుల సంఘాల భవనాలకు నిధులు
- ఆత్మగౌరవ భవనాల నిర్మాణం కోసం రూ. 88.50 కోట్లు మంజూరు
- ఏడాదిలోగా నిర్మాణాలు పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యం
- నిర్మాణాల్లో జాప్యం జరిగితే సంఘాలదే బాధ్యత అని మంత్రి పొన్నం హెచ్చరిక

హైదరాబాద్ :

వెనుకబడిన తరగతుల (బీసీ) సంక్షేమం దిశగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్‌లో 38 బీసీ కుల సంఘాల కోసం 'ఆత్మగౌరవ భవనాల' నిర్మాణానికి రూ. 88.50 కోట్లు మంజూరు చేస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు బీసీ సంక్షేమ శాఖ - మిగతా 2 లో



'ఆర్ఆర్ ట్యాక్స్' నిజమే

అయితే చర్యలేవి?

- మోదీ, షాలకు కేటీఆర్ ప్రశ్న
- ఆర్ఆర్ ట్యాక్స్‌పై కేటీఆర్ మరోసారి విమర్శలు
- చదరపు అడుగుకు రూ.200 వసూలు చేస్తున్నారని ఆరోపణ
- బిల్డర్లు, డెవలపర్లకు విషయం తెలుసన్న కేటీఆర్

హైదరాబాద్ :

తెలంగాణ రాజకీయాల్లో 'ఆర్ఆర్ ట్యాక్స్' వ్యవహారాన్ని మరోసారి తెరపైకి తెచ్చారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. ఈ అంశంపై కాంగ్రెస్ ప్రభుత్వంపై బీజేపీ అగ్రనేతలు ఆరోపణలు చేస్తున్నారే తప్ప చర్యలు ఎందుకు తీసుకోవడం - మిగతా 2 లో

ధైర్యం ఉంటే ప్రధానికి అధికారికంగా లేఖ రాయండి



- రాహుల్‌కు అమిత్ షా కౌంటర్
- రాహుల్ గాంధీపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా విరుచుకుపడ్డారు
- చిత్తశుద్ధి ఉంటే ప్రధానికి అధికారికంగా లేఖ రాయాలని సూచించారు

ఢిల్లీ :

ఎస్ఐఆర్, ఈవీఎంల వ్యవహారంపై ప్రధాని నరేంద్ర మోదీ బహిరంగ చర్చకు రావాలంటూ లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విసిరిన సవాల్‌పై కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పందించారు. రాహుల్‌కు నిజంగానే చర్చించాలనే చిత్తశుద్ధి, ధైర్యం ఉంటే ప్రధానమంత్రికి అధికారికంగా లేఖ రాయాలని సూచించారు. ఎస్ఐఆర్, ఈవీఎంలు, చొరబాటుదారుల అంశాలపై చర్చించేందుకు పార్లమెంట్ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు.హరియాణాలోని కర్నాల్‌లో బీజేపీ నిర్వహించిన 'లోక్‌తంత్ర బచావో, అరాజకత హఠావో' యాత్రలో అమిత్ షా ప్రసంగించారు. పార్లమెంట్‌ను సజావుగా - మిగతా 2 లో

అదుపులోకి తీసుకున్నప్పటి నుంచే 24 గంటల లెక్క

- అరెస్ట్ పై పోలీసులకు సుప్రీంకోర్టు కీలక సూచన!
- వాస్తవ నిర్బంధ సమయం నుంచే 24 గంటల లెక్క
- అధికారిక అరెస్టు నమోదు సమయం ప్రాతిపదిక కాదన్న సుప్రీం
- ప్రయాణ సమయాన్ని మాత్రమే మినహాయించాలని సూచన
- గడువు దాటితే వెంటనే విడుదల చేయాలని స్పష్టీకరణ
- అసలు నిర్బంధ సమయాన్ని మేజిస్ట్రేట్ నమోదు చేయాలని సూచన



ఢిల్లీ :

అరెస్టు చేసిన వ్యక్తిని 24 గంటల్లోగా మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరచాలన్న రాజ్యాంగ నిబంధనపై సుప్రీంకోర్టు కీలక వివరణ ఇచ్చింది. పోలీసులు అధికారికంగా అరెస్టు నమోదు చేసిన సమయం నుంచి కాకుండా.. వాస్తవంగా నిర్బంధించిన - మిగతా 2 లో



డోర్లు మూస్తేనే ఆర్టీసీ బస్సు ముందుకు!

- ప్రవళిక మృతితో అన్ని బస్సులకు డోర్లు తప్పనిసరి చేసిన ఆర్టీసీ
- డోర్లు మూసిన తర్వాతే బస్సులు కదలాలని ఆదేశాలు
- డోర్లు లేని బస్సులకు వెంటనే తలుపులు ఏర్పాటు చేయాలని సూచన

హైదరాబాద్ :

మహిళా కండక్టర్ ప్రవళిక మృతి తెలంగాణ ఆర్టీసీలో కీలక మార్పుకు దారితీసింది. ప్రయాణికుల భద్రతతో పాటు సిబ్బంది రక్షణకు సంస్థ కొత్త నిబంధన తీసుకొచ్చింది. ఇకపై ఆర్టీసీ ఆధ్వర్యంలో నడిచే అన్ని బస్సులకు తప్పనిసరిగా - మిగతా 2 లో



పులివెందుల ఎర్రిపల్లెలో పెట్రోల్ బాంబులతో దాడులు

- పులివెందుల ఎర్రిపల్లె పోలింగ్ కేంద్రం వద్ద తీవ్ర ఉద్రిక్తత
- వైసీపీ, టీడీపీ శ్రేణుల మధ్య వాగ్వాదం, ఘర్షణ
- ఇరు వర్గాలను చెదరగొట్టి, భారీ బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీసులు

అమరావతి :

కడప జిల్లాలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల పోలింగ్ తీవ్ర ఉద్రిక్తతల మధ్య సాగుతోంది. పులివెందుల నియోజకవర్గంలో హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నాయి. పులివెందుల మండలం ఎర్రిపల్లెలోని పోలింగ్ బూత్ వద్ద పరిస్థితి అదుపుతప్పి, పెట్రోల్ బాంబుల దాడుల వరకు వెళ్లింది.వివరాల్లోకి వెళ్తే, ఎర్రిపల్లెలోని పోలింగ్ కేంద్రం వద్దకు పెద్ద సంఖ్యలో వైసీపీ కార్యకర్తలు చేరుకున్నారు. వారు పోలింగ్ - మిగతా 2 లో

అమెరికాతో డీల్‌పై భారత్ ఆచితూచి అడుగులు



- కలిసిరానున్న ఎన్నికల ఫలితాలు!
- అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై భారత్‌కు తగ్గిన తొందర
- రిపబ్లికన్లకు పట్టు తగ్గడంతో సుంకాల విషయంలో కలిసి రావొచ్చని అంచనా
- ఈ పరిణామం భారత ఆర్థిక వ్యవస్థకు సానుకూలమన్న ఎంకే గ్లోబల్ ఫైనాన్షియల్ సర్వీసెస్
- ఇకపై అదనపు సుంకాలు విధించాలంటే సెక్షన్ 301, 232 కింద విచారణలు తప్పనిసరి
- దీంతో భారత్‌కు అకస్మాత్తుగా సుంకాల షాక్ తగిలే ప్రమాదం తగ్గుతుందని అంచనా

ఢిల్లీ :

అమెరికాతో వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవాలన్న భారత్ తొందర తగ్గిందని ఎంకే గ్లోబల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ తాజా నివేదిక వెల్లడించింది. అమెరికా మధ్యంతర ఎన్నికల్లో రిపబ్లికన్లు కాంగ్రెస్‌పై పూర్తి ఆధిపత్యం కోల్పోవడంతో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు నిర్ణయాలు తీసుకునే స్వేచ్ఛ కొంత తగ్గిందని విశ్లేషించింది. దీంతో భారత్‌పై సుంకాల విషయంలో ఆకస్మిక ఒత్తిళ్లు తగ్గే అవకాశం ఉందని పేర్కొంది. - మిగతా 2 లో

ముగిసిన 'పరిషత్' ఎన్నికల పోలింగ్

- 7న ఫలితాలు
- రాష్ట్రంలోని 582 జడ్పీటీసీ, 7,767 ఎంపీటీసీ స్థానాలకు మొత్తం 21,012 మంది అభ్యర్థులు పోటీ చేశారు
- చెదురుమదురు ఘటనలు మినహా ప్రశాంతంగా సాగిన ప్రక్రియ
- ప్రాథమిక అంచనాల ప్రకారం 65--68% పోలింగ్ నమోదు
- నవంబర్ 7న ఓట్ల లెక్కింపు, ఫలితాల వెల్లడి
- స్ట్రాంగ్ రూమ్‌లకు బ్యాలెట్ బాక్సుల తరలింపు



అమరావతి :

ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల సమరంలో కీలక ఘట్టమైన ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ముగిసింది. రాష్ట్రవ్యాప్తంగా గురువారం ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్, సాయంత్రం 5 గంటల వరకు కొనసాగింది. కొన్ని ప్రాంతాల్లో వర్షం కారణంగా ఉదయం పోలింగ్ మందకొడిగా సాగినా, మధ్యాహ్నం నుంచి ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు పోటెత్తారు. చెదురుమదురు ఘర్షణలు, వాగ్వాదాలు మినహా పోలింగ్ ప్రక్రియ చాలా వరకు ప్రశాంతంగా ముగిసింది. సాయంత్రం 5 గంటల సమయానికి క్యూలైన్లలో ఉన్న ఓటర్లందరికీ అధికారులు ఓటు వేసే అవకాశం కల్పించారు.మధ్యాహ్నం 3 గంటల వరకు రాష్ట్రవ్యాప్తంగా 58.55% పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల సంఘం అధికారులు తెలిపారు. పోలింగ్ ముగిసే సమయానికి ఈ శాతం - మిగతా 2 లో

తిరుమల లడ్డూ కేసు విచారణ ఏపీలోనే



- బదిలీ పిటిషన్ కొట్టివేసిన సుప్రీంకోర్టు
- తిరుపతి లడ్డూ నెయ్యి కల్తీ కేసు విచారణపై సుప్రీం కీలక నిర్ణయం
- కేసును ఏపీ నుంచి బదిలీ చేయాలన్న పిటిషన్ కొట్టివేత
- ప్రస్తుత దశలో బదిలీ అవసరం లేదని స్పష్టం చేసిన ధర్మాసనం

అమరావతి :

తిరుమల లడ్డూ కల్తీ నెయ్యి కేసుకు సంబంధించిన విచారణను ఆంధ్రప్రదేశ్ వెలుపలకు బదిలీ చేసేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. ఈ కేసు విచారణను మరో రాష్ట్రానికి మార్చాలని నిందితుల్లో ఒకరు దాఖలు చేసిన పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం - మిగతా 2 లో

తెలుగుకలం
TELUGUKALAM TELUGUDAILY తెలుగు దిన పత్రిక
శుక్రవారం 06 - 11 - 2026

సంపాదకీయం

'మధ్యంతర' భంగపాటు!



తానెంచుకున్న ప్రజాస్వామ్య పథంనుంచి పక్కకు జరిగేది లేదని, నియంత పోకడలకు ఇక్కడ తావు లేదని అమెరికా ముక్తకంఠంతో అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌కు సందేశంపంపింది. ఏ మధ్యంతరమైనా అధ్యక్షుడికి చేదు అనుభవాన్నే మిగులుస్తుంది. కానీ ఈసారి ఉత్తర, దక్షిణాలూ... తూర్పు, పడమరలనే తేడా లేదు. అన్నిచోట్లా రిపబ్లికన్లకు ఎదురు గాలే. చాన్నాళ్ల తర్వాత సెనేట్, ప్రతినిధుల సభలు రెండూ డెమాక్రాట్ల ఆధిపత్యంలోకి వచ్చేశాయి. ఈ భంగపాటు గురించి సర్వేలు నాలుగైదు నెలలుగా జోస్యం చెబుతూనే ఉన్నాయి. కానీ ఈ స్థాయిలో రిపబ్లికన్‌లు తుడిచిపెట్టుకుపోతారని ఎవరూ ఊహించలేకపోయారు.ఎప్పుడూ ఆ పార్టీకే ఆధిక్యత ఉండే కాన్సాస్, అయోవా, టెక్సాస్, ఒహాయో, మెయిన్, నార్త్ కరోలినా, సౌత్ కరోలినా సెనేట్ స్థానాలు డెమోక్రాట్ల ఒళ్లో వాలాయి. కాన్సాస్‌లో 1932 తర్వాత ఒక డెమాక్రాట్ సెనేట్ స్థానాన్ని గెల్చుకోవటం ఇదే తొలిసారి. సౌత్ కరోలినా వందేళ్ల చరిత్రలో తొలిసారి ఆ పార్టీ సెనేట్ స్థానాన్నిదక్కించుకుంది. టెక్సాస్ సెనెటర్‌గా డెమాక్రాట్ గెలవటం 38 ఏళ్లలో ఇది తొలిసారి. జార్జియా, మిషిగన్‌లలో సైతం ఈసారి డెమోక్రాట్లు నువ్వా నేనా అన్న రీతిలో పోటీపడి గెల్చుకున్నారు. నాలుగు స్థానాలున్న అయోవాలో మూడు ఆ పార్టీ ఖాతాలోనే పడ్డాయి. టెక్సాస్‌లో సెనేట్ స్థానంతోపాటు ప్రతినిధుల సభ స్థానం కూడా డెమాక్రాట్ల కైవస మయ్యాయి. రిపబ్లికన్లకు పట్టుండే మిషిగన్‌లో తొలిసారి అబ్దుల్ సయీద్ అనే ముస్లిం విజయం సాధించటమైనా... మిన్నెసోటాలో మొట్టమొదటిసారి మూలవాసీ పెగ్గీ ఫానగాన్ అనే అమెరికన్ మహిళ సెనెటర్ కావటమైనా అసాధారణం.మధ్యంతర పోరులో ట్రంప్‌కు భంగపాటు కలగటం ఇది రెండోసారి. తొలి ఏలుబడిలో 2018 ఎన్నికల్లోనూ ఇదే జరిగింది. కానీ అప్పట్లో ప్రతినిధుల సభలో ఎదురుదెబ్బ తగిలినా, సెనేట్‌లో రిపబ్లికన్లు ఆధిక్యత సాధించారు. ఇప్పుడు రెండుచోట్లా దీనావస్థలో పడ్డారు. ఇదంతా స్వయంకృతం. ఆయన సైనిక దుస్సాహసాలు అమెరికాను కుంగదీశాయి. ఇరాన్ యుద్ధంతో ఇంధనం రేట్లు ఆకాశాన్నంటాయి. నిత్యావసరాల ధరలూ అంతే. వెనిజులా అధ్యక్షుడు మదురో, ఆయన భార్యనూ కిడ్నాప్ చేయించారు. వారిపై బూటకపు కేసులు పెట్టి విచారణ తతంగాన్ని నడుపుతున్నారు. అక్కడి ముడిచమురును ఏకపక్షంగా స్వాధీనం చేసుకోవడానికి రంగం సిద్ధం చేశారు. రాష్ట్రాల హక్కుల్ని హరించటం, పౌరస్వేచ్ఛకు ప్రతిబంధకాలు కల్పించటం, జాతి విద్వేషాలు రెచ్చగొట్టడం మెజారిటీ అమెరికన్లు మెచ్చలేదు. ప్రపంచ దేశాల్ని సుంకాలతో బెదిరించి దారికి తెచ్చుకునే ప్రయత్నాలు చేయడం పౌరులకు మింగుడుపడలేదు. అధ్యక్షుడిగా తనకు పరిమితులుంటాయన్న స్పృహ ఆయనకు ఏనాడూ లేదు.అధ్యక్ష పీఠాన్ని అధిరోహించినవారు పాత యూరోపియన్ పాలకుల మాదిరినియంతలు కారాదన్న సంకల్పంతో అమెరికన్ ప్రజాస్వామ్య నిర్మాతలు తగిన నిరోధక వ్యవస్థల్ని ఏర్పాటుచేశారు. అయితే ట్రంప్ వచ్చాక అవన్నీ చతికిలబడినట్టు కనబడేసరికి అందరూ భయపడ్డారు. కానీ సరైన సమయంలో అవి శక్తిమంతంగా పనిచేశాయి. 'వాటర్‌గేట్' కుంభకోణం అప్పట్లో ఆగ్రహావేశాలు రగిల్చిన స్థాయిలోనే ట్రంప్ కుటుంబ అవినీతి పోకడలు కూడా పౌరుల్లో ఏవగింపు తీసుకొచ్చాయి. టెక్సాస్‌నుంచి ఒహాయో వరకూ... మెయిన్ నుంచి సౌత్ కరోలినా వరకూ ఓటర్లు తమ తీర్పు ద్వారా విస్పష్టంగా ట్రంప్‌ను శిక్షించారు.కానీ వెంటనే అమెరికాలో మారేదేమీ ఉండదు. అర్థరహిత యుద్ధాలను కొనసాగించ టానికి, ఎప్పటిలాగే అయోమయ విదేశాంగ విధానాన్ని పాటించటానికి ఆయనకుఅడ్డంకులుండవు. అంతరంగిక వ్యవహారాలవరకూ ఆయన ఈ రెండేళ్లూ లేమ్ డక్ (శక్తిరహిత) అధ్యక్షుడిగా మిగిలిపోతారు. వైట్‌హౌస్‌పై ఉభయ సభలూ గట్టి నిఘా వేస్తాయి. 'అభిశంసన' భూతం ఆయన్ను వెంటాడుతుంది. అయితే ఈ గెలుపు బలుపు అనుకుంటే డెమాక్రాట్లు దెబ్బతింటారు. ఎన్నికల సరళి చూస్తే ఇప్పటికీ గ్రామాల్లోనూ,ఓ మాదిరి పట్టణాల్లోనూ ట్రంప్ హవా తగ్గలేదు. చిన్నా చితకా పనులు చేసుకునేవారూ, కార్మికులూ ఇంకా ఆయన వెన్నంటే ఉన్నారు. డెమాక్రాట్లు ఈ వర్గాల ఆదరాభిమానాల్ని పొందటానికి వచ్చే రెండేళ్లూ కృషి చేయకపోతే ఈ గెలుపు కెరటం నిలబడదు.

ముగిసిన 'పరిషత్' ఎన్నికల పోలింగ్



మొదటిపేజీ తరువాయి - 65 నుంచి 68 శాతం మధ్య ఉండవచ్చని ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. రాయలసీమ, కోస్తాంధ్రలోని పలు జిల్లాల్లో ఓటర్లు ఉత్సాహంగా ఓటింగ్‌లో పాల్గొనగా, కొన్ని గిరిజన, తీర ప్రాంతాల్లో పోలింగ్ శాతం కాస్త తక్కువగా నమోదైనట్లు సమాచారం. ఈ ఎన్నికల బరిలో నిలిచిన సుమారు 21,012 మంది అభ్యర్థుల భవితవ్యం బ్యాలెట్ బాక్సుల్లో నిక్షిప్తమైంది.రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 659 జడ్పీటీసీ స్థానాలకు గాను 77 స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. 9,821 ఎంపీటీసీ స్థానాలకు గాను 2,051 స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. మిగిలిన జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలకు ఈరోజు పోలింగ్ నిర్వహించారు. పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగానే సాగినప్పటికీ, పల్నాడు, అనంతపురం, చంద్రగిరి, ఎన్టీఆర్ జిల్లాల్లోని కొన్ని పోలింగ్ కేంద్రాల వద్ద వైసీపీ, టీడీపీ శ్రేణుల మధ్య తీవ్ర వాగ్వాదాలు, తోపులాటలు చోటుచేసుకున్నాయి. కొన్ని చోట్ల పెట్రోల్ బాంబులతో దాడులు జరిగాయి. కొన్ని చోట్ల ఇరువర్గాలు కర్రలు, రాళ్లతో దాడులకు దిగడంతో స్వల్ప ఉద్రిక్తత నెలకొంది. అయితే, సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే రంగప్రవేశం చేసి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. ఈ ఘటనల వల్ల పోలింగ్‌కు పెద్దగా అంతరాయం కలగలేదు.పోలింగ్ ముగిసిన వెంటనే అధికారులు పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో బ్యాలెట్ బాక్సులకు సీళ్లు వేసి, కట్టుదిట్టమైన భద్రత నడుమ వాటిని స్ట్రాంగ్ రూమ్‌లకు తరలించారు. ఏవైనా కేంద్రాల్లో తీవ్రమైన అవకతవకలు జరిగినట్లు నిర్ధారణ అయితే, నవంబర్ 6న అక్కడ రీ-పోలింగ్ నిర్వహించే అవకాశం ఉంది. షెడ్యూల్ ప్రకారం, నవంబర్ 7వ తేదీన ఓట్ల లెక్కింపు చేపట్టి, అదే రోజు ఫలితాలను ప్రకటించనున్నారు. ఈ ఫలితాల ఆధారంగా నవంబర్ 11, 12 తేదీల్లో ఎంపీపీ అధ్యక్షులు, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్‌ల ఎన్నికలు జరగనున్నాయి. దీంతో స్థానిక ప్రజాప్రతినిధుల ఎన్నికల ప్రక్రియ పూర్తి కానుంది.

ధైర్యం ఉంటే ప్రధానికి అధికారికంగా లేఖ రాయండి

మొదటిపేజీ తరువాయి -

నడవనివ్వకుండా బయట రాజ్యాంగ పుస్తకాన్ని పట్టుకుని తిరిగితే సరిపోదని, ప్రవర్తన కూడా రాజ్యాంగబద్ధంగా ఉండాలని రాహుల్ గాంధీకి హితవు పలికారు. పార్లమెంట్‌లో చర్చలకు సహకరించకుండా వాకౌట్లు చేయడం, ఆందోళనలకు దిగడం కాంగ్రెస్ సంస్కృతిగా మారిందని విమర్శించారు. మృతుల పేర్లతో పాటు మూడు కోట్ల మంది బంగ్లాదేశ్ చొరబాటుదారులు, రోహింగ్యాల బోగస్ ఓట్లను ఎన్నికల సంఘం తొలగిస్తుంటే రాహుల్ గాంధీకి ఎందుకు అభ్యంతరమని ప్రశ్నించారు. చొరబాటుదారులే కాంగ్రెస్‌కు ఓటు బ్యాంకుగా ఉన్నారని, అందుకే ఓటర్ల జాబితా ప్రక్షాళనను అడ్డుకునేందుకు 'ఓట్ల చోరీ' అంటూ తప్పుదు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. దేశ పౌరులకు మాత్రమే ఓటు హక్కు ఉండాలని, చొరబాటుదారుల పేర్లను ఓటర్ల జాబితా నుంచి తప్పనిసరిగా తొలగించాలని అమిత్ షా పేర్కొన్నారు.ప్రజాస్వామ్యంలో పార్లమెంట్ చర్చలకు అత్యున్నత వేదిక అని అమిత్ షా అన్నారు. అలాంటి వేదికలో కీలక అంశాలపై చర్చించకుండా కాంగ్రెస్ అడ్డంకులు సృష్టిస్తోందని విమర్శించారు. పార్లమెంట్‌ను పనిచేయనివ్వకుండా బయట వీధుల్లో ఆందోళనలు చేస్తూ అరాచకాన్ని ప్రోత్సహిస్తోందని ఆరోపించారు. 80 ఏళ్ల ప్రజాస్వామ్యం తమ మోసాలకు లొంగిపోతుందని కాంగ్రెస్ భావిస్తోందా అని ప్రశ్నించారు. పార్లమెంట్, శాసనసభలు, గ్రామాలు, పొలాల్లోనూ బీజేపీ కాంగ్రెస్‌కు తగిన సమాధానం ఇస్తుందని వ్యాఖ్యానించారు. ప్రజలను సమీకరించి ఆందోళనలు చేయాలని కాంగ్రెస్ భావిస్తే, ఎదుర్కొనేందుకు బీజేపీ కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. 'ప్రజాస్వామ్యాన్ని కాపాడండి, అరాచకాన్ని తొలగించండి' యాత్ర రాహుల్ గాంధీకి బలమైన సమాధానమని పేర్కొన్నారు.మరోవైపు, హరియాణా ముఖ్యమంత్రి నాయబ్ సింగ్ సైనీ కూడా కాంగ్రెస్‌పై విమర్శలు చేశారు. ప్రజాస్వామ్యానికి అతిపెద్ద బలం సామాన్య పౌరుడి ఓటు అని అన్నారు. సంపద, పలుకుబడి, ప్రముఖ కుటుంబాల మద్దతు లేకపోయినా, పోలింగ్ బూత్‌లో ప్రతి పౌరుడికి సమాన ఓటు హక్కు ఉంటుందని వివరించారు. ఆ ఒక్క ఓటు రైతుల కష్టం, కార్మికుల ఆకాంక్షలు, యువత భవిష్యత్తు, మహిళల ఆశలను ప్రతిబింబిస్తుందని పేర్కొన్నారు. ఎన్నికల సంఘం నిర్వహించే ఓటర్ల జాబితా సవరణ సాధారణ ప్రక్రియేనని సైనీ అన్నారు. అయితే కాంగ్రెస్ అసత్యాలను ప్రచారం చేస్తూ దేశవ్యాప్తంగా ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ప్రధాని మోదీ నాయకత్వంలో మహిళలు, యువత, రైతుల సంక్షేమానికి ప్రాధాన్యమిస్తూ దేశం అభివృద్ధి చెందుతోందని బీజేపీ నేతలు పేర్కొన్నారు.కాగా రాహుల్ గాంధీ ప్రధాని మోదీతో బహిరంగ చర్చకు సిద్ధమంటూ చేసిన ఈ వ్యాఖ్య, దేశంలోని 73 శాతం మంది యువత తామిద్దరి మధ్య చర్చను కోరుకుంటున్నారని చెప్పారు. ప్రధాని మోదీ ఎక్కడికీ వెళ్లాల్సిన అవసరం లేదని, కేవలం కీలక దేశీయ అంశాలపై చర్చించడానికి వస్తే చాలని ఆయన పిలుపునిచ్చారు. నిరుద్యోగం, దేశ భద్రత, ఆర్థిక వ్యవస్థ వంటి ప్రజా సమస్యలపై దేశ అగ్రనేతలు ఇద్దరూ ఒకే వేదికపై చర్చించడం ప్రజాస్వామ్యానికి ఎంతో అవసరమని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు.

అదుపులోకి తీసుకున్నప్పటి నుంచే 24 గంటల లెక్క

మొదటిపేజీ తరువాయి - క్షణం నుంచే లెక్కించాలని స్పష్టం చేసింది. ఒక వ్యక్తి స్వేచ్ఛకు భంగం కలిగించి అదుపులోకి తీసుకున్న సమయమే ఈ గడువుకు ప్రాతిపదిక అని తేల్చిచెప్పింది.త్రిపురలో ఎన్‌డీపీఎస్ చట్టం కింద నమోదైన కేసులో బెయిల్ నిరాకరిస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ నలుగురు దాఖలు చేసిన పిటిషన్లపై విచారణ సందర్భంగా ధర్మాసనం ఈ కీలక తీర్పు వెలువరించింది. జస్టిస్ ఉజ్జల్ భుయాన్, జస్టిస్ అతుల్ ఎస్. చందుర్కర్‌లతో కూడిన ధర్మాసనం ఈ మేరకు స్పష్టత ఇచ్చింది.రాజ్యాంగంలోని ఆర్టికల్ 22(2) ప్రకారం అరెస్టయిన వ్యక్తిని ప్రయాణానికి అవసరమైన సమయాన్ని మినహాయించి 24 గంటల్లోగా సమీప మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరచాలి. మేజిస్ట్రేట్ అనుమతి లేకుండా అంతకుమించి నిర్బంధంలో ఉంచడానికి వీల్లేదు. సోదాలు, స్వాధీనం ప్రక్రియ పూర్తయ్యాక పోలీసులు అధికారికంగా అరెస్టు నమోదు చేసినప్పటి నుంచే 24 గంటల గడువు ప్రారంభమవుతుందని భావించడం చట్టవిరుద్ధమే కాకుండా రాజ్యాంగ విరుద్ధమని ధర్మాసనం వ్యాఖ్యానించింది.వాస్తవంగా నిర్బంధించిన సమయం నుంచి 24 గంటలు దాటినా మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరచకపోతే సంబంధిత వ్యక్తిని వెంటనే విడుదల చేయాలని సుప్రీంకోర్టు పేర్కొంది. ఈ గడువును లెక్కించేటప్పుడు అరెస్టు చేసిన ప్రాంతం నుంచి మేజిస్ట్రేట్ కోర్టుకు చేరుకోవడానికి పట్టే ప్రయాణ సమయాన్ని మాత్రమే మినహాయించాలని స్పష్టం చేసింది.అంతేకాదు, 24 గంటల్లోగా కోర్టు ఎదుట హాజరుపరిచినంత మాత్రాన నిర్బంధం చట్టబద్ధమైనట్లు కాదని ధర్మాసనం తెలిపింది. భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (బీఎన్ఎస్ఎస్)లోని సెక్షన్ 58 ప్రకారం.. కేసు పరిస్థితులకు అనుగుణంగా నిర్బంధ సమయం సహేతుకంగా ఉండేలా దర్యాప్తు సంస్థలు చూసుకోవాలని పేర్కొంది.నిందితుడిని తమ ఎదుట హాజరుపరిచినప్పుడు అతడి స్వేచ్ఛకు భంగం కలిగించిన అసలు తేదీ, సమయాన్ని మేజిస్ట్రేట్ నమోదు చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. రాజ్యాంగం నిర్దేశించిన 24 గంటల గడువు పాటించారా? లేదా? అన్నది స్వతంత్రంగా పరిశీలించాలని సూచించింది. నిర్బంధం సహేతుక మైన సమయాన్ని మించిందని భావిస్తే తదుపరి రిమాండ్‌కు అనుమతి నిరాకరించే అధికారం మేజిస్ట్రేట్‌కు ఉంటుందని స్పష్టం చేసింది.

అమెరికాతో డీల్‌పై భారత్ ఆచితూచి అడుగులు

మొదటిపేజీ తరువాయి - ౦

ఈ పరిణామం భారత ఆర్థిక వ్యవస్థకు సానుకూలమని తెలిపింది.అమెరికా గతంలో ప్రకటించిన 18 శాతం సుంకాల విధానం అమల్లోకి రాలేదు. ప్రస్తుతం భారత వస్తువులపై 10 శాతం సెక్షన్ 301 సుంకం మాత్రమే అమలవుతోందని నివేదిక వివరించింది. అంతేకాకుండా, అంతర్జాతీయ అత్యవసర ఆర్థిక అధికారాల చట్టం (ఐఈఈపీఏ) ద్వారా ట్రంప్‌కు ఉన్న ఒత్తిడి తీసుకొచ్చే అవకాశం కూడా తగ్గిందని పేర్కొంది. ఇకపై అదనపు సుంకాలు విధించాలంటే సెక్షన్ 301, 232 కింద విచారణలు నిర్వహించాల్సి ఉంటుందని తెలిపింది. ఈ ప్రక్రియకు ఎక్కువ సమయం పడుతుంది. దీంతో భారత్‌కు అకస్మాత్తుగా సుంకాల షాక్ తగిలే ప్రమాదం తగ్గుతుందని అంచనా వేసింది.అయితే వాణిజ్య రంగంలో అనిశ్చితి పూర్తిగా తొలగిపోలేదని నివేదిక హెచ్చరించింది. ఫార్మా, ఎలక్ట్రానిక్స్ రంగాలపై సెక్షన్ 232 కింద అదనపు సుంకాలు విధించే ప్రమాదం ఉందని పేర్కొంది. రష్యా, ఇరాన్‌తో దౌత్య సంబంధాల్లో ప్రతికూల పరిణామాలు ఎదురైతే.. భారత్ చమురు దిగుమతులపై మళ్లీ ఒత్తిడి పెరిగే అవకాశం ఉందని తెలిపింది. 2028 ఎన్నికలకు ముందు వినియోగదారులకు ధరల ఉపశమనం కల్పించాల్సిన రాజకీయ అవసరం ట్రంప్‌పై ఉంటుందని విశ్లేషించింది.మరోవైపు అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు తగ్గడం భారత్‌కు ఊరటనిస్తోంది. అక్టోబర్ 2026లో నమోదైన గరిష్ఠ స్థాయిలతో పోలిస్తే బ్రెంట్ క్రూడ్ ధర 19 శాతం తగ్గి బ్యారెల్‌కు 95 డాలర్లకు చేరింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు భారత్ చమురు దిగుమతుల బిల్లు 24 శాతం పెరిగింది. ఈ నేపథ్యంలో ధరల తగ్గుదల విదేశీ మారక నిల్వలపై ఒత్తిడిని తగ్గించనుంది.చమురు ధరలు తగ్గడం, డాలర్ బలహీనపడటం రూపాయి స్థిరత్వానికి దోహదపడతాయని నివేదిక పేర్కొంది. అయితే ఆర్బీఐ వద్ద 239 బిలియన్ డాలర్ల ఫార్వర్డ్ డాలర్ బాధ్యతలు ఉండటంతో రూపాయి మరింత బలపడటానికి పరిమితులు ఉండొచ్చని అంచనా వేసింది. మరోవైపు అమెరికాలో ద్రవ్యోల్బణం అధికంగానే కొనసాగితే వడ్డీ రేట్లు త్వరగా తగ్గకపోవచ్చని తెలిపింది. దీంతో ఆర్బీఐ అప్రమత్తంగా వ్యవహరించాల్సి ఉంటుందని నివేదిక వివరించింది.

నవంబర్ 15లోగా గ్లోబల్ సమ్మిట్ ప్రణాళిక సిద్ధం చేయాలి

మొదటిపేజీ తరువాయి -

అంతర్జాతీయ ప్రతినిధులకు పరిచయం చేసేలా ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. పర్యాటక రంగానికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకువచ్చేలా సమ్మిట్‌లో ప్రత్యేక ప్రాధాన్యత కల్పించాలని పేర్కొన్నారు. వాతావరణ మార్పులపై గ్లోబల్ సమ్మిట్‌లో ప్రత్యేక చర్చ జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు.తెలంగాణ విద్యా రంగ ప్రగతిని నర్సరీ నుంచి ఆక్స్‌ఫర్డ్ స్థాయి వరకు ప్రతిబింబించేలా విద్యా వ్యవస్థపై సమ్మిట్‌లో చర్చలు ఉండాలని ఆకాంక్షించారు. గ్లోబల్ సమ్మిట్‌కు ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులను కూడా ఆహ్వానించాలని సీఎం సూచించారు. నవంబర్ 15వ తేదీలోగా సమ్మిట్‌కు సంబంధించిన సమగ్ర ఏర్పాట్ల ప్రణాళికను సిద్ధం చేయాలని అధికారులకు గడువు విధించారు. తెలంగాణ ప్రతిష్టను ప్రపంచ వేదికపై మరింత ఇనుమడింపజేసేలా గ్లోబల్ సమ్మిట్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో నిర్వహించనున్న ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్-2026ను దేశంలోనే అతిపెద్ద పారిశ్రామిక ప్రదర్శనగా నిర్వహించేందుకు విస్తృత ఏర్పాట్లు చేపడుతున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు తెలిపారు.మరోవైపు దీపావళి వేళ ఇందిరమ్మ ఇంట్లో లబ్ధిదారులతో పండుగ జరుపుకుంటానని, లబ్ధిదారుల సొంతింటి సంతోషంలో పాలుపంచుకుంటానని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజాప్రతినిధులు, అధికారులు ఇందిరమ్మ ఇళ్లకు వెళ్లి లబ్ధిదారులతో పండుగ చేసుకోవాలని ఆదేశించారు.

బీసీ సంఘాల భవనాలకు భారీగా నిధులు

మొదటిపేజీ తరువాయి - మంత్రి పొన్నం ప్రభాకర్ వివిధ కుల సంఘాల ప్రతినిధులకు ప్రభుత్వ ఉత్తర్వుల (జీవో) పత్రాలను అందజేశారు. అన్ని కులాల సామాజిక, సాంస్కృతిక, విద్యాభివృద్ధి లక్ష్యంగా ఈ భవనాల నిర్మాణాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిందని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు, ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క సూచనల మేరకు బీసీ ఆత్మగౌరవ భవనాల నిర్మాణ ప్రక్రియను వేగవంతం చేస్తున్నట్లు వివరించారు. గతంలో భూములు కేటాయించినప్పటికీ, కొన్ని పరిపాలనా, సాంకేతిక కారణాల వల్ల నిర్మాణాలు ముందుకు సాగలేదని గుర్తుచేశారు. హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎండీఏ) సహకారంతో ఇప్పుడు ఆ అడ్డంకులన్నీ తొలగిపోయాయని చెప్పారు. స్థలాలను 'రెడీ-టు-కన్‌స్ట్రక్ట్' పద్ధతిలో లేఅవుట్లతో అభివృద్ధి చేశామని, ప్రభుత్వం నిధులు కూడా మంజూరు చేసినందున కుల సంఘాలు తక్షణమే నిర్మాణ పనులు ప్రారంభించాలని సూచించారు.సంవత్సరంలోగా ఈ భవనాల నిర్మాణాలు పూర్తి చేసి బీసీ ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడమే తమ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. నిర్మాణాలకు అవసరమైన అన్ని అనుమతులను ఇంజనీరింగ్ విభాగం, హెచ్ఎండీఏ సమన్వయంతో 'సింగిల్ విండో' విధానంలో జాప్యం లేకుండా మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. నిర్మాణాల పురోగతిపై బీసీ సంక్షేమ శాఖ ప్రతినెలా సమీక్ష నిర్వహిస్తుందని తెలిపారు.బీసీ కుల సంఘాలకు కేటాయించిన ప్లాట్లను ప్రభుత్వం వెనక్కి తీసుకుంటుందంటూ వస్తున్న ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని పొన్నం ప్రభాకర్ తేల్చిచెప్పారు. ఈ భూములు బలహీన వర్గాల ఆస్తులని, వాటిని ఏ ప్రభుత్వం వెనక్కి తీసుకోదని భరోసా ఇచ్చారు. కేటాయించిన నిధులతో నిర్దిష్ట సమయంలోగా భవనాలను పూర్తి చేయాల్సిన బాధ్యత ఆయా సంఘాలపై ఉందని, జాప్యం జరిగితే సంఘాల ప్రతినిధులనే జవాబుదారీ చేస్తామని హెచ్చరించారు.అన్ని బీసీ కుల సంఘాలు సమావేశాలు, జయంతులు, ఇతర సామాజిక కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు వీలుగా హైదరాబాద్‌లో ఐదు ఎకరాల స్థలంలో ఒక సమగ్ర 'బీసీ భవన్' నిర్మించాలనే ప్రతిపాదనను కూడా మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రస్తావించారు.

పులివెందుల ఎర్రిపల్లెలో పెట్రోల్ బాంబులతో దాడులు



మొదటిపేజీ తరువాయి - బూత్‌లోకి వెళ్లేందుకు ప్రయత్నించగా, విధుల్లో ఉన్న పోలీసులు వారిని అడ్డుకున్నారు. ఇదే సమయంలో అక్కడున్న టీడీపీ శ్రేణులకు, వైసీపీ కార్యకర్తలకు మధ్య తీవ్ర వాగ్వాదం మొదలైంది.చూస్తుండగానే మాటల యుద్ధం ముదిరి, ఇరు వర్గాలు ఒకరిపై ఒకరు దాడులకు దిగాయి. పెట్రోల్ బాంబులు, రాళ్లు విసురుకోవడంతో అక్కడ భయానక వాతావరణం నెలకొంది. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు ఇరు వర్గాలను చెదరగొట్టారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు పునరావృతం కాకుండా పోలింగ్ కేంద్రం వద్ద భారీగా బలగాలను మోహరించి, కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు. ఈ ఘటనతో జిల్లాలోని పలు ప్రాంతాల్లో జరుగుతున్న పోలింగ్‌పై ఆందోళన నెలకొంది.

డోర్లు మూస్తేనే ఆర్టీసీ బస్సు ముందుకు!

మొదటిపేజీ తరువాయి - డోర్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. డోర్లు పూర్తిగా మూసిన తర్వాతే బస్సులు కదలాలని ఆదేశించింది. డోర్లు లేని బస్సులను గుర్తించి వెంటనే వాటిని అమర్చాలని అధికారులకు సూచించింది.ఆర్టీసీ పరిధిలోని అన్ని రకాల బస్సులకు ఈ నిబంధన వర్తించనుంది. ఇప్పటివరకు డోర్లు లేకుండా నడుస్తున్న బస్సులను గుర్తించి తక్షణమే తలుపులు ఏర్పాటు చేయాలని సంస్థ ఆదేశించింది. ఇకపై బస్సు బయలుదేరే ముందు డోర్లు మూసి ఉన్నాయో లేదో సిబ్బంది నిర్ధారించుకోవాల్సి ఉంటుంది. ప్రవళిక మృతి నేపథ్యంలో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.మణుగూరు డిపోకు చెందిన మహిళా కండక్టర్ ప్రవళిక విధుల్లో ఉండగా టికెట్ విషయంలో ఓ మహిళా ప్రయాణికురాలితో వివాదం తలెత్తింది. ఈ క్రమంలో ప్రయాణికురాలు ఆమెను బస్సు నుంచి బయటకు నెట్టివేయడంతో ప్రవళిక కిందపడి తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే ఆసుపత్రికి తరలించినా చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన ఆర్టీసీ వర్గాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది.ప్రవళిక కుటుంబాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ పరామర్శించారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రభుత్వం, ఆర్టీసీ సంయుక్తంగా రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా అందజేయనున్నట్లు తెలిపారు. ప్రవళిక తల్లికి ప్రభుత్వ ఉద్యోగం, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయనున్నట్లు వెల్లడించారు. ఆర్టీసీ ప్రత్యేక పాలసీ ద్వారా మరో రూ.కోటి ప్రమాద బీమా కూడా కుటుంబానికి అందనుంది.

తిరుమల లడ్డూ కేసు విచారణ ఏపీలోనే



మొదటిపేజీ తరువాయి - కొట్టివేసింది. ప్రస్తుత దశలో కేసును బదిలీ చేయాల్సినంత బలమైన కారణాలు కనిపించడం లేదని స్పష్టం చేసింది.ఈ కేసులో నిందితుడిగా ఉన్న మహారాష్ట్రకు చెందిన వ్యాపారవేత్త, మాల్గంగా మిల్క్ అండ్ అగ్రో ప్రొడక్ట్స్ ఎండీ మచీంద్ర శాంతారాం లంకే ఈ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. ఏపీలో ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి ఈ కేసుపై రాజకీయ వ్యాఖ్యలు చేస్తున్నారని, దీనివల్ల నిష్పక్షపాత విచారణకు ప్రతికూల వాతావరణం ఉందని పిటిషనర్ తరపు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ దవే కోర్టుకు తెలిపారు.దీనిపై స్పందించిన సీజేఐ జస్టిస్ సూర్యకాంత్... "మా ఆదేశాలతో వారందరినీ మౌనంగా ఉండేలా చేశాం. ఏదైనా జరిగితే మీరు మా వద్దకు రావచ్చు" అని వ్యాఖ్యానించారు. తాము గతంలో ఆదేశాలు ఇచ్చిన తర్వాత కూడా రాజకీయ నేతలు వ్యాఖ్యలు చేశారా? అని ధర్మాసనం ప్రశ్నించింది. కేసు బదిలీకి తగిన కారణాలు లేవని పేర్కొంటూ, పిటిషన్‌ను కొట్టివేస్తున్నట్లు ధర్మాసనం ప్రకటించింది. దీంతో ఈ కేసు విచారణ ఇకపై ఆంధ్రప్రదేశ్‌లోనే కొనసాగనుంది.

'ఆర్ఆర్ ట్యాక్స్' నిజమే అయితే చర్యలేవి?

మొదటిపేజీ తరువాయి - లేదని ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాలను ప్రశ్నించారు. హైదరాబాద్‌కు వచ్చిన ప్రతిసారీ విమర్శలు చేయడం మినహా కేం

తెలుగుకలం
TELUGUKALAM TELUGUDAILY తెలుగు దిన పత్రిక
శుక్రవారం 06 - 11 - 2026

శ్రీ సత్యసాయి జిల్లా ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో భారీ పోలింగ్ నమోదు వివరాలు

శ్రీ సత్యసాయి (తెలుగు కలం) (నవంబర్ 05) : ప్రతినిధి : శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన మండల పరిషత్ ప్రాంతీయ నియోజకవర్గ (ఎంపీటీసీ), జిల్లా పరిషత్ ప్రాంతీయ నియోజకవర్గ (జెడ్పీటీసీ) ఎన్నికలలో ఓటర్లు తమ హక్కును ఉత్సాహంగా వినియోగించుకున్నారు. జిల్లా అంతటా భారీగా ఓటింగ్ నమోదైంది. జిల్లా మొత్తం మీద ఉన్న 32 జెడ్పీటీసీ స్థానాలు మరియు 377 ఎంపీటీసీ స్థానాలకు నిర్వహించిన ఈ పోలింగ్‌లో మొత్తం 11,35,917 మంది ఓటర్లకు గాను 9,35,970 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. దీంతో శ్రీ సత్యసాయి జిల్లా సగటు పోలింగ్ శాతం 82.40% గా రికార్డయింది. పోలింగ్ శాతంలో ధర్మవరం మండలం 91.45% ఓటింగ్‌తో జిల్లాలోనే అగ్రస్థానంలో నిలిచింది. దానిని అనుసరిస్తూ పెనుకొండ 91.44%, పుట్టపర్తి 90.50% పోలింగ్ సాధించి



తొమ్మిది పదుల మార్కును దాటాయి. అదేవిధంగా నల్లచెరువు (88.86%), గండ్లపెంట (87.89%), రొళ్ల (87.70%), అగళి (87.45%), అమడగూరు (85.66%), గుడిబండ (85.56%), సోమందేపల్లి (85.18%), తాడిమర్రి (84.68%), మడకశిర (84.66%), హిందూపురం (84.24%), బుక్కపట్నం (84.00%), రొద్దం (83.40%), తలుపుల (83.23%), చిలమత్తూరు (82.66%), కనగానపల్లి (82.52%) మండలాలు జిల్లా సగటు కంటే ఎక్కువ లేదా సమానమైన పోలింగ్ శాతాన్ని నమోదు చేశాయి. మిగిలిన మండలాలలో బత్తలపల్లి (80.82%), ఓడిచెరువు (80.45%), కదిరి (80.31%), అమరాపురం (79.95%), పరిగి (79.76%), చెన్నేకొత్తపల్లి (79.46%), ఎన్.పి.కుంట (78.83%), నల్లమాడ (78.77%), రామగిరి (77.15%), తనకల్లు (75.98%), ముదిగుబ్బ (75.57%) మండలాలు పోలింగ్ ప్రక్రియను ముగించాయి. కాగా, గోరంట్ల మండలం 75.53% ఓటింగ్‌తో జిల్లాలోనే అత్యల్ప పోలింగ్ నమోదైన మండలంగా నిలిచింది.

గుండెపోటుతో జిల్లా సహాయ మలేరియా అధికారి వెంకటేశ్వర్లు అకాల మృతి

అనంతపురం జిల్లా వైద్యారోగ్య శాఖలో తీవ్ర విషాదం

అనంతపురం (తెలుగు కలం) (నవంబర్ 05) : ప్రతినిధి : అనంతపురం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో తీవ్ర శోకఛాయలు అలముకున్నాయి. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం (డీఎంహెచ్వో) లో సహాయ మలేరియా అధికారిగా బాధ్యతలు నిర్వహిస్తున్న వెంకటేశ్వర్లు (60) గురువారం తీవ్ర గుండెపోటుతో అకస్మాత్తుగా కన్నుమూశారు.

సమావేశంలో ఉన్న సమయంలోనే అస్వస్థత:

గురువారం స్థానిక వైద్యారోగ్య శాఖ కార్యాలయంలో సబ్యూనిట్ మలేరియా అధికారుల సమీక్షా సమావేశం జరుగుతుండగా, ఈ సమావేశానికి వెంకటేశ్వర్లు కూడా హాజరయ్యారు. సమావేశం పురోగతిలో ఉండగానే ఆయనకు ఒక్కసారిగా తీవ్రమైన గుండెపోటు రావడం జరిగింది. ఆయన అస్వస్థతకు గురైన విషయాన్ని వెంటనే గమనించిన తోటి అధికారులు, సిబ్బంది హుటాహుటిన సమీపంలోని ఆస్పత్రికి తరలించి వైద్యం అందించే ఏర్పాటు చేశారు.



చికిత్స పొందుతూ సాయంత్రం వేళ తుదిశ్వాస:

అస్పత్రిలో చేర్పించిన అనంతరం వైద్యులు ఆయనకు అత్యవసర చికిత్స ప్రారంభించారు. అయితే, సాయంత్రం వేళలో ఆయనకు మరోసారి తీవ్ర స్థాయిలో గుండెపోటు వచ్చింది. వైద్యులు ఆయన ప్రాణాలను కాపాడేందుకు శ్రమించినప్పటికీ, ఫలితం లేకపోయి ఆస్పత్రిలో చికిత్స పొందుతూనే వెంకటేశ్వర్లు తుదిశ్వాస విడిచారు. 60 ఏళ్ల వయస్సు కలిగిన ఆయన ఉన్నట్టుండి మరణించడంతో తోటి ఉద్యోగులు, కుటుంబ సభ్యులు తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు.

డీఎంహెచ్వో డా. కట్టా వెంకటేశ్వర్లు సంతాపం:

వెంకటేశ్వర్లు అకాల మరణం పట్ల జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఆయన మృతి వైద్యారోగ్య శాఖకు తీరని లోటని పేర్కొంటూ, ఆయన కుటుంబ సభ్యులకు తమ గాఢ సానుభూతిని తెలిపారు. శాఖ తరఫున ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ సంతాపం ప్రకటించారు. ఆరోగ్య శాఖ అధికారుల నుంచి సిబ్బంది వరకు ప్రతి ఒక్కరూ వెంకటేశ్వర్లు సేవలను గుర్తుచేసుకుంటూ ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రశాంతంగా ముగిసిన జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల పోలింగ్

పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

అనంతపురం (తెలుగు కలం) (నవంబర్ 05) : అనంతపురం జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలు--2026 లో భాగంగా గురువారం నిర్వహించిన జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల పోలింగ్ ప్రక్రియ చెదురుముదురు సంఘటనలు మినహా ప్రశాంత వాతావరణంలో ముగిసింది. ఉదయం 7:00 గంటలకు ప్రారంభమైన ఓటింగ్ సాయంత్రం 5:00 గంటల వరకు వేగంగా సాగింది. ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా యంత్రాంగం మరియు పోలీసు శాఖ కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాయి. జిల్లా వ్యాప్తంగా మొత్తం 12,44,920 మంది ఓటర్లకు గాను 8,01,535 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోవడంతో సాయంత్రం 5:00 గంటల సమయానికి 64.38 శాతం పోలింగ్ నమోదైంది. జిల్లాలో నోటిఫై చేసిన 31 జెడ్పిటిసి స్థానాల్లో 3 స్థానాలు ఏకగ్రీవం కాగా, మిగిలిన 28 స్థానాలకు పోలింగ్ నిర్వహించారు. ఈ స్థానాల్లో 93 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. అలాగే, 450 ఎంపిటిసి స్థానాల్లో 97 స్థానాలు ఏకగ్రీవం కాగా, 353 స్థానాల్లో 785 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారు. ఎన్నికలను నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు జిల్లా వ్యాప్తంగా 1,463 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశారు. వీటిలో 536 సున్నితమైనవిగా, 508 అతి సున్నితమైనవిగా గురించారు. 320 కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్



ద్వారా పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షించారు. ఓటింగ్ నిర్వహణ కోసం 28 మంది ఆర్ఓలు, 28 మంది ఏఆర్ఓలు, 1,913 మంది పీఓలు, 6,150 మంది ఇతర పోలింగ్ సిబ్బందితో పాటు 134 మంది జోనల్ అధికారులు, 496 మంది మైక్రో అబ్జర్వర్లు బాధ్యతలు నిర్వహించారు. శాంతిభద్రతల పరిరక్షణకు 1,947 మంది పోలీసు సిబ్బందితో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలింగ్ సమగ్ర సరళిని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్ జిల్లా కేంద్రం నుంచి ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. సీసీటీవీ కంట్రోల్ రూమ్ ద్వారా అనుమానాస్పద కదలికలు, గొడవల సమాచారం రాగానే వెంటనే పోలీస్ సిబ్బందిని రప్పించి కట్టడికి చర్యలు తీసుకున్నారు. ప్రసార మాధ్యమాలు, ఫిర్యాదుల ద్వారా వచ్చిన ప్రతి అంశంపైనా త్వరితగతిన స్పందిస్తూ ఎన్నికల ప్రక్రియ సునాయాసంగా, ప్రశాంతంగా ముగిసేలా జిల్లా యంత్రాంగం పక్కా చర్యలు చేపట్టింది.

చదువు చెప్పే బడిలోనే చిన్నారులకు భద్రత కరువు...!

పల్లవి పాఠశాలలో ఉపాధ్యాయుడి దూకుడు..

ముగ్గురు విద్యార్థులపై దాడి ఆరోపణలు

బూట్లు లేవని బాలలపై చేయి..

హాస్టల్ భోజనంపైనా గతంలోనే ఫిర్యాదులు

ఎంఈఓ సమక్షంలో ఉపాధ్యాయుడిపై సస్పెన్షన్ చర్యలు..

పాఠశాల నిర్వహణపై సమగ్ర విచారణకు డిమాండ్

గుంతకల్లు నవంబర్ 05 తెలుగు కలం :- విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దాల్సిన పాఠశాలే చిన్నారులకు భయాన్ని పరిచయం చేస్తే ఇక వారిని ఆదుకునేది ఎవరు? క్రమశిక్షణ పేరుతో విద్యార్థులపై శారీరక దాడులకు పాల్పడుతున్నారనే ఆరోపణలు గుంతకల్లు పట్టణంలోని కసాపురం రోడ్డులో ఉన్న పల్లవి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌పై తీవ్ర విమర్శలకు కారణమయ్యాయి. ముగ్గురు విద్యార్థులను ఉపాధ్యాయుడు ప్రేమ్ కుమార్ కొట్టినట్లు తల్లిదండ్రులు ఆరోపించడంతో పాఠశాల వ్యవహారం చర్చనీయాంశమైంది. బూట్లు



ధరించకుండా పాఠశాలకు వచ్చారనే కారణంతో చిన్నారులపై దాడి చేసినట్లు చెబుతున్న ఘటన విద్యార్థుల భద్రతపై ఆందోళన కలిగిస్తోంది.

నిబంధనల పేరుతో బాలలపై దౌర్జన్యమా? :-

విద్యార్థులు పాఠశాల నిబంధనలు పాటించకపోతే వారిని హెచ్చరించడం, తల్లిదండ్రులకు తెలియజేయడం ఉపాధ్యాయుల బాధ్యత. కానీ ఆ చిన్నారుల పరిస్థితిని అర్థం చేసుకోకుండా శారీరకంగా శిక్షించడం ఎంతవరకు సమంజసమనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఒకే గ్రామానికి చెందిన ముగ్గురు విద్యార్థులు ఈ ఘటనలో బాధితులయ్యారన్న ఆరోపణలతో వారి తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యాన్ని ఆశ్రయించారు.

యాజమాన్యానికి తెలియజేయకుండా ఉపాధ్యాయుడి చర్యలు! :-

విద్యార్థులు బూట్లు ధరించకుండా వస్తున్న విషయాన్ని ఉపాధ్యాయుడు ప్రేమ్ కుమార్ పాఠశాల కరస్పాండెంట్ శ్రీనాథ్ రెడ్డి దృష్టికి గతంలో ఒక్కసారి కూడా తీసుకెళ్లలేదని తల్లిదండ్రులు చెబుతున్నారు. చిన్నారులు నిబంధనలు పాటించడం లేదని భావిస్తే యాజమాన్యానికి తెలియజేసి తగిన చర్యలు తీసుకునే అవకాశం ఉన్నప్పటికీ నేరుగా పిల్లలపై చేయి చేసుకోవడం వెనుక కారణమేమిటన్నది ప్రశ్నార్థకంగా మారింది.

భోజనం బాగోలేదని చెప్పినా పట్టించుకోలేదా? :-



ఈ పాఠశాల హాస్టల్‌లో ఉంటున్న విద్యార్థులు భోజనం సరిగా ఉండటం లేదని గతంలోనే తమ తల్లిదండ్రుల వద్ద వాపోయినట్లు సమాచారం. అయితే హాస్టల్‌లో ఎక్కువ మంది విద్యార్థులకు భోజన సదుపాయాలు కల్పించడం కష్టమై ఉంటుందని భావించి తల్లిదండ్రులుగా తామే పిల్లలకు సర్దిచెప్పామని ఓ విద్యార్థి తండ్రి ఆవేదన వ్యక్తం చేశారు. ఇంతవరకు తాము ఎలాంటి ఫిర్యాదు చేయలేదని, పిల్లలకు నచ్చజెప్పుకుంటూ వచ్చామని చెబుతూ ఇప్పుడు చిన్నారులపై దాడి జరగడం ఎంతటి బాధాకరమో వివరించారు. పిల్లల నుంచి వచ్చిన సమస్యలను కూడా సున్నితంగా పరిష్కరించాల్సిన పాఠశాల యాజమాన్యం వాటిపై ఎంతవరకు దృష్టి సారించిందన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

ఫిర్యాదుతో రంగంలోకి అధికారులు.. టీచర్‌పై వేటు :-



విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలకు చేరుకుని జరిగిన ఘటనపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేయడంతో వ్యవహారం విద్యాశాఖ అధికారుల దృష్టికి వెళ్లింది. ఎంఈఓ ఎం.ఎ. మస్తాన్ రావు సమక్షంలో ఉపాధ్యాయుడు ప్రేమ్ కుమార్‌పై సస్పెన్షన్ చర్యలు తీసుకున్నట్లు తెలిసింది. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకుంటామని కరస్పాండెంట్ శ్రీనాథ్ రెడ్డి హామీ ఇచ్చినట్లు సమాచారం. అయితే ఉపాధ్యాయుడిపై చర్యలతో పాటు పాఠశాల నిర్వహణలోని లోపాలపైనా అధికారులు దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని తల్లిదండ్రులు కోరుతున్నారు.

గతంలోనూ ఆరోపణలు.. అధికారులకు తెలిసినా పరిస్థితి మారలేదా? :-

సదరు ఉపాధ్యాయుడిపై గతంలోనూ విద్యార్థులను కొట్టినట్లు ఆరోపణలు ఉన్నాయని ఎంఈఓ మస్తాన్ రావు వెల్లడించినట్లు సమాచారం. గతంలోనే ఇలాంటి ఫిర్యాదులు లేదా ఆరోపణలు ఉన్నప్పుడు వాటిని ఎలా పరిశీలించారు? విద్యార్థుల పట్ల ఉపాధ్యాయుల ప్రవర్తనపై పాఠశాల యాజమాన్యం ఎలాంటి పర్యవేక్షణ చేపట్టింది? అన్న అంశాలు ఇప్పుడు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. గత ఘటనలపై కూడా విచారణ జరిపి వాస్తవాలను బయటపెట్టాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

హాస్టల్ నిర్వహణపై అధికారుల దృష్టి ఎప్పుడు? :-

పాఠశాలలో హాస్టల్ నిర్వహిస్తున్న నేపథ్యంలో దానికి సంబంధించిన అనుమతులు, విద్యార్థులకు కల్పిస్తున్న వసతులపై అనేక ప్రశ్నలు వినిపిస్తున్నాయి. హాస్టల్ నిర్వహణకు అవసరమైన అనుమతులు ఉన్నాయా? విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నారా? తగిన వసతి, వైద్య సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లు ఉన్నాయా? అనే అంశాలను సంబంధిత అధికారులు పరిశీలించాల్సి ఉంది. ముఖ్యంగా చిన్నారులు నివసించే హాస్టళ్ల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉంది.

విద్యార్థులకు ఆటస్థలం కూడా కరువేనా? :-

పుస్తకాలతో పాటు ఆటలు కూడా విద్యార్థుల ఎదుగుదలలో కీలక పాత్ర పోషిస్తాయి. అయితే పల్లవి పాఠశాల హాస్టల్ విద్యార్థులకు తగిన ఆటస్థలం లేదని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. విద్యార్థుల శారీరక వికాసానికి అవసరమైన సౌకర్యాలు కల్పిస్తున్నారా లేదా అన్నది కూడా అధికారులు పరిశీలించాలని కోరుతున్నారు.

పాఠశాలలపై పర్యవేక్షణ ఏదీ? :-

పట్టణంలోని ప్రైవేటు విద్యాసంస్థలు, హాస్టళ్ల నిర్వహణపై సంబంధిత శాఖల అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు చేపట్టాల్సి ఉంది. కానీ ఇలాంటి ఆరోపణలు వెలుగులోకి వచ్చినప్పుడే అధికారుల దృష్టికి సమస్యలు చేరుతున్నాయా? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. పల్లవి పాఠశాలలో విద్యార్థులపై దాడి ఆరోపణలతో పాటు హాస్టల్ అనుమతులు, భోజన నాణ్యత, ఆటస్థలం, ఇతర మౌలిక సదుపాయాలపై సమగ్ర తనిఖీలు చేపట్టాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

బాధ్యులపై చర్యలే కాదు.. విద్యార్థులకు భరోసా కావాలి! :-

ఉపాధ్యాయుడిపై సస్పెన్షన్ చర్యలు తీసుకున్నంత మాత్రాన సమస్య పూర్తిగా పరిష్కారమైనట్లు కాదని తల్లిదండ్రులు అభిప్రాయపడుతున్నారు. పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థికి భద్రత కల్పించడంతో పాటు హాస్టల్‌లో ఉంటున్న చిన్నారులకు నాణ్యమైన భోజనం, మెరుగైన వసతులు అందుతున్నాయా లేదా అన్నది నిర్ధారించాలి. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి పాఠశాల నిర్వహణలోని వాస్తవాలను బయటపెట్టాలి. విద్యార్థుల హక్కులు, భద్రత విషయంలో నిర్లక్ష్యం వహించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

బుక్కరాయసముద్రంలో పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్



అనంతపురం తెలుగుకలం నవంబర్ 05 : బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని స్థానిక సంస్థల ఎన్నికల పోలింగ్ సరళిని అనంతపురం జిల్లా జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ గురువారం ప్రత్యక్షంగా పరిశీలించారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన 40 నుండి 59 పరిధిలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించిన ఆయన, అక్కడి ఓటింగ్ ప్రక్రియ తీరును క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. ఓటర్లకు కల్పించిన సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. స్థానిక సంస్థల జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ జిల్లా వ్యాప్తంగా ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా సజావుగా సాగుతోందని వెల్లడించారు. ఓటర్లు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు.

ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న ట్రాక్టర్, ముగ్గురికి తీవ్ర గాయాలు







కళ్యాణదుర్గం (తెలుగు కలం) (నవంబర్ 05) : ప్రతినిధి : కళ్యాణదుర్గం మండలానికి చెందిన బయటి సముద్రం మరియు చెల్లమేపల్లి గ్రామాల మధ్య గురువారం వేగంగా ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనం ఒక ట్రాక్టర్‌ను బలంగా ఢీకొనడంతో తీవ్ర రహదారి ప్రమాదం సంభవించింది. ఈ ఊహించని ఘటనలో బైక్‌పై ప్రయాణిస్తున్న ముగ్గురు వ్యక్తులు కిందపడి తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదం జరిగిన వెంటనే వాహనాలు ఢీకొన్న శబ్దానికి స్థానిక గ్రామస్థులు సంఘటనా స్థలానికి వేగంగా చేరుకుని క్షతగాత్రులను రక్షించేందుకు సహాయక చర్యలు చేపట్టారు. దెబ్బతిన్న వాహనాల నుంచి గాయపడిన వారిని బయటకు తీసి, ప్రథమ చికిత్స అందిస్తూనే అత్యవసర వాహనంలో సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం బాధితులు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు వైద్య వర్గాలు తెలిపారు. ?సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మార్గాన్ని పరిశీలించి వాహన రాకపోకలను పునరుద్ధరించారు. ఈ ప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాలు మరియు వాహనాల వేగం నిబట్టి పూర్తి వివరాలు సేకరించేందుకు పోలీసులు కేసు నమోదు చేసుకుని ముమ్మర విచారణ చేపట్టారు.

అనంతపురం గ్రామీణంలో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల పోలింగ్ పరిశీలించిన జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్



అనంతపురం తెలుగుకలం నవంబర్ 05 : అనంతపురం గ్రామీణ పంచాయతీ పరిధిలో జరుగుతున్న జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ గురువారం సమీక్షించారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన 107 నుండి 113 వరకు గల పోలింగ్ కేంద్రాలను ఆయన ప్రత్యక్షంగా సందర్శించి, ఎన్నికల నిర్వహణ విధానాన్ని సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ విలేకరులతో మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో, పూర్తి పారదర్శకంగా జరిగేలా జిల్లా యంత్రాంగం అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకుందని స్పష్టం చేశారు. ఓటర్లు ఎలాంటి ఆటంకాలు లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పోలింగ్ కేంద్రాల వద్ద అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించామని, భద్రతాపరంగా కూడా తగిన చర్యలు పూర్తి చేసినట్లు తెలిపారు.

పోలింగ్ అధికారిణి హరిత గౌడ్

మృతి పట్ల సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తీవ్ర సంతాపం



అమరావతి/కూడేరు (తెలుగు కలం) (నవంబర్ 05) : ప్రతినిధి : అనంతపురం జిల్లా కూడేరు మండలం కడదరకుంట పోలింగ్ కేంద్రంలో ఎన్నికల విధులు నిర్వహిస్తూ పోలింగ్ అధికారిణి శ్రీమతి హరిత గౌడ్ (58) మృతి చెందిన ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. అనంతపురం జిల్లా రాయదుర్గం నియోజకవర్గం డి.హీరేహల్ మండలం కాదలూరు గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో సెకండరీ గ్రేడ్ టీచర్‌గా పనిచేస్తున్న హరిత గౌడ్, ఎన్నికల విధులకు హాజరయ్యారు. ఈ క్రమంలో గురువారం విధుల్లో ఉండగా ఆమెకు అకస్మాత్తుగా శ్వాస సంబంధిత సమస్య తలెత్తి తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. పోలింగ్ కేంద్రంలో అందుబాటులో ఉన్న వైద్య బృందం వెంటనే స్పందించి ఆమెను కూడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి అత్యవసర వైద్య చికిత్స అందించినప్పటికీ, ఫలితం లేక మధ్యాహ్నం 12:50 గంటల సమయంలో గుండెపోటుతో ఆమె తుదిశ్వాస విడిచారు. ఎన్నికల విధుల్లో ఉన్న అధికారిణి ప్రాణాలు కోల్పోవడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు తీవ్ర విచారాన్ని, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. బాధ్యతాయుతమైన విధులు నిర్వహిస్తున్న సమయంలో హరిత ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని పేర్కొంటూ, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. హరిత గౌడ్ కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని సీఎం చంద్రబాబు భరోసా ఇచ్చారు. మరోవైపు, మృతురాలి కుటుంబానికి ప్రభుత్వం నుంచి అందాల్సిన అన్ని రకాల ఆర్థిక సహాయాలు, ఇతర ప్రయోజనాలను ఎలాంటి జాప్యం లేకుండా త్వరితగతిన అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాలు జారీ చేశారు.

గుత్తిలో విద్యుత్ స్తంభం కూలి ద్విచక్ర వాహనదారుడు మృతి, మరొకరికి తీవ్ర గాయాలు





గుత్తి (తెలుగు కలం) (నవంబర్ 05) : ప్రతినిధి : అనంతపురం జిల్లా గుత్తి ఆర్ఎస్ పరిధిలోని చంద్ర ప్రియ నగర్ సమీపంలో గురువారం ఒక ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. మంత్రాలయం నుంచి బెంగళూరు వైపు వేగంగా వెళుతున్న ఒక కారు అదుపుతప్పి రహదారి డివైడర్ మధ్యలో ఉన్న వీధి లైట్ల స్తంభాన్ని బలంగా ఢీకొట్టింది. ప్రమాద తీవ్రతకు ఆ విద్యుత్ స్తంభం ఒక్కసారిగా విరిగి రోడ్డుపై ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనంపై పడింది. ఈ దుర్ఘటన సమయంలో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న తుగ్గిలి మండలం చెన్నంపల్లి గ్రామానికి చెందిన భాస్కర్ గౌడ్ తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు. ఆయనతో పాటు బైక్‌పై ఉన్న బోయ కలచట్ల వెంకన్నకు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు వెంటనే స్పందించి, తీవ్రంగా గాయపడిన వెంకన్నను మెరుగైన చికిత్స నిమిత్తం గుత్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం తరలించిన పోలీసులు, ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసి పూర్తిస్థాయి దర్యాప్తు చేపడుతున్నారు.

మురసు తుఫాను బీభత్సం

జలదిగ్బంధంలో పెనుమంట్ర గ్రామాలు

చేతికొచ్చిన పంట కొట్టుకుపోవడంతో

కన్నీరుమున్నీరవుతున్న రైతాంగం





పెనుమంట్ర (తెలుగు కలం) (నవంబర్ 05) : ప్రతినిధి : పశ్చిమ గోదావరి జిల్లా ఆచంట నియోజకవర్గ పరిధిలోని పెనుమంట్ర మండలంలో తీవ్ర తుఫాను 'మురసు' కనువిప్పు కలిగించే రీతిలో వినాశనం సృష్టించింది. వర్షపు నీరు పోటెత్తడంతో పెనుమంట్రతో పాటు నత్తరామేశ్వరం, ఎస్. ఇలిండ్రపర్రు, మల్లిపూడి, జుత్తుగా గ్రామాలు బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయి పూర్తిగా జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. తుఫాను తీవ్రతకు గోస్తాని నది ప్రవాహం ఉగ్రరూపం దాల్చింది. ఈ వరద ఉధృతికి భారీ చెట్లు విరిగిపడటంతో పాటు భారీగా గుర్రపు డెక్క నదిలో అడ్డుపడటంతో ప్రవాహానికి తీవ్ర నిరోధం ఏర్పడింది. నది నీరు ముందుకు వెళ్లకుండా వెనక్కి తన్నడంతో దిగువనున్న వేలాది ఎకరాలలో కోతకు సిద్ధంగా ఉన్న వరి పంట పూర్తిగా నీట మునిగిపోయింది. ఎన్నో నెలలుగా చెమటోడ్చి సాగుచేసిన పంట కళ్ళ ముందే కొట్టుకుపోవడంతో స్థానిక రైతాంగం కన్నీరుమున్నీరుగా విలపిస్తోంది. ఒకవైపు జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల సన్నాహాలు, మరోవైపు తుఫాను సహాయక చర్యలలో నిమగ్నమై ఉన్నామని అధికారులు చెబుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో బాధితులకు తగిన సహాయం అందడం లేదని గ్రామస్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తుఫాను ప్రభావంతో విద్యుత్ వ్యవస్థ పూర్తిగా ధ్వంసమై రోజుల గడుస్తున్నా అనేక గ్రామాల్లో కరెంటు పునరుద్ధరణ జరగలేదు. దీంతో పల్లెలు చీకటిలోనే అల్లాడుతుండగా, తాగునీటి సరఫరా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ తుఫాను ధాటికి పెనుమంట్ర మండలంలోని మార్టేరు – తాడేపల్లిగూడెం ప్రధాన రహదారిని ఆనుకుని ఉన్న జగనన్న కాలనీ పరిస్థితి మరింత దయనీయంగా మారింది. కాలనీ మొత్తం నిండా మోకాలి లోతు నీరు చేరడంతో నివాసితులు ఇళ్లలోకి వెళ్లలేని పరిస్థితి దాపురించింది. నిలిచిపోయిన నీటి కారణంగా చిన్న పిల్లలు, వృద్ధులు, అనారోగ్యంతో ఉన్నవారు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఈ విపత్కర పరిస్థితుల్లో ప్రభుత్వం వెంటనే స్పందించాలని పశ్చిమ గోదావరి ప్రజలు, రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. అధికారులు తక్షణమే క్షేత్రస్థాయి పరిశీలన జరిపి పంట నష్టాన్ని అంచనా వేసి బాధితులకు తగిన పరిహారం అందజేయాలని డిమాండ్ చేస్తున్నారు. అలాగే, గోస్తాని నదిలో అడ్డుపడిన చెట్లు, గుర్రపు డెక్కను యుద్ధ ప్రాతిపదికన తొలగించి నీటి ప్రవాహాన్ని సుగమం చేయాలని, జగనన్న కాలనీలోని ముంపు నీటిని మోటార్ల ద్వారా తోడి బాధితులకు సురక్షిత పునరావాసం కల్పించాలని కోరుతున్నారు. అన్ని గ్రామాల్లోనూ విద్యుత్ సరఫరాను తక్షణమే పునరుద్ధరించాలని, ప్రభుత్వం స్పందించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు దిగుతామని హెచ్చరిస్తున్నారు.

సాకే లక్ష్మికి జాతీయ సాహస బాలల పురస్కారం

అందించాలని రాష్ట్రపతికి సత్యకుమార్ లేఖ





ధర్మవరం (తెలుగు కలం) (నవంబర్ 05) : ప్రతినిధి : రాప్తాడు ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థిని గోపికపై జరిగిన దాడి ఘటనలో, ప్రాణాలకు తెగించి స్నేహితురాలిని కాపాడిన సాకే లక్ష్మి అసాధారణ ధైర్యసాహసాలు ప్రదర్శించిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ కొనియాడారు. ఆపద సమయంలో తన భద్రతను సైతం లెక్కచేయకుండా వెనుకడుగు వేయకుండా నిలబడటం గొప్ప మానవత్వానికి నిదర్శనమని ప్రశంసించారు. ఈ నేపథ్యంలో, లక్ష్మి ప్రదర్శించిన అసాధారణ సాహసానికి జాతీయ స్థాయిలో తగిన గుర్తింపు లభించాలని కోరుతూ భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు మంత్రి సత్యకుమార్ యాదవ్ నవంబర్ 1వ తేదీన ప్రత్యేక లేఖ రాశారు. లక్ష్మికి "జాతీయ సాహస బాలల పురస్కారం" అందించాలని ఆ లేఖలో ఆయన అధికారికంగా సిఫార్సు చేశారు. లక్ష్మి చూపిన సమయస్ఫూర్తి, తెగువ, మరియు నిస్వార్థ సేవ దేశంలోని ప్రతి విద్యార్థికి స్ఫూర్తిదాయకమని మంత్రి పేర్కొన్నారు. ఆర్థికంగా అత్యంత నిరుపేద కుటుంబానికి చెందిన లక్ష్మి, ఈ సాహసంతో మానవత్వం మరియు సామాజిక బాధ్యతలకు నిలువెత్తు రూపంగా నిలిచిందని తెలిపారు. జాతీయ స్థాయి అవార్డుతో పాటు ఆర్థికంగా వెనుకబడిన ఆమె కుటుంబానికి కూడా తగిన సహాయ సహకారాలు అందించాల్సిన అవసరం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

సీఐ వైఖరిపై వైఎస్ఆర్‌సీపీ నేత ఉషశ్రీ ఆందోళన



గోరంట్ల (తెలుగు కలం) (నవంబర్ 05) : ప్రతినిధి : శ్రీసత్యసాయి జిల్లా గోరంట్ల మండలంలోని మలసముద్రం పంచాయతీ పరిధిలో గురువారం తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. స్థానిక పోలింగ్ కేంద్రాల వద్ద ఒక రాజకీయ పార్టీకి చెందిన నాయకులు ఓటర్లకు నగదు పంచుతున్నారనే సమాచారం అందుకున్న సీఐ శేఖర్ తన సిబ్బందితో కలిసి వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అయితే, పోలీసులు అక్కడికి చేరుకుంటున్న సమయంలో వైఎస్ఆర్‌సీపీ ఇన్‌ఛార్జ్ ఉషశ్రీ సీఐను అడ్డుకోవడానికి తీవ్రంగా ప్రయత్నిస్తూ ఆయన వైపు పరుగులు తీశారు. ఈ క్రమంలో సీఐ శేఖర్ తమ నాయకులను, కార్యకర్తలను తీవ్రంగా దూషించారని వైఎస్ఆర్‌సీపీ శ్రేణులు ఆరోపించాయి. పోలీసుల ప్రవర్తనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన ఉషశ్రీ, తన అనుచరులు మరియు పార్టీ కార్యకర్తలతో కలిసి ప్రధాన రహదారిపై బైఠాయించి రోడ్డు రోకోకు దిగారు. బాధ్యతాయుతమైన అధికారిగా ఉండాల్సిన సీఐ తమపై అనుచిత వ్యాఖ్యలు చేశారని, ఆయనపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. రహదారిపై ధర్నా కారణంగా ఆ ప్రాంతంలో కాసేపు వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. పరిస్థితి చేయి దాటిపోకుండా పోలీసులు అదనపు బలగాలను రప్పించి నిరసనకారులను సర్దిచెప్పేందుకు ప్రయత్నించడంతో ఆ ప్రాంతంలో వాతావరణం ఉద్రిక్తంగా మారింది.

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో

విలువైనది కొండూరు హరినాథ్ రెడ్డి



పెద్దవడుగూరు (తెలుగు కలం) (నవంబర్ 05) : ప్రతినిధి : ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి పౌరుడికి లభించిన ఓటు హక్కు ఎంతో అమూల్యమైనదని, దానిని ప్రతి ఒక్కరూ బాధ్యతగా వినియోగించుకోవాలని క్లాస్ 1 కాంట్రాక్టర్ కొండూరు హరినాథ్ రెడ్డి అన్నారు. అనంతపురం జిల్లా పెద్దవడుగూరు మండలంలో గురువారం నిర్వహించిన జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల పోలింగ్‌లో ఆయన తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ సందర్భంగా కేంద్రాల వద్దకు రావడం ఇబ్బందిగా మారిన పలువురు దివ్యాంగులు, వృద్ధులకు సహాయం అందించి, వారు సునాయాసంగా ఓటు వేసేలా ఆయన ప్రత్యేకంగా సహకరించారు. ఈ సందర్భంగా కొండూరు హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామ స్వరాజ్య సాధనకు, స్థానిక అభివృద్ధికి సరైన నాయకత్వాన్ని ఎన్నుకోవడంలో ప్రతి ఓటరు వహించే పాత్ర అత్యంత కీలకమైనదని స్పష్టం చేశారు. అర్హులైన పౌరులందరూ విధిగా పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి ఓటింగ్ ప్రక్రియలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ ప్రజాస్వామ్య పండుగ ప్రశాంత వాతావరణంలో పూర్తయ్యేందుకు రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలందరూ సామరస్యంగా సహకరించాలని ఆయన ఆకాంక్షించారు.

అనంతపురం రూరల్ మండలంలో

ప్రశాంతంగా ముగిసిన జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల పోలింగ్



అనంతపురం(తెలుగు కలం) (నవంబర్ 05) : ప్రతినిధి : అనంతపురం జిల్లాలోని అనంతపురం రూరల్ మండల పరిధిలో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ గురువారం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అత్యంత ప్రశాంత వాతావరణంలో ముగిసింది. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన ఓటింగ్ సాయంత్రం 5 గంటల వరకు నిరంతరాయంగా కొనసాగింది. ఉదయం నుంచే ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చారు. ఈ ఎన్నికల సందర్భంగా శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా జిల్లా ఎస్పీ పి.జగదీష్ నేతృత్వంలో పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. మండలవ్యాప్తంగా ఉన్న సున్నితమైన పోలింగ్ కేంద్రాలు, సమస్యాత్మక ప్రాంతాలు మరియు పోలింగ్ పరిసరాల్లో భారీగా పోలీస్ బలగాలను మోహరించి, భద్రతా పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించారు. పోలీసు యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా వ్యవహరించడం వల్ల రూరల్ మండలంలో ఎక్కడా ఎలాంటి చిన్నపాటి అల్లర్లు లేదా ఘర్షణలకు తావులేకుండా ఎన్నికలు శాంతియుతంగా జరిగాయి. ఓటర్లు ఎటువంటి భయాందోళనలు లేకుండా స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా కట్టుదిట్టమైన వాతావరణాన్ని కల్పించినందుకు స్థానిక ప్రజలు, ఓటర్లు జిల్లా పోలీసు అధికారులకు మరియు సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

సీఐ వైఖరిపై వైఎస్ఆర్‌సీపీ నేత ఉషశ్రీ ఆందోళన

గోరంట్ల (తెలుగు కలం) (నవంబర్ 05) : ప్రతినిధి : శ్రీసత్యసాయి జిల్లా గోరంట్ల మండలంలోని మలసముద్రం పంచాయతీ పరిధిలో గురువారం తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. స్థానిక పోలింగ్ కేంద్రాల వద్ద ఒక రాజకీయ పార్టీకి చెందిన నాయకులు ఓటర్లకు నగదు పంచుతున్నారనే సమాచారం అందుకున్న సీఐ శేఖర్ తన సిబ్బందితో కలిసి వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అయితే, పోలీసులు అక్కడికి చేరుకుంటున్న సమయంలో వైఎస్ఆర్‌సీపీ ఇన్‌ఛార్జ్ ఉషశ్రీ సీఐను అడ్డుకోవడానికి తీవ్రంగా ప్రయత్నిస్తూ ఆయన వైపు పరుగులు తీశారు. ఈ క్రమంలో సీఐ శేఖర్ తమ నాయకులను, కార్యకర్తలను తీవ్రంగా దూషించారని వైఎస్ఆర్‌సీపీ శ్రేణులు ఆరోపించాయి. పోలీసుల ప్రవర్తనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన ఉషశ్రీ, తన అనుచరులు మరియు పార్టీ కార్యకర్తలతో కలిసి ప్రధాన రహదారిపై బైఠాయించి రోడ్డు రోకోకు దిగారు. బాధ్యతాయుతమైన అధికారిగా ఉండాల్సిన సీఐ తమపై అనుచిత వ్యాఖ్యలు చేశారని, ఆయనపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. రహదారిపై ధర్నా కారణంగా ఆ ప్రాంతంలో కాసేపు వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. పరిస్థితి చేయి దాటిపోకుండా పోలీసులు అదనపు బలగాలను రప్పించి నిరసనకారులను సర్దిచెప్పేందుకు ప్రయత్నించడంతో ఆ ప్రాంతంలో వాతావరణం ఉద్రిక్తంగా మారింది.

ఏపీహెచ్ఈఎఫ్ఆర్ఎంసీ సీఈఓగా

బాధ్యతలు స్వీకరించిన ప్రొఫెసర్ ఎస్. కృష్ణయ్య



అనంతపురం(తెలుగు కలం) (నవంబర్ 05) : ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా ఫీజుల నియంత్రణ, పర్యవేక్షణ కమిటీ (ఏపీహెచ్ఈఎఫ్ఆర్ఎంసీ) సభ్య కార్యదర్శి, సీఈఓగా అనంతపురం జేఎన్‌టీయూ సీనియర్ ప్రొఫెసర్ ఎస్. కృష్ణయ్య బాధ్యతలు స్వీకరించారు. గురువారం అధికారికంగా బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ కృష్ణయ్య మాట్లాడుతూ, తనపై నమ్మకంతో ఇంతటి కీలకమైన బాధ్యతలను అప్పగించిన రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ప్రభుత్వం తనపై ఉంచిన విశ్వాసాన్ని ఏమాత్రం వమ్ము చేయకుండా నిలబెట్టుకుంటానని, తనకు కేటాయించిన బాధ్యతలను అత్యంత సమర్థవంతంగా మరియు పారదర్శకంగా నిర్వహించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు.

గుత్తి అనంతపురంలో వృథాగా పోతున్న తాగునీరు

పర్యవేక్షణ కరవై నిరుపయోగమవుతున్న వనరులు



పెద్దవడుగూరు (తెలుగు కలం) (నవంబర్ 05) : ప్రతినిధి : అనంతపురం జిల్లా పెద్దవడుగూరు మండలంలోని గుత్తి అనంతపురం గ్రామంలో తాగునీరు వృథాగా పోతున్న ఘటనాంశం తీవ్ర కలకలం రేపుతోంది. గ్రామీణ ప్రాంత ప్రజల దాహార్తిని తీర్చేందుకు నిర్మించిన నీటి ట్యాంకు నుంచి గత కొన్ని రోజులుగా నిరంతరంగా నీరు లీకేజీ అవుతూ వ్యర్థంగా బయటకు ప్రవహిస్తోంది. ఒకవైపు చుట్టుపక్కల ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలో, మరోవైపు పంపిణీకి ఉద్దేశించిన నీరు ఈ రకంగా వీధుల పాలవ్వడం పట్ల స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ స్థానిక సిబ్బంది నిర్వహణ, పర్యవేక్షణ లోపం వల్లే ఈ సమస్య తలెత్తిందని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ట్యాంకు మరమ్మతులకు గురైనా లేదా పైప్‌లైన్ కనెక్షన్లలో లోపాలు ఉన్నా అధికారులు సరైన సమయంలో స్పందించకపోవడం వల్లే విలువైన మంచి నీరు వృథాగా పోతోందని వాపోతున్నారు. నిత్యం కంటిముందే లీకేజీ జరుగుతున్నా సంబంధిత సిబ్బంది పట్టించుకోకపోవడం వారి నిర్లక్ష్య వైఖరికి నిదర్శనమని ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా గ్రామ పంచాయతీ అధికారులు, సంబంధిత ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి గుత్తి అనంతపురం నీటి ట్యాంకుని పరిశీలించాల్సి ఉంది. నీటి లీకేజీ సమస్యకు అవసరమైన మరమ్మతులు వేగవంతంగా చేపట్టి, తాగునీటి వృథాను పూర్తిగా అరికట్టాలని గ్రామ ప్రజలు గట్టిగా విజ్ఞప్తి చేస్తున్నారు.

కోడుమూరులో పరిషత్ పోలింగ్

వీల్‌చైర్లు లేక వృద్ధులు, దివ్యాంగుల అవస్థలు



కోడుమూరు (తెలుగు కలం) (నవంబర్ 05) : ప్రతినిధి : కర్నూలు జిల్లా కోడుమూరు మండలంలో పరిషత్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ గురువారం ఉదయం నుంచే ప్రారంభమైంది. ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు అయ్యేందుకు ఓటర్లు ఉత్సాహంగా పోలింగ్ కేంద్రాలకు తరలివస్తున్నారు. ముఖ్యంగా మహిళా ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్ద భారీ సంఖ్యలో క్యూలైన్లలో వేచి ఉండి తమ ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు. అయితే, పోలింగ్ కేంద్రాల వద్ద అధికారుల నిర్లక్ష్యం కారణంగా వృద్ధులు, దివ్యాంగులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఓటు వేసేందుకు వస్తున్న శారీరక రుగ్మతలతో బాధపడుతున్న వారికి సహాయంగా పోలింగ్ కేంద్రాల్లో కనీస సదుపాయమైన వీల్‌చైర్లను అందుబాటులో ఉంచాల్సింది పోయి, అధికారులు ఆ ఏర్పాట్లను పూర్తిగా విస్మరించారు. దీంతో సరిగా నడవలేని స్థితిలో ఉన్న వృద్ధులు, దివ్యాంగులు పోలింగ్ బూత్‌లకు చేరుకునేందుకు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికీ సమానమైన ఓటు హక్కు కల్పిస్తున్నప్పుడు, ప్రత్యేక అవసరాలు ఉన్న వారికి కనీస సౌకర్యాలు కల్పించకపోవడంపై స్థానికులు అధికారుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఎన్నికల అధికారులు తక్షణమే స్పందించి అన్ని పోలింగ్ కేంద్రాలలోనూ వీల్‌చైర్ల ఏర్పాట్లు చేయాలని, వృద్ధులు సులభంగా ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

వయోభారాన్ని జయించి ఓటేసిన

110 ఏళ్ల వృద్ధురాలు చెడుపోతుల లక్ష్మీదేవి



రాప్తాడు (తెలుగు కలం) (నవంబర్ 05) : ప్రతినిధి : ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రాధాన్యతను ఎలుగెత్తి చాటుతూ, వయోభారాన్ని సైతం లెక్కచేయకుండా ఓ 110 ఏళ్ల వృద్ధురాలు చూపిన ఉత్సాహం స్థానికులను విశేషంగా ఆకట్టుకుంది. అనంతపురం జిల్లా రాప్తాడు నియోజకవర్గానికి చెందిన చెడుపోతుల లక్ష్మీదేవి (110) గురువారం జరిగిన పోలింగ్‌లో తన ఓటు హక్కును వినియోగించుకుని అందరికీ మార్గదర్శకంగా నిలిచారు. ?110 ఏళ్ల వయస్సు పైబడటంతో లక్ష్మీదేవి ప్రస్తుతం నడవలేని స్థితిలో ఉన్నారు. అయినప్పటికీ, తన ప్రజాస్వామ్య బాధ్యతను నెరవేర్చాలనే బలమైన సంకల్పంతో ఆమె పోలింగ్ కేంద్రానికి బయలుదేరారు. మనవళ్ల సహాయంతో రాప్తాడులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రానికి చేరుకున్న ఆమె, అధికారుల సహకారంతో ఓటు వేశారు. శారీరక అశక్తత ఉన్నప్పటికీ, పౌర బాధ్యత పట్ల ఆమె కనబరిచిన శ్రద్ధ చూసి పోలింగ్ కేంద్రం వద్ద ఉన్న అధికారులు, తోటి ఓటర్లు హర్షం వ్యక్తం చేశారు. నేటి యువతరం ఓటింగ్ పట్ల నిరాసక్తత చూపిస్తున్న తరుణంలో, వంద ఏళ్లు దాటిన లక్ష్మీదేవి ఓటు వేయడానికి చూపిన ఆసక్తి నిజమైన ప్రజాస్వామ్య స్ఫూర్తికి నిదర్శనంగా నిలిచింది.

స్ట్రాంగ్ రూములకు చేరుతున్న బ్యాలెట్ బాక్సులు

ప్రశాంతంగా ముగిసిన ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల పోలింగ్





అనంతపురం (తెలుగు కలం) (నవంబర్ 05) : ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియలో భాగంగా గురువారం ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాలకు పోలింగ్ అత్యంత ప్రశాంత వాతావరణంలో ముగిసింది. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ ప్రక్రియ సాయంత్రం వరకు నిరంతరాయంగా కొనసాగింది. తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఓటర్లు ఉదయం నుంచే పోలింగ్ కేంద్రాల వద్ద క్యూ లైన్లలో నిలబడి భాగస్వాములయ్యారు. అధికారులు, పోలీస్ యంత్రాంగం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడంతో ఎక్కడా ఎలాంటి అసౌకర్యం తలెత్తకుండా ప్రక్రియ వేగవంతంగా పూర్తయింది. పోలింగ్ గడువు ముగిసిన వెంటనే ప్రిసైడింగ్ అధికారులు ఏజెంట్ల సమక్షంలో బ్యాలెట్ బాక్సులను సీల్ చేసి, తగిన భద్రతల నడుమ డిస్ట్రిబ్యూషన్ అండ్ రిసీవింగ్ సెంటర్లకు తరలించారు. అనంతపురం నగరంలోని ప్రముఖ విద్యాసంస్థ జేఎన్‌టీయూ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రధాన స్ట్రాంగ్ రూములకు పోలింగ్ కేంద్రాల నుంచి బ్యాలెట్ బాక్సులు ఒకదాని తర్వాత ఒకటి చేరుకుంటున్నాయి. వివిధ మండలాల నుంచి పోలీసుల వాహనాల పర్యవేక్షణలో వచ్చిన ఈ పెట్టెలను అధికారులు ప్రత్యేక రిసీవింగ్ కౌంటర్లలో తనిఖీ చేసి భద్రపరుస్తున్నారు. స్ట్రాంగ్ రూముల వద్ద మూడంచెల పోలీస్ బందోబస్తుతో పాటు సిసిటీవీ కెమెరాల ద్వారా నిరంతర నిఘా ఏర్పాటు చేశారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, సీనియర్ అధికారులు దగ్గరుండి బ్యాలెట్ బాక్సుల భద్రపరిచే ప్రక్రియను పర్యవేక్షిస్తున్నారు. అన్ని కేంద్రాల నుంచి బ్యాలెట్ పెట్టెలు చేరిన అనంతరం రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో స్ట్రాంగ్ రూములను సీల్ చేయనున్నారు. అనంతరం లెక్కింపు రోజు వరకు ఈ కేంద్రాల వద్ద పటిష్టమైన భద్రతా బలగాలను మోహరింపజేయనున్నారు.

గంటల వ్యవధిలో రెండు ప్రమాదాలు..

తృటిలో బయటపడ్డ ఎమ్మెల్యే వీరేశం

ప్రభుత్వ విప్ వేముల వీరేశంకు ఒకే రోజు రెండు రోడ్డు ప్రమాదాలు

నల్గొండ జిల్లాలో తొలుత ఫార్చ్యూనర్, ఆపై ఇన్నోవా వాహనాలకు ప్రమాదం

మొదటి ప్రమాదంలో ఎయిర్‌బ్యాగ్‌లు తెరుచుకోవడంతో తప్పిన ముప్పు

రెండు ఘటనల్లోనూ సురక్షితంగా బయటపడ్డ ఎమ్మెల్యే వీరేశం



తెలంగాణ ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఒకే రోజు గంటల వ్యవధిలో రెండు వేర్వేరు రోడ్డు ప్రమాదాల నుంచి తృటిలో సురక్షితంగా బయటపడ్డారు. నల్గొండ జిల్లాలో గురువారం ఈ సంఘటనలు చోటుచేసుకున్నాయి. ఈ ప్రమాదాల్లో ఆయన ప్రయాణిస్తున్న రెండు కార్లు పాక్షికంగా దెబ్బతిన్నప్పటికీ, ఆయనకు ఎలాంటి గాయాలు కాకపోవడంతో కాంగ్రెస్ శ్రేణులు, ఆయన అనుచరులు ఊపిరి పీల్చుకున్నారు. వివరాల్లోకి వెళితే.. ఎమ్మెల్యే వీరేశం గురువారం నకిరేకల్ నుంచి చిట్యాల మండలం చినకాపర్తికి తన ఫార్చ్యూనర్ వాహనంలో బయలుదేరారు. కట్టంగూరు మండలం చెర్వు అన్నారం స్టేజీ వద్ద జాతీయ రహదారిపై వెళుతుండగా, వెనుక నుంచి వేగంగా వచ్చిన ఒక కార్నివాల్ కారు ఆయన వాహనాన్ని బలంగా ఢీకొట్టింది. ఈ తాకిడికి ఎమ్మెల్యే కారు ముందు వెళుతున్న ఎస్కార్ట్ వాహనాన్ని ఢీకొంది. ప్రమాద తీవ్రతకు కారు పాక్షికంగా దెబ్బతిన్నప్పటికీ, ఎయిర్‌బ్యాగ్‌లు వెంటనే తెరుచుకోవడంతో వీరేశం సురక్షితంగా బయటపడ్డారు. ఈ ఘటన జరిగిన వెంటనే భద్రతా సిబ్బంది అప్రమత్తమై, ఎమ్మెల్యేను మరో ఇన్నోవా క్రిస్టా కారులోకి మార్చి గమ్యస్థానానికి పంపించారు. అయితే, కొద్దిసేపటికే ఆ ప్రత్యామ్నాయ వాహనం కూడా ప్రమాదానికి గురైంది. చిట్యాల నుంచి తుంగతుర్తి వైపు వెళుతుండగా, ఒక లారీ వీరి కారును ఢీకొట్టింది. అదృష్టవశాత్తూ, ఈ రెండో ప్రమాదం నుంచి కూడా వీరేశం ఎలాంటి అపాయం లేకుండా బయటపడ్డారు. వరుస ప్రమాదాల తర్వాత కూడా ఎమ్మెల్యే వీరేశం తన పర్యటనను కొనసాగిస్తూ జనగామకు వెళ్లారు. ఒకే రోజు రెండుసార్లు ప్రమాద గండం నుంచి తమ నేత క్షేమంగా బయటపడటంతో కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు ఊపిరి పీల్చుకున్నారు.

పోలింగ్ విధుల్లో తీవ్ర విషాదం

గుండెపోటుతో ఏపీవో హరిత గౌడ్ ఆకస్మిక మృతి



కూడేరు (తెలుగు కలం) (నవంబర్ 05) : ప్రతినిధి : అనంతపురం జిల్లా కూడేరు మండలం కడదరకుంట పోలింగ్ కేంద్రంలో గురువారం తీవ్ర విషాదకర సంఘటన చోటుచేసుకుంది. ఎన్నికల పోలింగ్ విధుల్లో ఉన్న సహాయ పోలింగ్ అధికారిణి (ఏపీవో) హరిత గౌడ్ (56) తీవ్ర గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందారు. గుంతకల్లు స్వగ్రామానికి చెందిన హరిత గౌడ్, రాయదుర్గం మండలం ఖాదలూరులోని ప్రభుత్వ పాఠశాలలో ఎస్జీటీ టీచర్‌గా సేవలందిస్తున్నారు. పరిషత్ ఎన్నికల విధుల నిమిత్తం ఆమె కడదరకుంటలోని పోలింగ్ కేంద్రంలో ఏపీవోగా బాధ్యతలు స్వీకరించారు. గురువారం మధ్యాహ్నం విధి నిర్వహణలో ఉన్న సమయంలో ఆమెకు ఒక్కసారిగా శ్వాస సంబంధిత సమస్య, తీవ్ర ఆయాసం రావడంతో పాటు అస్వస్థతకు గురై పోలింగ్ కేంద్రంలోనే కుప్పకూలిపోయారు. అప్రమత్తమైన సహచర సిబ్బంది మరియు పోలీసులు వెంటనే స్పందించి ఆమెను కూడేరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి (పీహెచ్‌సీ) తరలించారు. అయితే ఆసుపత్రికి తరలిస్తున్న మార్గమధ్యంలోనే ఆమె తుదిశ్వాస విడిచారని, స్థానిక వైద్యులు పరిశీలించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. నిబద్ధతతో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగి ఆకస్మికంగా ప్రాణాలు కోల్పోవడంతో తోటి పోలింగ్ సిబ్బంది, ఉపాధ్యాయ వర్గాలు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. ఈ ఘోర ప్రమాదంపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మరియు మంత్రులు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. హరిత గౌడ్ కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ప్రభుత్వ పరంగా ఆమె కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

ఏపీలో 2,721 టీచర్ పోస్టుల భర్తీకి డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల

నవంబర్ 11 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం

మొత్తం పోస్టుల్లో 2,111 స్కూల్ అసిస్టెంట్, సెకండరీ గ్రేడ్ టీచర్ పోస్టులు

స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్లుగా 350, వివిధ సొసైటీల్లో మరో 260 ఖాళీలు

జిల్లాల వారీగా ఖాళీలు, అర్హతలపై పూర్తి వివరాలను వెల్లడించిన విద్యాశాఖ



ఏపీలో ఉపాధ్యాయ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. మొత్తం 2,721 టీచర్ పోస్టుల భర్తీకి సంబంధించిన డీఎస్సీ-2026 (ఏపీటీఆర్‌టీ-2026) పూర్తిస్థాయి నోటిఫికేషన్‌ను పాఠశాల విద్యాశాఖ విడుదల చేసింది. అభ్యర్థుల నుంచి నవంబర్ 11వ తేదీ నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించనున్నట్లు ప్రకటించింది.భర్తీ చేయనున్న మొత్తం 2,721 పోస్టుల్లో రెగ్యులర్ విభాగంలో అత్యధికంగా 2,111 ఖాళీలు ఉన్నాయి. వీటిలో స్కూల్ అసిస్టెంట్ (ఎస్ఏ), సెకండరీ గ్రేడ్ టీచర్ (ఎస్‌జీటీ) పోస్టులు ఉన్నాయి. వీటితో పాటు ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల కోసం 350 స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ పోస్టులను కూడా ఈ నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేయనున్నారు. ప్రభుత్వ ఆధ్వర్యంలోని వివిధ సొసైటీల పాఠశాలల్లో సైతం పెద్ద సంఖ్యలో నియామకాలు చేపట్టనున్నారు.వివిధ సొసైటీల పరిధిలో మొత్తం 260 పోస్టులను భర్తీ చేయనున్నట్లు విద్యాశాఖ తెలిపింది. ఈ ఖాళీలలో ప్రిన్సిపాల్, పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్లు (పీజీటీ), ట్రైన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్లు (టీజీటీ), ఫిజికల్ డైరెక్టర్లు (పీడీ), ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ల (పీఈటీ) పోస్టులు ఉన్నాయి.జిల్లాల వారీగా, సబ్జెక్టుల వారీగా ఉన్న ఖాళీల వివరాలు, పోస్టులకు అవసరమైన విద్యార్హతలు, దరఖాస్తు రుసుము, ఎంపిక ప్రక్రియకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు అధికారులు తెలిపారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్‌లో నోటిఫికేషన్‌ను పూర్తిగా చదివి, సూచించిన గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ప్రయాణికులకు గుడ్ న్యూస్.. సగానికి పైగా తగ్గనున్న మెట్రో-ఆర్టీసీ కామన్ పాస్ ధరలు!

హైదరాబాద్ మెట్రో, ఆర్టీసీ కామన్ పాస్ ధరలను తగ్గించనున్న తెలంగాణ ప్రభుత్వం

ప్రస్తుత ధరలు అధికంగా ఉన్నాయన్న ఫీడ్‌బ్యాక్‌తో ఈ నిర్ణయం

రోజువారీ పాస్‌ను రూ.400 నుంచి రూ.325కి తగ్గించే అవకాశం

నెలవారీ పాస్‌ను రూ.8,500 నుంచి రూ.4,000-4,500 మధ్యకు తగ్గింపు

దీపావళి నుంచి సవరించిన కొత్త ధరలు అమల్లోకి వస్తాయని అంచనా



హైదరాబాద్ నగర ప్రయాణికులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పేందుకు సిద్ధమవుతోంది. మెట్రో రైలు, ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించేందుకు ఇటీవల ప్రవేశపెట్టిన కామన్ పాస్ ధరలను భారీగా తగ్గించాలని నిర్ణయించింది. ప్రస్తుత ధరలు చాలా అధికంగా ఉన్నాయని ప్రయాణికుల నుంచి వచ్చిన ఫీడ్‌బ్యాక్ నేపథ్యంలో ప్రభుత్వం ఈ దిశగా చర్యలు చేపట్టింది. సవరించిన ధరలు దీపావళి నుంచి అమల్లోకి వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.ప్రస్తుతం ఈ కామన్ పాస్ ధరలు ప్రయాణికులకు భారంగా మారాయి. రోజువారీ పాస్ కోసం రూ.400, నెలవారీ పాస్ కోసం ఏకంగా రూ.8,500 చెల్లించాల్సి వస్తోంది. దీంతో ఈ పాస్‌పై ప్రజల నుంచి ఆశించిన స్పందన రాలేదు. ఈ విషయాన్ని గుర్తించిన అధికారులు, ధరలను సవరించాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. తాజా నివేదికల ప్రకారం రోజువారీ పాస్ ధరను రూ.400 నుంచి రూ.325కు తగ్గించనున్నారు. అదేవిధంగా, నెలవారీ పాస్ ధరను రూ.8,500 నుంచి సుమారు రూ.4,000 – రూ.4,500 మధ్యకు తీసుకురావాలని భావిస్తున్నారు. ఇది అమలైతే నెలవారీ పాస్ ధర దాదాపు సగానికి తగ్గుతుంది.ఈ ఉమ్మడి పాస్‌ను అక్టోబర్ ప్రారంభంలో ప్రభుత్వం లాంఛనంగా ప్రారంభించింది. ఈ పాస్ ద్వారా ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) పరిధిలో మెట్రో రైళ్లు, ఆర్టీసీ సిటీ బస్సుల్లో (పుష్పక్ ఏసీ సర్వీసులు మినహా) అపరిమితంగా ప్రయాణించే సౌకర్యం ఉంటుంది. నగరంలో ప్రజా రవాణాను ప్రోత్సహించి, ప్రైవేట్ వాహనాల వినియోగాన్ని తగ్గించాలనే లక్ష్యంతో ఈ పాస్‌ను ప్రవేశపెట్టారు. అయితే, ధరలు ఎక్కువగా ఉండటంతో ఆ లక్ష్యం నెరవేరలేదు.ధరల సవరణపై ఇప్పటికే మెట్రో, ఆర్టీసీ అధికారులు పలుమార్లు సమావేశమై చర్చలు జరిపారు. ప్రభుత్వ ఉన్నతాధికారులతో జరగనున్న తదుపరి సమావేశాల అనంతరం కొత్త ధరలపై పూర్తి స్పష్టత రానుంది. ఈ నిర్ణయంతో కామన్ పాస్‌ను వినియోగించే వారి సంఖ్య గణనీయంగా పెరుగుతుందని, నగరంలో ట్రాఫిక్ రద్దీ తగ్గడానికి ఇది దోహదపడుతుందని అధికారులు ఆశిస్తున్నారు.

అమెరికన్లే టార్గెట్ - భారీ కాల్ సెంటర్ మోసాన్ని ఛేదించిన ఈడీ

అమెరికా పౌరులను లక్ష్యంగా చేసుకున్న ఫేక్ కాల్ సెంటర్ స్కామ్

నలుగురు కీలక నిందితులను అరెస్ట్ చేసిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్

ఇప్పటివరకు రూ. 261 కోట్లు కొల్లగొట్టినట్టు దర్యాప్తులో గుర్తింపు

అమెరికా ప్రభుత్వ అధికారులమని నకిలీ ఐడీలతో బెదిరించి మోసాలు

హవాలా, క్రిప్టో మార్గాల ద్వారా భారత్‌కు నగదు బదిలీ



అమెరికా పౌరులను లక్ష్యంగా చేసుకుని సాగుతున్న భారీ ఫేక్ కాల్ సెంటర్ మనీలాండరింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దూకుడు పెంచింది. ఈ కుంభకోణంలో కీలకపాత్ర పోషించిన నలుగురు ప్రధాన నిందితులను అరెస్ట్ చేసింది. హర్నిల్ నయన్ భాయ్ రావల్, జస్వంత్ సింగ్, చేతన్ ముంజల్, ప్రణవ్ పిఠాడియాలను మనీలాండరింగ్ నిరోధక చట్టం (ప్రీమా) కింద అదుపులోకి తీసుకున్నట్టు హైదరాబాద్ లోని ఈడీ ప్రాంతీయ కార్యాలయం బుధవారం ఒక ప్రకటనలో తెలిపింది. నిందితులను నాంపల్లిలోని ప్రత్యేక కోర్టులో హాజరుపరచగా, కోర్టు వారికి జ్యుడీషియల్ కస్టడీ విధించింది.ఈ కేసులో ఇప్పటికే జూలై-ఆగస్టు నెలల్లో వికాస్ నిమార్, తారాచంద్ నిమార్, మహ్మద్ ఇర్ఫాన్ అన్సారీలను అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. తాజా అరెస్టులతో ఈ కేసులో ఈడీ అదుపులోకి తీసుకున్న వారి సంఖ్య ఏడుకు చేరింది. ఈ స్కామ్‌పై దర్యాప్తులో భాగంగా సెప్టెంబర్ 15న పాటియాలా, పుణే, చండీగఢ్‌లలో ఈడీ సోదాలు నిర్వహించింది. ఆ సమయంలో సుమారు 220 మంది సిబ్బందితో నడుస్తున్న మూడు లైవ్ కాల్ సెంటర్లను గుర్తించి, పలు డిజిటల్ పరికరాలు, నగదు, రికార్డులను స్వాధీనం చేసుకుంది.ఈ ముఠా పనితీరు అత్యంత వ్యవస్థీకృతంగా సాగినట్టు ఈడీ దర్యాప్తులో తేలింది. జర్మనీ, ఫిన్లాండ్‌లలోని సర్వర్ల ద్వారా సుమారు 20 లక్షల మంది అమెరికన్ల ఫోన్ నంబర్ల జాబితాను ఉపయోగించి ఆటో-డయలర్లతో కాల్స్ చేసేవారు. బాధితులకు వారి ఖాతాల్లో అనుమానాస్పద లావాదేవీలు జరిగాయని లేదా వారి కంప్యూటర్‌లో వైరస్ ఉందని నమ్మించేవారు. అనంతరం, భారత్‌లోని కాల్ సెంటర్లకు కనెక్ట్ అయ్యే టోల్-ఫ్రీ నంబర్లకు కాల్ చేయమని సూచించేవారు.కాల్ మాట్లాడే సిబ్బంది తమను డ్రగ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అడ్మినిస్ట్రేషన్ (ఢజూూ), డిపార్ట్‌మెంట్ ఆఫ్ జస్టిస్, ట్రెజరీ వంటి అమెరికా ప్రభుత్వ సంస్థల అధికారులమని పరిచయం చేసుకునేవారు. నకిలీ ఐడీ కార్డులు, అధికారిక లేఖలు చూపించి బాధితులను భయపెట్టేవారు. డ్రగ్స్ లేదా మనీలాండరింగ్ కేసులతో సంబంధం ఉందని, అరెస్ట్ చేస్తామని, బ్యాంకు ఖాతాలు స్తంభింపజేస్తామని బెదిరించేవారు. ఈ వ్యవహారాన్ని రహస్యంగా ఉంచాలని చెప్పి, వారి డబ్బును 'ప్రభుత్వం వద్ద భద్రపరచాలి' అని నమ్మించి కొల్లగొట్టేవారు.బాధితుల నుంచి బంగారం కడ్డీలు, కొరియర్లలో పంపిన నగదు, మనీ మ్యూల్ ఖాతాలకు బదిలీలు, బిట్‌కాయిన్ ఏటీఎంలలో డిపాజిట్లు, గిఫ్ట్ కార్డుల రూపంలో డబ్బును వసూలు చేశారు. అమెరికాలో సేకరించిన ఈ డబ్బును దుబాయ్, హాంకాంగ్‌లలోని కంపెనీల ఖాతాల ద్వారా, క్రిప్టో ఆస్తుల (ఖాణు) రూపంలోకి మార్చి, చివరకు హవాలా, అంగడియా మార్గాల ద్వారా భారత్‌కు తరలించినట్టు ఈడీ గుర్తించింది. ఈ ముఠా జూలై 2025 నుంచి సెప్టెంబర్ 2026 మధ్య కాలంలో 927 లావాదేవీల ద్వారా సుమారు 27.39 మిలియన్ డాలర్లు (దాదాపు రూ. 261 కోట్లు) కొల్లగొట్టినట్లు తేలింది. ఇప్పటివరకు 549 మంది బాధితులను గుర్తించగా, వారిలో చాలామంది 1940లలో జన్మించిన వృద్ధులే కావడం గమనార్హం.అరెస్ట్ అయిన ప్రణవ్ పిఠాడియా పాటియాలాలోని కాల్ సెంటర్లకు యజమానిగా, మేనేజర్‌గా వ్యవహరించినట్టు దర్యాప్తులో తేలింది. ఈ నేరంలో ప్రమేయమున్న మరికొందరిని గుర్తించేందుకు, అక్రమంగా సంపాదించిన ఆస్తుల జాడను కనుగొనేందుకు దర్యాప్తు కొనసాగిస్తున్నట్టు ఈడీ అధికారులు తెలిపారు.

'మురసు' బీభత్సం - ఏపీలో అపార నష్టం, వరదలో చిక్కుకున్న ఎన్నికల సిబ్బంది

మురసు తుపాను ఏపీని అతలాకుతలం చేసింది

గుంటూరు, పల్నాడు, గోదావరి జిల్లాల్లో భారీ నష్టం వాటిల్లింది

వరదల్లో చిక్కుకున్న ఎన్నికల సిబ్బందిని ఎస్‌డీఆర్‌ఎఫ్ రక్షించింది



'మురసు' తీవ్ర తుపాను రాష్ట్రంలోని పలు జిల్లాలను అతలాకుతలం చేసింది. వర్షాలు తగ్గుముఖం పట్టినప్పటికీ, ఎగువ నుంచి వస్తున్న వరద ముప్పుతో పలు ప్రాంతాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. వాగులు, వంకలు ఉప్పొంగి ప్రవహిస్తుండటంతో రహదారులు కోతకు గురయ్యాయి. విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. చేతికొచ్చిన పంటలు వేలాది హెక్టార్లలో నీట మునగడంతో రైతులు కన్నీరుమున్నీరవుతున్నారు. ఈ ప్రకృతి విపత్తులో వేర్వేరు ఘటనల్లో నలుగురు ప్రాణాలు కోల్పోయారు.గుంటూరు జిల్లాలో రెండు రోజుల వ్యవధిలో సగటున 18.3 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు కావడంతో జిల్లా వణికిపోయింది. పల్నాడు జిల్లా నుంచి వచ్చే వరద నీరు గుంటూరులో తీవ్ర ప్రభావం చూపింది. నల్లమడ, ఓగేరు, ఎర్రవాగులు ఉప్పొంగి, పలుచోట్ల గండ్లు పడటంతో పంట పొలాలను ముంచెత్తాయి. నల్లమడ వాగు ఉద్ధృతికి కొమ్మమూరు కాలువ పలుచోట్ల దెబ్బతింది. తాడికొండ, మంగళగిరిల నుంచి వచ్చిన వర్షపు నీటితో కాలువ కట్ట ఆరు చోట్ల తెగిపోయింది. గుంటూరు జిల్లావ్యాప్తంగా 38,062 హెక్టార్లలో వ్యవసాయ పంటలు దెబ్బతిన్నట్లు ప్రాథమిక అంచనా వేశారు. 17 చోట్ల రహదారులు కోతకు గురికాగా, 55 గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. 58 కేంద్రాల్లో 4,217 మందికి పునరావాసం కల్పించారు. పెదనందిపాడు-బాపట్ల మార్గంలో రాకపోకలు నిలిచిపోయాయి. మరోవైపు పల్నాడు జిల్లాలో 1,457 హెక్టార్లలో ఉద్యాన పంటలు, 8,158 హెక్టార్లలో ఇతర పంటలు దెబ్బతిన్నాయి. కాకుమాను మండలంలో 26 సెంటీమీటర్ల వర్షం కురవడంతో గార్లపాడు, కొప్పర్రు గ్రామాలను వరద ముంచెత్తింది.ఈ విపత్తులో వేర్వేరు ఘటనల్లో నలుగురు మృతి చెందారు. గుంటూరు జిల్లా మేడికొండూరు మండలంలో రాయపాటి బాలాజీ (30) వరద నీటిలో పడి మరణించాడు. తాడేపల్లి మండలం పెనుమాకలో కొండ చరియలు విరిగి పడి షేక్ మీరాబి(50) ప్రాణాలు కోల్పోయాడు. యడ్లపాడు మండలం తిమ్మాపురం వద్ద జాతీయ రహదారిపై వరదలో గల్లంతైన చిలకలూరిపేటకు చెందిన షణ్ముఖబాబు, గుంటూరుకు చెందిన రాగి రాజ్‌కుమార్‌ల మృతదేహాలను పోలీసులు వెలికితీశారు. అలాగే, మంగళగిరి శ్రీ పానకాల లక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రాకారం కొంతభాగం కూలిపోయింది.ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాపై మురసు తుపాను తీవ్ర ప్రభావం చూపింది. గోపాలపురంలో ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రం వద్ద భారీ వరద రావడంతో అధికారులు, సిబ్బంది చిక్కుకున్నారు. పోలీసులు, అగ్నిమాపక, ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందాలు వారిని తాడు సహాయంతో రక్షించాయి. ఈ క్రమంలో సీఐ నాగేశ్వర నాయక్ నీటిలో పడిపోగా పోలీసులు కాపాడారు. పలు వాహనాలు కొట్టుకుపోయాయి. కాకినాడ, రాజమహేంద్రవరం నగరాలు భారీగా జలమయమయ్యాయి. కరప మండల పరిషత్తు కార్యాలయంలోకి నీరు చేరడంతో వేళంగి గ్రామానికి చెందిన బ్యాలట్ పత్రాలు తడిసిపోయాయి.ఏలూరు జిల్లాలోని పల్లెలు భారీ వర్షానికి వణికిపోయాయి. తెలంగాణలోని పెదవాగు ప్రాజెక్టు రింగుబండ్ తెగిపోవడంతో వేలేరుపాడు మండలంలోని పలు గ్రామాలపై వరద పోటెత్తింది. జిల్లాలో జీలుగుమిల్లిలో అత్యధికంగా 39.8 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. పశ్చిమగోదావరి జిల్లాలోనూ రహదారులు నీటమునిగాయి. కాగా, ఏలూరు జిల్లా రౌతుగూడెం సమీపంలో వరద ప్రవాహంలో చిక్కుకున్న 20 మంది కూలీలను రక్షించేందుకు ఎన్డీఆర్ఎఫ్ బృందాలు ముమ్మరంగా శ్రమిస్తున్నాయి.మురసు తుపాను అల్పపీడనంగా బలహీనపడిందని వాతావరణ శాఖ తెలిపింది. ఇది కోస్తాంధ్ర ప్రాంతంపై ఉత్తరం దిశగా నెమ్మదిగా కదులుతోందని వెల్లడించింది. ఫలితంగా గురువారం పలుచోట్ల తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. అయితే, ఈ నెల మూడో వారంలో (12వ తేదీ తర్వాత) అల్పపీడనం ఏర్పడి, అది మరో తుపానుగా మారే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు.

మురసు తుపాను ధాటికి ఉమ్మడి ఖమ్మం జిల్లా అతలాకుతలం!

అన్నదాతలకు అపారనష్టం

మురసు తుపాను ధాటికి ఉమ్మడి ఖమ్మం జిల్లా అతలాకుతలమైంది

వేల ఎకరాల పంటలు నీటమునిగి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది



మురసు తుపాను ప్రభావంతో ఉమ్మడి ఖమ్మం జిల్లావ్యాప్తంగా బుధవారం విస్తారంగా వర్షాలు కురిశాయి. తుపాను ప్రభావంతో ఉమ్మడి జిల్లావ్యాప్తంగా 15 వేల ఎకరాల్లో పంటలు నీట మునిగినట్లు అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు. బలమైన ఈదురుగాలులతో కూడిన వర్షానికి పొట్ట దశలో ఉన్న వరి పైరు నేలవాలి నీటిలో మునిగింది. పత్తి, మొక్కజొన్న, మిర్చి పంటలు. నీట మునిగాయి. కూలీల కొరతతో పత్తి తీయని రైతులు వర్షంతో నష్టపోయారు. పలుచోట్ల మిరప చేలు నీట మునిగాయి. ఏజెన్సీలో పలు గ్రామాలకు రాకపోకలు స్తంభించడంతో జనజీవనం అస్తవ్యస్తమైంది.ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతులను మురసు తుపాను కోలుకోలేని దెబ్బతీసింది. తుపాను ప్రభావంతో విస్తారంగా వర్షాలు కురిశాయి. ఎడతెరిపి లేకుండా కురిసిన వానలకు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అశ్వారావుపేట, కొత్తగూడెం నియోజకవర్గాల్లోని పలు మండలాలు అతలాకుతలమయ్యాయి. బుధవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు అశ్వారావుపేటలో అత్యధికంగా 25.3 సెంటిమీటర్లు, దమ్మపేట మండలం మల్కారంలో 18.7, అంకంపాలెంలో 14.8, ములకలపల్లిలో 14.6 సెంటిమీటర్ల వర్షపాతం నమోదైంది. జిల్లావ్యాప్తంగా సగటున 9.25 సెంటిమీటర్ల వర్షపాతం నమోదు కాగా, 15 వేల ఎకరాల్లో పంటలు నీట మునిగినట్లు ప్రాథమికంగా అంచనా వేసినట్లు జిల్లా వ్యవసాయాధికారి పుల్లయ్య తెలిపారు.వర్షాలకు భద్రాద్రి జిల్లా అశ్వారావుపేట మండలంలోని పెద్దవాగు ప్రాజెక్టు రింగ్‌బండ్ కొట్టుకుపోయింది. ఆ రింగ్‌బండ్ పరిధిలోని వందల ఎకరాలు నీట మునిగాయి. పట్టణంలోని దొంతికుంటకు భారీ వరద పోటెత్తడంతో నివాసాలు నీట మునిగాయి. అధికారులు వెంటనే చెరువుకు గండికొట్టారు. పాల్వంచకు వెళ్లే ప్రధాన రహదారిపైకి నీరు చేరింది. మందలపల్లి, గున్నెపల్లి గ్రామాల వద్ద ఖమ్మం– దేవరపల్లి జాతీయ రహదారిపై నుంచి నీరు ప్రవహించింది. అశ్వారావుపేట, ములకలపల్లి, పాల్వంచ మండలాల్లో ప్రాథమిక అంచనా ప్రకారం 1,600 ఎకరాల్లో మినుము, 1,500 ఎకరాల్లో వరికి నష్టం జరిగినట్లు అంచనా వేశారు. పలు చోట్ల ధాన్యం కుప్పలు తడిసి ముద్దయ్యాయి.ములకలపల్లి మండలంలో పాములేరు వాగుపై నిర్మించిన తాత్కాలిక రహదారి కొట్టుకుపోయింది. తాళ్లపాయి గ్రామంలోకి నీరు రావడంతో 25 కుటుంబాలను పునరావాస కేంద్రాలకు తరలించారు. దమ్మపేట మండలం దురదపాడుకు చెందిన నాగమణి పొలం వద్దకు వెళ్లింది. మళ్లె పూలవాగు పొంగడంతో చెట్టుపైకి ఎక్కింది. స్థానికులు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లగా అధికారులని అప్రమత్తం చేశారు. సాయంత్రం రెస్క్యూ అధికారులు ఆమెను రక్షించారు. ములకలపల్లి మండలంలోని మూకుమామిడి ప్రాజెక్టు వరదలో మధు అనే యువకుడు చిక్కుకోగా సహాయక బృందాలు సురక్షితంగా ఒడ్డుకు చేర్చాయి.ఖమ్మం జిల్లాలోని పలు మండలాల్లో విస్తారంగా వానలు కురుస్తున్నాయి. వేంసూరు సత్తుపల్లి, వైరా కల్లూరు మండలాల్లో వాగులు పొంగి ప్రవహిస్తున్నాయి. ఖమ్మం– కొత్తగూడెం ప్రధాన రహదారిలో నీళ్లు నిలిచి వాహనాల రాకపోకలకు ఇబ్బంది ఏర్పడింది. జన్నారం వద్ద వాగు ప్రవాహంతో రాకపోకలు నిలిపివేశారు. తల్లాడ మండలం రామచంద్రాపురం వద్ద ఏరు ఉద్ధృతితో పది గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. వైరా నియోజకవర్గంలో వందలాది ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి. పొట్ట దశలో ఉన్న వరి నేలకొరిగి నీటిపాలైంది. మిరప మొక్కలు నేలవాలాయి. ఏన్కూరు, కొణిజర్ల, తల్లాడ మండలాల్లో పత్తి తడిసి పాడయింది. వైరా జలాశయానికి భారీగా వరద వచ్చి చేరుతోంది. మణుగూరు, కొత్తగూడెం, ఇల్లెందు, సత్తుపల్లి సింగరేణి ఉపరితల గనుల్లో బొగ్గు వెలికితీతకు ఆటంకం ఏర్పడింది. గనుల్లో చేరిన వరద నీటిని అధికారులు ఎప్పటికప్పుడు తోడేలా చర్యలు చేపట్టారు.ఎల్‌నినో పరిస్థితిలో వర్షాలులేక ఇబ్బందిపడిన రైతులకు మురసు తుపాను కంటిమీద కునుకులేకుండా చేస్తోంది. ఏకధాటి వర్షాలకు వరి, పత్తి, మిర్చి, మొక్కజొన్న పంటలు నీటమునిగాయి. చేలల్లో మూడు అడుగుల నీరు చేరిందని, పంట చేతికొచ్చే సమయంలో ప్రకృతి పగబట్టిందని బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పరిహారం ఇచ్చి ఆదుకోవాలని కోరుతున్నారు. తుఫాను ప్రభావం, వర్షాల దృష్ట్యా వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులతో సమీక్షించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా కురిసిన వర్షం, ప్రాజెక్టుల్లో నీటిమట్టం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇంకా వర్షాలున్న దృష్ట్యా అధికారులు జాగ్రత్తగా ఉండాలని మంత్రి తుమ్మల ఆదేశించారు.

ఈవీ స్కూటీ తయారీ పరిశ్రమలో భారీ అగ్నిప్రమాదం

సంగారెడ్డి జిల్లాలోని ప్యూర్ ఎనర్జీ ఈవీ కంపెనీలో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది

ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని అగ్నిమాపక సిబ్బంది తెలిపారు.



సంగారెడ్డి జిల్లా కంది సమీపంలో ప్యూర్ ఎనర్జీ ఈవీ పరిశ్రమలో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఎలక్ట్రిక్ స్కూటీల తయారీ పరిశ్రమలో తెల్లవారుజామున మంటలు చెలరేగాయి. దీంతో పరిశ్రమలో భారీగా మంటలు ఎగసిపడ్డాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని, మంటలను అదుపు చేస్తున్నారు. ఈ ప్రమాదంలో పరిశ్రమలోని సిబ్బందికి ఎలాంటి ప్రమాదం జరగలేదని అగ్నిమాపక బృందాలు వెల్లడించాయి. అయితే ఈవీ పరిశ్రమలో భారీగా ఆస్తినష్టం జరిగిందని ఫైర్? సర్వీసెస్? సిబ్బంది తెలిపారు.

రాప్తాడు బాలికకు ఆపరేషన్ విజయవంతం: మంత్రి లోకేశ్

రాప్తాడు బాధితురాలికి ఆర్థోపెడిక్ సర్జరీ విజయవంతం

ప్లాస్టిక్ సర్జరీ బృందం కూడా పరిస్థితిని సమీక్ష

ప్రస్తుతం బాలిక పీఐసీయూలో చికిత్స

వైద్య బృందంతో టచ్‌లో ఉన్నామన్న మంత్రి లోకేశ్



ఉన్మాది దాడిలో తీవ్రంగా గాయపడిన రాప్తాడు బాలికకు నిర్వహించిన ఆర్థోపెడిక్ సర్జరీ విజయవంతమైంది. ఈ విషయాన్ని రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. బాలికకు అత్యుత్తమ వైద్యం అందించేందుకు ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తోందని ఆయన తెలిపారు.ప్రస్తుతం బెంగళూరులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలికకు వైద్యులు ఆర్థోపెడిక్ సర్జరీ పూర్తి చేశారని లోకేశ్ తన పోస్టులో పేర్కొన్నారు. ఆపరేషన్ థియేటర్‌లోనే ప్లాస్టిక్ సర్జరీ బృందం కూడా బాలిక పరిస్థితిని సమీక్షించిందని తెలిపారు. సర్జరీ అనంతరం బాలికను పీడియాట్రిక్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్ (పీఐసీయూ)కు తరలించారని, ప్రస్తుతం బాలిక క్షేమంగా ఉందని వివరించారు.బాలికకు సాధ్యమైనంత ఉత్తమ వైద్య సంరక్షణ అందించేందుకు వైద్య బృందంతో నిరంతరం టచ్‌లో ఉన్నామని మంత్రి స్పష్టం చేశారు. రాప్తాడుకు చెందిన హేమంత్ అనే వ్యక్తి దాడిలో బాలిక తీవ్రంగా గాయపడిన విషయం తెలిసిందే. ప్రభుత్వం బాలిక వైద్య ఖర్చులను పూర్తిగా భరిస్తూ, ఆమె ఆరోగ్యాన్ని నిరంతరం పర్యవేక్షిస్తోంది.

తినే ఆహారమే కాదు ఈ అలవాట్లు కూడా పురుషులో

స్పెర్మ్ కౌంట్ తగ్గించేస్తాయట.. తస్మాత్ జాగ్రత్త సుమా..



తినే ఆహారానికి, స్పెర్మ్ కౌంట్ కి మధ్య సంబంధం ఉందా? అంటే అవును అని చెప్పాలి. ఈ రెండిటికి మధ్య సంబంధం తప్పకుండా ఉంది. సరైన ఆహారం తినకపోయినా, తప్పుడు ఆహారాలు తినడం వల్ల స్పెర్మ్ కౌంట్ తగ్గుతుందని వైద్యులు చెబుతున్నారు. కనుక పురుషులు లైంగిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సరైన సమయంలో సరైన ఆహారం తీసుకోవడం చాలా ముఖ్యం. ఆరోగ్యకరమైన స్పెర్మ్ కౌంట్‌ను నిర్వహించడానికి ఏమి తినాలో? ఏమి తినకూడదో డాక్టర్ సుదీప్ సమంత్ చెప్పిన విషయాలను గురించి ఈ రోజు తెలుసుకుందాం.. స్పెర్మ్ కౌంట్‌ను నిర్వహించడానికి లేదా పెంచడానికి మొదటి నియమం సరైన జీవనశైలి. అంటే ఏడు నుంచి ఎనిమిది గంటలు గాఢంగా నిద్రపోవడం, ఒత్తిడి లేకుండా ఉండటం. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం. పురుషుడు ఎంత చురుగ్గా ఉంటే.. అతని స్పెర్మ్ కౌంట్ అంత ఎక్కువగా ఉంటుంది. వైద్యుల అభిప్రాయం ప్రకారం మద్యం స్పెర్మ్ కౌంట్ కి అతి పెద్ద విలన్. అధికంగా మద్యం సేవించడం వల్ల స్పెర్మ్ కౌంట్ ఎక్కువగా దెబ్బతింటుంది. అయితే మద్యం తాగడం మాత్రమే కాదు అతిగా ధూమపానం చేయడం వల్ల కూడా స్పెర్మ్ కౌంట్ తగ్గుతుంది. చిప్స్ వంటి ఫాస్ట్ ఫుడ్ ను క్రమం తప్పకుండా తినేవారిలో వీర్యకణాల సంఖ్య వేగంగా తగ్గుతుందని వైద్యులు చెబుతున్నారు.

లక్ష్మీదేవి అనుగ్రహం కావాలంటే వెంటనే ఈ అలవాట్లకు స్వస్తి చెప్పండి

స్పెర్మ్ కౌంట్‌ను ఎలా నిర్వహించాలంటేజ ఇ

ఉదయాన్నే నిద్ర లేచి తేలికపాటి వ్యాయామం చేయండి. రోజూ జిమ్‌కి వెళ్తే చాలా మంచిది. రోజంతా చురుకుగా, ప్రశాంతంగా గడపండి.

తినే ఆహారంలో పుష్కలంగా కూరగాయలు చేర్చుకోండి. రోజుకు కనీసం ఒక పండు తినండి. మీరు పుచ్చకాయ, ఆపిల్, జామ తినవచ్చు.

ఒత్తిడిని తగ్గించుకోండి. మొబైల్ వాడకాన్ని తగ్గించండి.

మానసికంగా ప్రశాంతంగా ఉండేలా పుస్తకాలు చదవండి . సినిమాలు చూడండి.

మరిన్ని లైఫ్ స్టైల్ న్యూస్ కోసం క్లిక్ చేయండి..

రాగిజావ రోజూ తాగుతున్నారా లాభాలు సరే నష్టాలు తెలిస్తే..



ప్రతిరోజూ రాగిజావను తీసుకోవచ్చు. అయితే దీనికంటూ ఓ టైమ్ ఫిక్స్ చేసుకోవాలి. ఎప్పుడుపడితే అప్పుడు తాగటం మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు. రాగి జావను ఉదయం తీసుకుంటే చాలా మంచిది. కానీ రాత్రిపూట తీసుకోవడం మంచిది కాదని సూచిస్తున్నారు. అలాగే, మూత్రపిండాల్లో రాళ్లు లేదా మూత్ర విసర్జన సమస్యలు ఉన్నవారు కూడా దీనికి దూరంగా ఉంటే మంచిదని అంటున్నారు. రోజూ రాగిజావ తీసుకుంటే ఆరోగ్యానికి చాలా మంచిది. మంచి పోషకాలను కలిగి ఉంటుంది. విటమిన్లు, మినరల్స్, కార్బోహైడ్రేట్‌లు, ఫైబర్‌లు, కొవ్వులు, ప్రొటీన్‌ల వంటి అన్ని అవసరమైన స్థూలపోషకాలను కలిగి ఉంటుంది. ప్రతిరోజూ రాగిజావను తీసుకోవచ్చు. అయితే దీనికంటూ ఓ టైమ్ ఫిక్స్ చేసుకోవాలి. ఎప్పుడుపడితే అప్పుడు తాగటం మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు. రాగి జావను ఉదయం తీసుకుంటే చాలా మంచిది. కానీ రాత్రిపూట తీసుకోవడం మంచిది కాదని సూచిస్తున్నారు. ఇక మూత్రపిండాల్లో రాళ్లు లేదా మూత్ర విసర్జన సమస్యలు ఉన్నవారు రాగిజావకు దూరంగా ఉంటేనే మంచిది. బరువు పెరగాలనుకునేవారు రాగి జావను ఎక్కువగా తీసుకోవద్దు. కొంచెంగా తీసుకోవచ్చు. ఎందుకంటే రాగజావ వినియోగంతో బరువు తగ్గే అవకాశం ఉంటుంది. రాగి జావ అధిక వినియోగం వల్ల కడుపు ఉబ్బరం, గ్యాస్, డయేరియా వచ్చే అవకాశముంది. కొందరికి దీని వల్ల కొందరిలో అలర్జీ వంటివి కూడా రావొచ్చు. థైరాయిడ్ సమస్యలు ఉన్నవారు రాగులు తినకపోవటం మంచిది. రాగిలో థైరాయిడ్ గ్రంథి సాధారణ పనితీరుకు ఆటంకం కలిగించే గోయిట్రోజెన్‌లతో నిండి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. అలాగే, రాగి జావ ఎక్కువగా తీసుకోవటం వల్ల కడుపు ఉబ్బరం, గ్యాస్, డయేరియా వంటి సమస్యలు వచ్చే అవకాశముందని చెబుతున్నారు. అలాగే, మూత్రపిండాల్లో రాళ్లు లేదా మూత్ర విసర్జన సమస్యలు ఉన్నవారు కూడా దీనికి దూరంగా ఉంటే మంచిదని అంటున్నారు. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణులు అందించిన సమాచారం ప్రకారం ఇక్కడ తెలియజేయడమైనది. ఆరోగ్యరీత్యా ఎలాంటి సమస్యలు ఉన్నానేరుగా వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది)

సమ్మర్ స్పెషల్.. మామిడి పళ్లతో అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే..



మామిడి పండ్లలో యాంటీ ఆక్సిడెంట్ గుణాలున్నాయి. ఇది ఫ్రీ రాడికల్స్ ప్రభావాల నుండి చర్మాన్ని రక్షిస్తుంది. చర్మ కణాలు దెబ్బతినకుండా నివారిస్తుంది. మామిడి పండ్లలో ఉండే ఫైబర్ కంటెంట్ మిమ్మల్ని ఎక్కువ సేపు కడుపు నిండుగా ఉంచడంలో సహాయ పడుతుంది. అయితే, మామిడి పండ్లను ఎల్లప్పుడూ మితంగా తినాలి. పండ్లలో రారాజు మామిడి.. వేసవి కోసం అందరూ ఎదురు చూసేది మామిడి పండ్ల కోసమే అంటే ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు. సమ్మర్ స్పెషల్ మామిడి పండ్లు కేవలం రుచికరంగా ఉండటమే కాకుండా శరీరానికి కూడా అనేక ముఖ్యమైన పోషకాలను అందిస్తాయి. మామిడి పండ్ల వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు అన్నీ ఇన్నీ కావు. మామిడి పండ్లతో జీర్ణ వ్యవస్థను మెరుగుపరుస్తుంది. మామిడి పండ్లలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది ఉబ్బరం, మలబద్ధకం, అజీర్ణం వంటి జీర్ణ రుగ్మతల నుండి ఉపశమనం కలిగిస్తుంది. మామిడి పండ్లు తినటం వల్ల రోగనిరోధక శక్తిని పెంచుతుంది. సీజన్ వ్యాధులు దరిచేరకుండా శరీరానికి మంచి ఇమ్యూనిటి పవర్‌లా పనిచేస్తుంది. మామిడి పండ్లలో ఉండే విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు రోగనిరోధక శక్తిని పెంచి ఇన్ఫెక్షన్లను నివారిస్తాయి. గుండె ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. మామిడి పండ్లలో ఉండే పొటాషియం, మెగ్నీషియం రక్తపోటును నియంత్రించడానికి మరియు ఆరోగ్యకరమైన హృదయనాళ వ్యవస్థకు తోడ్పడతాయి. అంతేకాదు.. మామిడి పండ్లలో విటమిన్ ఎ ఉంటుంది. ఇది కంటి చూపుకు మేలు చేస్తుంది. మంచి దృష్టికి విటమిన్ ఎ అవసరం. వయస్సు సంబంధిత కంటి వ్యాధులను నివారించడంలో ఇది ఎంతగానో సహాయపడుతుంది. మామిడి పండ్లలో యాంటీ ఆక్సిడెంట్ గుణాలున్నాయి. ఇది ఫ్రీ రాడికల్స్ ప్రభావాల నుండి చర్మాన్ని రక్షిస్తుంది. చర్మ కణాలు దెబ్బతినకుండా నివారిస్తుంది. మామిడి పండ్లలో ఉండే ఫైబర్ కంటెంట్ మిమ్మల్ని ఎక్కువ సేపు కడుపు నిండుగా ఉంచడంలో సహాయ పడుతుంది. అయితే, మామిడి పండ్లను ఎల్లప్పుడూ మితంగా తినాలి. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణులు అందించిన సమాచారం ప్రకారం ఇక్కడ తెలియజేయడమైనది. ఆరోగ్యరీత్యా ఎలాంటి సమస్యలు ఉన్నానేరుగా వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది)

దీనిని ఎడారి రాజు అని అంటారు..

ఎక్కడ దొరికినా వదిలిపెట్టకండి.. ఎన్ని ఆరోగ్య ప్రయోజనాలో తెలుసా..



వేసవి కాలం వచ్చిందంటే చాలు దాహార్తిని తీర్చుకోవడానికి ఎక్కువగా పుచ్చకాయని తినడానికి ఇష్టపడతారు. ఈ పండు శరీరాన్ని చల్లబరుస్తుంది. శరీరంలోని నీటి లోపాన్ని నివారిస్తుంది. అయితే ఇప్పుడు పసుపు పుచ్చకాయ కూడా మార్కెట్లోకి వచ్చింది. దీనిని ప్రజలు చాలా ఇష్టపడుతున్నారు. ఈ పసుపు పుచ్చకాయ భారతదేశంలో ఎక్కడి నుంచి వచ్చింది? ఇది శరీరానికి ఎలాంటి ప్రయోజనాలను అందిస్తుందో తెలుసుకుందాం. వేసవి కాలం రాగానే మార్కెట్లో వివిధ రకాల జ్యుసి పండ్లు సందడి చేస్తాయి. అటువంటి పండ్లలో పుచ్చకాయ ఒకటి. ఇది అద్భుతమైనది రుచిని కలిగి ఉండడమే కాదు శరీరాన్ని చల్లబరచడానికి కూడా చాలా ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది. 'పుచ్చకాయ' అనే పదం వినగానే మనకు ఎరుపు రంగు పండు గుర్తుకు వస్తుంది. అయితే అతి తక్కువ మందికి మాత్రమే ఎరుపు రంగు పుచ్చకాయ మాత్రమే కాదు పుచ్చకాయకు మరో రూపం కూడా ఉందని తెలుసు. అదే పసుపు పుచ్చకాయ.. ఇప్పుడిప్పుడే భారతదేశంలో క్రమంగా ప్రాచుర్యం పొందుతోంది. ఈ పుచ్చకాయ బయట నుంచి చూస్తే ఎర్రటి పుచ్చకాయలా కనిపిస్తుంది, కానీ లోపల దీని గుజ్జు పసుపు రంగులో ఉంటుంది. ఇది రుచిలో కూడా చాలా బాగుంటుంది.ట వేసవి కాలం రాగానే మార్కెట్లో వివిధ రకాల జ్యుసి పండ్లు సందడి చేస్తాయి. అటువంటి పండ్లలో పుచ్చకాయ ఒకటి. ఇది అద్భుతమైనది రుచిని కలిగి ఉండడమే కాదు శరీరాన్ని చల్లబరచడానికి కూడా చాలా ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది. 'పుచ్చకాయ' అనే పదం వినగానే మనకు ఎరుపు రంగు పండు గుర్తుకు వస్తుంది. అయితే అతి తక్కువ మందికి మాత్రమే ఎరుపు రంగు పుచ్చకాయ మాత్రమే కాదు పుచ్చకాయకు మరో రూపం కూడా ఉందని తెలుసు. అదే పసుపు పుచ్చకాయ.. ఇప్పుడిప్పుడే భారతదేశంలో క్రమంగా ప్రాచుర్యం పొందుతోంది. ఈ పుచ్చకాయ బయట నుంచి చూస్తే ఎర్రటి పుచ్చకాయలా కనిపిస్తుంది, కానీ లోపల దీని గుజ్జు పసుపు రంగులో ఉంటుంది. ఇది రుచిలో కూడా చాలా బాగుంటుంది.గత కొన్ని సంవత్సరాలుగా భారతదేశంలోని చాలా మంది రైతులు పసుపు పుచ్చకాయ సాగు వైపు మొగ్గు చూపుతున్నారు, ఎందుకంటే భారతీయులు దీనిని చాలా ఇష్టపడుతున్నారు. దీనితో పాటు, దీని ఆరోగ్య ప్రయోజనాలు కూడా అద్భుతమైనవి. ఇది శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచడమే కాదు అనేక పోషకాలతో సమృద్ధిగా ఉంటుంది. పసుపు పుచ్చకాయ భారతదేశానికి ఎక్కడి నుంచి వచ్చింది, దానిని ఎలా పండిస్తారు. దీనిని తినడం వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి తెలుసుకుందాం.. గత కొన్ని సంవత్సరాలుగా భారతదేశంలోని చాలా మంది రైతులు పసుపు పుచ్చకాయ సాగు వైపు మొగ్గు చూపుతున్నారు, ఎందుకంటే భారతీయులు దీనిని చాలా ఇష్టపడుతున్నారు. దీనితో పాటు, దీని ఆరోగ్య ప్రయోజనాలు కూడా అద్భుతమైనవి. ఇది శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచడమే కాదు అనేక పోషకాలతో సమృద్ధిగా ఉంటుంది. పసుపు పుచ్చకాయ భారతదేశానికి ఎక్కడి నుంచి వచ్చింది, దానిని ఎలా పండిస్తారు. దీనిని తినడం వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి తెలుసుకుందాం..భారతదేశంలో పసుపు పుచ్చకాయ ఎక్కడి నుంచి వచ్చిందంటే.. పసుపు పుచ్చకాయ జన్మ స్థలం ఆఫ్రికా. అక్కడ ఎరుపు రంగు పుచ్చకాయ ఎంత సహజంగా ఉంటుందో.. పసుపు రంగు పుచ్చకాయ కూడా అంతే సహజంగా ఉంటుంది. ఈ పుచ్చకాయను కొన్ని సంవత్సరాల క్రితం భారతదేశానికి దిగుమతి చేసుకుంది. ఇప్పుడు దేశంలోని కొన్ని ప్రాంతాలలో పండిస్తున్నారు. మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో కొంతమంది రైతులు దీనిని పండించి మార్కెట్‌కు తీసుకువస్తున్నారు. ఇది ఎక్కువగా ఎడారి ప్రాంతాలలో సాగు చేయబడుతుంది. అందుకే దీనిని ఎడారి రాజు అని కూడా పిలుస్తారు.సమృద్ధిగా యాంటీ ఆక్సిడెంట్లు: పసుపు పుచ్చకాయలో బీటా-కెరోటిన్ అనే యాంటీఆక్సిడెంట్ ఉంటుంది. ఇది శరీరంలో విటమిన్ ఎగా మారుతుంది. ఈ మూలకం కంటి చూపును మెరుగుపరచడంలో సహాయపడుతుంది. వయస్సు పెరిగే కొద్దీ కళ్ళు బలహీనపడకుండా నిరోధిస్తుంది. ఇది చర్మ కణాలను మరమ్మతు చేయడం, ముడతలను తగ్గించడం ద్వారా చర్మాన్ని ప్రకాశవంతంగా, యవ్వనంగా ఉంచడంలో సహాయపడుతుంది: పసుపు పుచ్చకాయలో బీటా-కెరోటిన్ అనే యాంటీఆక్సిడెంట్ ఉంటుంది. ఇది శరీరంలో విటమిన్ ఎగా మారుతుంది. ఈ మూలకం కంటి చూపును మెరుగుపరచడంలో సహాయపడుతుంది. వయస్సు పెరిగే కొద్దీ కళ్ళు బలహీనపడకుండా నిరోధిస్తుంది. ఇది చర్మ కణాలను మరమ్మతు చేయడం, ముడతలను తగ్గించడం ద్వారా చర్మాన్ని ప్రకాశవంతంగా, యవ్వనంగా ఉంచడంలో సహాయపడుతుంది.శరీరానికి చల్లదనం, హైడ్రేషన్ అందిస్తుంది: వేసవిలో శరీర ఉష్ణోగ్రత పెరగడం ప్రారంభమవుతుంది. చెమట రూపంలో శరీరం నీరు కోల్పోతుంది. పసుపు పుచ్చకాయలో 90-92% నీరు ఉంటుంది. దీని కారణంగా ఇది శరీరాన్ని చల్లగా ఉంచుతుంది. నిర్జలీకరణాన్ని నివారిస్తుంది. ఎండలో బయట పనిచేసే వారికి లేదా విపరీతమైన వేడితో ఇబ్బంది పడే వారికి ఇది చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. శరీరానికి చల్లదనం, హైడ్రేషన్ అందిస్తుంది: వేసవిలో శరీర ఉష్ణోగ్రత పెరగడం ప్రారంభమవుతుంది. చెమట రూపంలో శరీరం నీరు కోల్పోతుంది. పసుపు పుచ్చకాయలో 90-92% నీరు ఉంటుంది. దీని కారణంగా ఇది శరీరాన్ని చల్లగా ఉంచుతుంది. నిర్జలీకరణాన్ని నివారిస్తుంది. ఎండలో బయట పనిచేసే వారికి లేదా విపరీతమైన వేడితో ఇబ్బంది పడే వారికి ఇది చాలా ప్రయోజనకరంగా ఉంటుంది.జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది: పసుపు పుచ్చకాయలో మంచి మొత్తంలో ఫైబర్ ఉంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఇది మలబద్ధకం సమస్యను తొలగిస్తుంది. కడుపును శుభ్రంగా ఉంచడంలో సహాయపడుతుంది. అదనంగా ఇది తేలికగా, సులభంగా జీర్ణమవుతుంది. ఇది కడుపు నిండుగా ఉంచుతుంది. గ్యాస్ లేదా అజీర్ణం సమస్య ఉండదు. జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది: పసుపు పుచ్చకాయలో మంచి మొత్తంలో ఫైబర్ ఉంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఇది మలబద్ధకం సమస్యను తొలగిస్తుంది. కడుపును శుభ్రంగా ఉంచడంలో సహాయపడుతుంది. అదనంగా ఇది తేలికగా, సులభంగా జీర్ణమవుతుంది. ఇది కడుపు నిండుగా ఉంచుతుంది. గ్యాస్ లేదా అజీర్ణం సమస్య ఉండదు.బరువు తగ్గడంలో సహాయం: బరువు తగ్గడానికి ప్రయత్నిస్తున్న వారికి పసుపు పుచ్చకాయ మంచి ఎంపిక. ఇందులో కేలరీలు చాలా తక్కువగా ఉంటాయి. అందుకే కడుపు త్వరగా నిండిపోతుంది. దీన్ని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ఆకలి తగ్గుతుంది. తద్వారా తరచుగా తినే కోరికను నియంత్రించుకోవచ్చు. అంతే కాదు ఇది శరీరానికి అవసరమైన పోషణను కూడా అందిస్తుంది. బరువు తగ్గడంలో సహాయం: బరువు తగ్గడానికి ప్రయత్నిస్తున్న వారికి పసుపు పుచ్చకాయ మంచి ఎంపిక. ఇందులో కేలరీలు చాలా తక్కువగా ఉంటాయి. అందుకే కడుపు త్వరగా నిండిపోతుంది. దీన్ని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ఆకలి తగ్గుతుంది. తద్వారా తరచుగా తినే కోరికను నియంత్రించుకోవచ్చు. అంతే కాదు ఇది శరీరానికి అవసరమైన పోషణను కూడా అందిస్తుంది.రోగనిరోధక శక్తిని ఇస్తుంది: పసుపు పుచ్చకాయలో విటమిన్ సి, విటమిన్ ఎ మంచి మొత్తంలో ఉంటాయి, ఇవి రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. ఇది జలుబు, దగ్గు వంటి సాధారణ వ్యాధులతో పోరాడటానికి సహాయపడుతుంది. శరీరాన్ని ఇన్ఫెక్షన్ల నుంచి రక్షిస్తుంది. రోగనిరోధక శక్తిని ఇస్తుంది: పసుపు పుచ్చకాయలో విటమిన్ సి, విటమిన్ ఎ మంచి మొత్తంలో ఉంటాయి, ఇవి రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. ఇది జలుబు, దగ్గు వంటి సాధారణ వ్యాధులతో పోరాడటానికి సహాయపడుతుంది. శరీరాన్ని ఇన్ఫెక్షన్ల నుంచి రక్షిస్తుంది.గుండెకు ప్రయోజనం, రక్తపోటు నియంత్రణ: ఈ పసుపు రంగు పుచ్చకాయలో సిట్రుల్లైన్ అనే అమైనో ఆమ్లం ఉంటుంది. ఇది రక్త నాళాల పని తీరుని మెరుగు పరిచి రక్తపోటును నియంత్రిస్తుంది. అలాగే ఇందులో ఉండే యాంటీఆక్సిడెంట్లు కొలెస్ట్రాల్‌ను నియంత్రిస్తాయి. తద్వారా గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. గుండెకు ప్రయోజనం, రక్తపోటు నియంత్రణ: ఈ పసుపు రంగు పుచ్చకాయలో సిట్రుల్లైన్ అనే అమైనో ఆమ్లం ఉంటుంది. ఇది రక్త నాళాల పని తీరుని మెరుగు పరిచి రక్తపోటును నియంత్రిస్తుంది. అలాగే ఇందులో ఉండే యాంటీఆక్సిడెంట్లు కొలెస్ట్రాల్‌ను నియంత్రిస్తాయి. తద్వారా గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

ముఖానికి బాదం నూనె రాసుకుంటున్నారా..? అయితే, ఈ విషయాలు తెలుసుకోండి



బాదం నూనె స్నానం చేయడానికి ముందు శరీరానికి రాసుకొని బాగా మర్దన చేసుకోవటం వల్ల చర్మానికి మంచి నిగారింపు వస్తుందని చెబుతున్నారు. అయితే, ఇన్ని లాభాలున్న బాదం ఆయిల్ ముఖానికి అప్లై చేయటం వల్ల కొందరిలో కొన్ని సైడ్ ఎఫెక్ట్స్ ఉన్నాయని నిపుణులు సూచిస్తున్నారు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం... బాదం పప్పు ఆరోగ్యానికి ఎంత మేలు చేస్తుందో అందరికి తెలుసు. అలాగే, బాదం నూనెలో కూడా అందం, ఆరోగ్యానికి మేలు చేసే గుణాలెన్నో ఉన్నాయంటున్నారు నిపుణులు. బాదంలో విటమిన్లు, పోషకాలు చర్మ సమస్యల్ని దూరం చేయడంలో సమర్థంగా పనిచేస్తాయని చెబుతున్నారు. బాదం నూనెతో జుట్టు చివర్లు చిట్లడం, పొడిబారడం వంటి సమస్యలు దరి చేరకుండా ఉంటాయి. బాదం నూనె స్నానం చేయడానికి ముందు శరీరానికి రాసుకొని బాగా మర్దన చేసుకోవటం వల్ల చర్మానికి మంచి నిగారింపు వస్తుందని చెబుతున్నారు. అయితే, ఇన్ని లాభాలున్న బాదం ఆయిల్ ముఖానికి అప్లై చేయటం వల్ల కొందరిలో కొన్ని సైడ్ ఎఫెక్ట్స్ ఉన్నాయని నిపుణులు సూచిస్తున్నారు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం బాదం నూనె ముఖానికి రాస్తే స్కిన్ డ్యామేజ్ అయ్యే అవకాశం ఉందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. బాదం నూనెలోని కొన్ని అంశాలు చర్మంలో దురద, మంటను కలిగిస్తాయని చెబుతున్నారు. ఆయిలీ స్కిన్ ఉన్నవారు బాదం నూనె ముఖానికి రాస్తే మొటిమలు ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని చెబుతున్నారు. కొంతమందికి బాదం అలెర్జీని కలిగిస్తుంది. నూనె రాస్తే చర్మం ఎర్రబడుతుంది, దురద, వాపు వస్తుంది. బాదం నూనె ముఖానికి రాయటం వల్ల ముఖం జిడ్డుగా అనిపిస్తుంది. దీనివల్ల ముఖం అందంగా కనిపించదు. ఆయిలీగా ఉంటుంది. అలాగే బాదం నూనె ముఖానికి రాసి ఎండలోకి వెళితే చర్మం రంగు మారుతుంది. చర్మం రంగు సరిగ్గా ఉండదు. అలోవెరా ఇలా రాస్తే, ముఖం మెరుస్తూ కనపడుతుంది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణులు అందించిన సమాచారం ప్రకారం ఇక్కడ తెలియజేయడమైనది. ఆరోగ్యరీత్యా ఎలాంటి సమస్యలు ఉన్నానేరుగా వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది)

పరగడుపున మునగాకు నీటిని తాగితే ఊహించని ప్రయోజనాలు మీ సొంతం



మునగాకు లో విటమిన్లు ఎ, సి, ఇ, కాల్షియం, పొటాషియం, మెగ్నీషియం వంటి పోషకాలు అధికంగా ఉంటాయి. మునగాకు నీళ్ళు రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. విటమిన్ సి సమృద్ధిగా ఉండే మునగాకు నీళ్ళు జలుబు, దగ్గు, జ్వరం నుండి ఉపశమనం కలిగిస్తుంది. మునగాకు నీళ్ళు తాగడం వల్ల జీవక్రియ పెరిగి, ఆకలి తగ్గి, బరువు తగ్గడానికి సహాయపడుతుంది. మునగ చెట్టులో ఎవరూ ఊహించని ఎన్నో ఔషధ గుణాలు ఉన్నాయని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అందుకే ఆయుర్వేదంలో మునగాను అనేక చికిత్సలకు ఔషధంగా ఉపయోగిస్తుంటారు. ఒక్కమాటలో చెప్పాలంటే.. మునగను పోషకాహార శక్తి కేంద్రంగా చెబుతారు.మునగాకు, కాయల వాడకంతో రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తుంది. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. బరువును నియంత్రిస్తుంది. పోషకాలతో నిండిన మునగాకు నీళ్ళు రోజు తాగడం వల్ల ఎలాంటి ప్రయోజనాలు ఉన్నాయో ఇక్కడ తెలుసుకుందాం.. మునగాకు లో విటమిన్లు ఎ, సి, ఇ, కాల్షియం, పొటాషియం, మెగ్నీషియం వంటి పోషకాలు అధికంగా ఉంటాయి. మునగాకు నీళ్ళు రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. విటమిన్ సి సమృద్ధిగా ఉండే మునగాకు నీళ్ళు జలుబు, దగ్గు, జ్వరం నుండి ఉపశమనం కలిగిస్తుంది. మునగాకు నీళ్ళు తాగడం వల్ల జీవక్రియ పెరిగి, ఆకలి తగ్గి, బరువు తగ్గడానికి సహాయపడుతుంది. మలబద్ధకం, విరేచనాలు, గ్యాస్ వంటి జీర్ణ సమస్యలను తగ్గించడంలో మునగాకు నీళ్ళు సహాయపడుతాయి. మునగాకు నీళ్ళలో ఐసోథియోసైనేట్లు ఉంటాయి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి. పాలీఫెనాల్, టానిన్లు, సాపోనిన్లు వంటివి మునగాకులో ఉంటాయి. రక్తపోటును తగ్గించడంలో సహాయపడే సమ్మేళనాలు మునగాకులో ఉంటాయి.

ఎప్పుడు పడితే అప్పుడు పెరుగు తింటే ఏం జరుగుతుంది ఈ విషయం తెలియకపోతే ప్రమాదమే



వ్యాయామం వల్ల అధికంగా చెమట పడుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో వెంటనే పెరుగు తింటే జలుబు, దగ్గు వంటి సమస్యలు వస్తాయి. ఉదయాన్నే ఓ కప్పు పెరుగు తింటే మెటబాలిజం పెరుగుతుంది. ఎనర్జీగా ఉంటారు. పెరుగులోని ప్రోబయోటిక్స్ జీర్ణశక్తిని పెంచి గట్ హెల్త్‌ని కాపాడుతుంది. ఇందుకోసం హోల్ గ్రెయిన్స్, సెరల్స్‌తో కలిపి తీసుకోవచ్చు. అయితే, పెరుగును ఎప్పుడు పడితే అప్పుడు తింటే జలుబు, ఇతర అనారోగ్య సమస్యలు వస్తాయి. పెరుగు చల్లని గుణం కలిగి ఉండటం వల్ల, దానిని ఉదయం లేదా మధ్యాహ్నం భోజనంలో తీసుకోవడం మంచిదని నిపుణులు చెబుతున్నారు. ఉదయం భోజనంలో పెరుగు తీసుకుంటే జీర్ణవ్యవస్థ మెరుగుపడుతుంది. ముఖ్యంగా శరీరంలో వేడి ప్రభావం తగ్గుతుంది. మధ్యాహ్నం పెరుగు తీసుకుంటే శరీరం చల్లగా ఉంటుంది. ముఖ్యంగా వేసవి వేడి నుండి శరీరాన్ని రక్షిస్తుంది. ఆహారం సులభంగా జీర్ణం కావడానికి సహాయపడుతుంది. రాత్రి పెరుగు తింటే దగ్గు, జలుబు వంటి సమస్యలు వస్తాయి. జీర్ణక్రియ నెమ్మదిస్తుంది. దీనివల్ల పెరుగు జీర్ణం కావడం కష్టం అవుతుంది. ఉదయం ఖాళీ కడుపుతో పెరుగు తింటే జీర్ణ సమస్యలు వస్తాయి. దీనివల్ల గ్యాస్, ఆమ్లత వంటి సమస్యలు వస్తాయి. వ్యాయామం వల్ల అధికంగా చెమట పడుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో వెంటనే పెరుగు తింటే జలుబు, దగ్గు వంటి సమస్యలు వస్తాయి. ఉదయాన్నే ఓ కప్పు పెరుగు తింటే మెటబాలిజం పెరుగుతుంది. ఎనర్జీగా ఉంటారు. పెరుగులోని ప్రోబయోటిక్స్ జీర్ణశక్తిని పెంచి గట్ హెల్త్‌ని కాపాడుతుంది. ఇందుకోసం హోల్ గ్రెయిన్స్, సెరల్స్‌తో కలిపి తీసుకోవచ్చు. అయితే, లాక్టోస్ అసహనం ఉన్న వారు నైట్ టైం పెరుగును అస్సలు తినకపోవడమే మంచిది. ఒక వేల ఇలాంటి వారు రాత్రిపూట పెరుగును తింటే కడుపు ఉబ్బరం, గ్యాస్, విరేచనాలు వంటి జీర్ణ సమస్యలను ఎదుర్కొవాల్సి వస్తుంది. లాక్టోస్ అసహనం ఉన్నవారు రాత్రిపూట పెరుగు తినకపోవడమే మంచిదని వైద్యులు సూచిస్తున్నారు. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణులు అందించిన సమాచారం ప్రకారం ఇక్కడ తెలియజేయడమైనది. ఆరోగ్యరీత్యా ఎలాంటి సమస్యలు ఉన్నానేరుగా వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది)

తెలుగుకలం
TELUGUKALAM TELUGUDAILY తెలుగు దిన పత్రిక
శుక్రవారం 06 - 11 - 2026

ముహూరత్ ట్రేడింగ్ సెషన్ డేట్, టైమ్ ఎప్పుడంటే..!



చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళి పండుగ జరుపుకుంటాం. దేశంలోని చాలా కుటుంబాలు దీనిని కొత్త ప్రారంభాలకు సమయంగా భావిస్తాయి. దీపాలు వెలిగించి పూజలు చేస్తారు. కొంతమంది తమ డబ్బుతో ఏదైనా కొత్తగా ప్రారంభించడం ద్వారా పండుగ జరుపుకుంటారు. స్టాక్ మార్కెట్‌కు సంబంధించి ప్రత్యేక సంప్రదాయం ఉంది. అదే ముహూరత్ ట్రేడింగ్. 2026 దీపావళి సందర్భంగా ఎన్ఎస్ఈ, బీఎస్ఈ ఈ ప్రత్యేక సెషన్‌ను నవంబర్ 8 ఆదివారం నాడు నిర్వహిస్తాయి. షేర్ ట్రేడింగ్ మధ్యాహ్నం 2:20 గంటలకు ప్రారంభమవుతుంది. మధ్యాహ్నం 2:20 నుంచి 3:30 వరకు ట్రేడ్ చేయవచ్చు. క్లోజింగ్ ఆక్షన్ సెషన్ లో భాగం కాని షేర్లకు ఇది ప్రధాన ట్రేడింగ్ విండో. జాబితాలో చేర్చబడిన షేర్ల కోసం సాధారణ ట్రేడింగ్ ముందుగానే మధ్యాహ్నం 3:15 గంటలకు ముగుస్తుంది. ఆ తర్వాత ఆ షేర్లు ప్రత్యేక క్లోజింగ్ ఆక్షన్‌కు వెళ్తాయి. క్లోజింగ్ ఆక్షన్ సెషన్ అంటే.. ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్ కాంట్రాక్టులు ఉన్న వాటితో సహా కొన్ని షేర్లు, వాటి ముగింపు ధరను నిర్ణయించడంలో సహాయపడటానికి క్లోజింగ్ ఆక్షన్‌కు గురవుతాయి. ఎన్ఎస్ఈ, బీఎస్ఈ ఈక్విటీ ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్‌కు మధ్యాహ్నం 2:20 నుంచి 3:40 గంటల వరకు ప్రత్యేక సెషన్ ఉంటుంది. కొత్తగా లిస్ట్ అయిన, తక్కువగా ట్రేడ్ అయ్యే కొన్ని షేర్లకు కూడా వేర్వేరు విండోలు ఉంటాయి. రైల్వే ప్రయాణికులకు గుడ్ న్యూస్.. చర్లపల్లి నుంచి ప్రత్యేక రైళ్లు..! దీపావళి రోజు స్టాక్స్ కొంటే కలిసి వస్తుందని కొందరి నమ్మం అంతే. ఈ కొనుగోలుకు వ్యక్తిగత లేదా మతపరమైన ప్రాముఖ్యత ఉండవచ్చు. కానీ ఇది ఒక సాధారణ పెట్టుబడిగానే పరిగణించాలి. కేవలం ఒక శుభ ముహూర్త సమయంలో కొన్నంత మాత్రాన ఒక షేరు విలువ పెరగదని గుర్తుంచుకోవాలి. దీపావళి సందర్భంగా బ్రోకరజీలు పలు స్టాక్స్ ను సూచిస్తాయి. ఏంజెల్ వన్ రీసెర్చ్ రాబోయే 12 నెలల్లో పెట్టుబడిదారులు గమనించాల్సిన ఎనిమిది స్టాక్‌లను గుర్తించింది. వీటిలో ఆర్థిక సేవలు, ఆరోగ్య సంరక్షణ, వినియోగదారుల ఐచ్ఛికాలు, పారిశ్రామిక, రియల్ ఎస్టేట్, రక్షణ రంగాలు ఉన్నాయి. దేశ వృద్ధి అవకాశాలు, మెరుగుపడుతున్న ప్రైవేట్ పెట్టుబడులు, నిలకడైన వినియోగం, కార్పొరేట్ ఆదాయాల పునరుద్ధరణ వల్ల భారతీయ ఈక్విటీలు ప్రయోజనం పొందుతాయని ఏంజెల్ వన్ అంచనా వేస్తోంది. సంపత్ 2083 కోసం ఇది సిఫార్సు చేసిన ఎనిమిది స్టాక్‌లలో ఐసిఐసిఐ బ్యాంక్, నార్తర్న్ ఆర్మ్ క్యాపిటల్, ఆర్తి ఫార్మాల్యాబ్స్, శాంతి గోల్డ్ ఇంటర్నేషనల్, రత్నవీర్ ప్రెసిషన్ ఇంజనీరింగ్, ఇంజనీర్స్ ఇండియా, ఏజీఐ ఇన్ఫ్రా, అపోలో మైక్రో సిస్టమ్స్ ఉన్నాయి. డిస్క్లెమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

రెండు రోజుల్లో 5 శాతం పెరిగిన ఐటీసీ స్టాక్..!



బుధవారం ఉదయం ట్రేడింగ్‌లో ఐటీసీ లిమిటెడ్ షేర్లు 3 శాతం పెరిగి రూ. 282కి చేరుకున్నాయి. కంపెనీ 27 రెండవ త్రైమాసిక ఫలితాలపై ఇన్వెస్టర్లు స్పందించడంతో ఈ షేర్లు నిఫ్టీ 50లో అగ్రగామిగా నిలిచాయి. ఈ ఫలితాలలో సిగరెట్ ఆదాయాలు బలహీనంగా ఉన్నప్పటికీ, సిగరెటరేతర ఎఫ్ఎంసీజీ వ్యాపారంలో బలమైన వృద్ధి కనిపించింది. గత సెషన్‌లో 2.8 శాతం పెరిగిన ఐటీసీ షేర్లు తమ లాభాలను మరింత పెంచుకున్నాయి. సిగరెట్ లాభదాయకతపై ఒత్తిడి కొనసాగుతున్నప్పటికీ, సిగరెటరేతర వ్యాపారాలలో బలమైన వృద్ధి కనిపించడంతో పెట్టుబడిదారులు సానుకూలంగా స్పందించారు. ఉదయం 9:41 గంటల సమయంలో ఐటీసీ షేర్లు 3 శాతం పెరిగి రూ. 282 వద్ద ట్రేడయ్యాయి. 2026లో ఇప్పటివరకు ఈ స్టాక్ 24.3 శాతం క్షీణించింది. ఇదే కాలంలో 8.5 శాతం పడిపోయిన నిఫ్టీ 50 కంటే ఇది గణనీయంగా తగ్గింది. కంపెనీ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ. 3.46 లక్షల కోట్లుగా ఉంది. ఐటీసీ క్యూ2 ఎఫ్‌వై27 ఫలితాల తర్వాత, దాని సిగరెట్, సిగరెటేతర వ్యాపారాల పనితీరులోని వ్యత్యాసాలను బ్రోకరేజ్ సంస్థలైన సిఎల్ఎస్ఏ జేపీమోర్గాన్ ప్రముఖంగా ప్రస్తావించాయి. ఈ స్టాక్ భవిష్యత్తుపై అవి భిన్నమైన అభిప్రాయాలను వ్యక్తం చేశాయి. సిగరెట్ లాభదాయకతలో తీవ్ర క్షీణత ఉన్నప్పటికీ, సిగరెటేతర వ్యాపారాలలో బలమైన వృద్ధిని బట్టి సిఎల్ఎస్ఏ ఒక్కో షేరుకు రూ. 390 లక్ష్య ధరతో తన 'అవుట్‌పెర్ఫార్మ్' రేటింగ్‌ను కొనసాగించింది.చివరలో ఊపందుకున్న స్టాక్ మార్కెట్.. లాభాలతో ముగిసిన షేర్ మార్కెట్.. పన్నుల పెరుగుదల కారణంగా సిగరెట్ ఈబీఐటీ గతేడాదితో పోలిస్తే 27 శాతం తగ్గిందని, అయితే ఈ సంఖ్య తమ అంచనాల కంటే 4 శాతం ఎక్కువగా ఉందని బ్రోకరేజ్ పేర్కొంది. సిగరెట్ అమ్మకాలు అక్రమ వ్యాపారానికి తరలిపోకుండా నిరోధించే లక్ష్యంతో ఐటీసీ చేపట్టిన క్రమబద్ధమైన ధరల పెంపు నిర్ణయం ప్రభావం చూపిందని పేర్కొంది. ఎఫ్ఎంసీజీ వృద్ధి పేపర్‌బోర్డ్‌ల పునరుద్ధరణ, వ్యవసాయ వ్యాపారంలో బలమైన పనితీరు కారణంగా సిగరెటేతర ఆదాయం 18 శాతం, ఎబిట్డా 23 శాతం పెరిగాయని సిఎల్ఎస్ఏ తెలిపింది. జేపీమోర్గాన్ ఒక్కో షేరుకు రూ. 310 టార్గెట్ ప్రైస్ తో తన న్యూట్రల్ రేటింగ్‌ను కొనసాగించింది. ఐటీసీ పోర్ట్‌ఫోలియో పునర్వ్యవస్థీకరణ దశలవారీ ధరల పెంపులు సిగరెట్ లాభదాయకతలో క్షీణతను క్రమంగా తగ్గిస్తాయని జేపీమోర్గాన్ అంచనా వేస్తోంది. ముఖ్యంగా ఆర్ఎస్ఎఫ్‌టీ విభాగంలో మరిన్ని ధరల పెంపులు, నాలుగో త్రైమాసికం నాటికి సిగరెట్ ఈబీఐటీని స్థిరీకరించడంలో సహాయపడగలవని భావిస్తోంది. ఐటీసీ సెప్టెంబర్ త్రైమాసికంలో స్టాండ్‌అలోన్ నికర లాభం గత ఏడాదితో పోలిస్తే 20.1 శాతం తగ్గి రూ. 4,137.12 కోట్లకు చేరినట్లు నివేదించింది. ఏడాది క్రితం ఇదే కాలంలో ఇది రూ. 5,180 కోట్లుగా ఉంది. సిగరెట్-యేతర వ్యాపారాల వృద్ధి, పన్ను పెంపు తర్వాత సిగరెట్ల ధరల పెరుగుదల కారణంగా కార్యకలాపాల ద్వారా వచ్చే ఆదాయం 45 శాతం పెరిగి రూ. 28,317.7 కోట్లకు చేరింది. డిస్క్లెమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

ఉద్యోగులకు ఐ ఫోన్ గిఫ్ట్ గా ఇచ్చిన కంపెనీ..!



సాధారణంగా దీపావళికి పలు కంపెనీలు ఉద్యోగులక స్వీట్స్ ఇస్తారు. అలా కాదంటే గిఫ్ట్స్ ఇస్తారు. అయితే ఓ కంపెనీ తమ ఉద్యోగులకు ఏకంగా ఐ ఫోన్లు గిఫ్ట్ గా ఇచ్చింది. ఢిల్లీకి చెందిన ఒక కంపెనీ తన ఉద్యోగులకు దీపావళి గిఫ్ట్ గా ఐఫోన్ 16 స్మార్ట్‌ఫోన్‌లను ఇచ్చి ఆశ్చర్యపరిచింది. న్యూఢిల్లీలోని రోహిణిలో ఉన్న ఈ కంపెనీ ఈ వేడుకలకు సంబంధించిన ఒక వీడియోను తన అధికారిక ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో పోస్ట్ చేసింది. ఈ చిన్న వీడియోలో పండుగ వేడుకల్లో భాగంగా ఉద్యోగుల డెస్క్‌లపై ఉంచిన ఐఫోన్ 16 హ్యాండ్‌సెట్‌లు, ఒక్కోటి రిబ్బన్‌తో అలంకరించి ఉండటం కనిపించింది. దీపావళి సమయంలో చాలా కంపెనీలు సాంప్రదాయకంగా ఉద్యోగులకు స్వీట్లు, గిఫ్ట్ హ్యాంపర్‌లు లేదా నిత్యావసర వస్తువులను ఇస్తుంటాయి. ఐఫోన్ గిఫ్ట్ గా ఇవ్వడం సోషల్ మీడియా వైరల్ అవుతోంది. 15-సెకన్ల నిడివి గల ఈ వీడియోలో ఉద్యోగుల డెస్క్‌లపై ఉన్న కంప్యూటర్‌ల ముందు తెలుపు, ఆకుపచ్చ, నీలం, నలుపుతో సహా వివిధ రంగులలో ఉన్న ఐఫోన్‌లు ఉంచి ఉండటం కనిపించాయి. క్లిప్ చివరిలో, పలువురు మహిళా ఉద్యోగులు తమ బహుమతులకు సంతోషంగా స్పందించడం చూడవచ్చు. వీడియోను షేర్ చేస్తూ ఆ పోస్ట్‌కు కంపెనీ "పోటీ లేదు. మీకు ఏమి దొరికింది" అని క్యాప్షన్ పెట్టింది. ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఈ దీపావళికి జెఫరీస్, పిఎల్ క్యాపిటల్ సూచించిన స్టాక్స్ ఇవే..! ఈ వీడియోపై నెటిజన్లు స్పందించారు. కొంతమంది యూజర్లు మొదట ఈ క్లిప్ నిజమైనదేనా అని ప్రశ్నించగా, మరికొందరు దీనిని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉపయోగించి తయారు చేసినవి పేర్కొన్నారు. అటువంటి ఒక కామెంట్‌కు స్పందిస్తూ కంపెనీ ఆ సూచనను నవ్వుతూ కొట్టిపారేసి, అది ఏఐ రూపొందించింది కాదని నొక్కి చెబుతూ, ఆ యూజర్‌ను వీడియోను మళ్లీ చూడమని కోరింది. ఒక యూజర్ ఆ కంపెనీలో చేరాలని ఉందని సరదాగా వ్యాఖ్యానించారు. ఏమైనా ఉద్యోగ ఖాళీలు ఉన్నాయా అని అడిగారు. మరొకరు ఇలాంటి బహుమతుల వీడియోలను చూసిన తర్వాత అసూయ కలగకుండా ఉండటానికి దీపావళి సమయంలో ఇన్‌స్టాగ్రామ్ వాడటం మానేయాల్సి రావచ్చని పేర్కొన్నారు. మహిళా ఉద్యోగులకు ఐఫోన్‌లు లభించగా, పురుష ఉద్యోగులకు బంగారు నాణేలు ఇచ్చారని మరొకరు కామెంట్ చేశారు. హైదరాబాద్‌లో తగ్గిన టపాసుల అమ్మకాలు.. దీపావళి వేళ కొనుగోళ్లకు దూరంగా వినియోగదారులు.. డిస్క్లెమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

కాన్వా లేఆఫ్స్ షాకింగ్ నిజం మీకొక హెచ్చరిక

ప్రపంచవ్యాప్తంగా పాపులర్ అయిన సాఫ్ట్‌వేర్, గ్రాఫిక్ డిజైనింగ్ సంస్థ కాన్వా ఓ షాకింగ్ న్యూస్ చెప్పింది. తన 13 ఏళ్ల ప్రస్థానంలో ఎన్నడూ చూడని సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నట్లు ప్రకటించింది. మొత్తం ఉద్యోగుల్లో సుమారు 22 శాతం మంది ఉద్యోగాలు కోల్పోవచ్చని ఆస్ట్రేలియాకు చెందిన ఈ కంపెనీ సీఈఓ మెలనీ పెర్కిన్స్ తెలిపారు.ఈ భారీ లేఆఫ్స్‌తో కాన్వా సంస్థ స్వరూపమే పూర్తిగా మారిపోనున్నట్లు తెలుస్తోంది. భారత్‌తో సహా ప్రపంచవ్యాప్తంగా కాన్వాలో సుమారు 5700 మంది పనిచేస్తుండగా, వీరిలో 22 శాతం మంది తమ ఉద్యోగాలను కోల్పోనున్నారు. దీనిపై ఉద్యోగులకు పంపిన ఓ ప్రకటనలో సీఈఓ మెలనీ పెర్కిన్స్ కీలక విషయాలు వెల్లడించారు. కంపెనీ పునర్‌వ్యవస్థీకరణ చర్యల వల్ల 1271 మంది ఉద్యోగులపై ప్రభావం పడనుందని తెలిపారు. ూశ్రీంశీ =ష్ణఎ ఐటీ కంపెనీల పని అయిపోయిందా.. కుప్పకూలుతున్న దిగ్గజ కంపెనీల షేర్లు.. కొంపలు ముంచుతున్న ఏఐ ఈ 1271 మందిలో కొందరు ఉద్యోగాలు కోల్పోవచ్చని, మరికొందరి పదవులు లేదా పనిచేసే ప్రదేశాలు మారవచ్చని ఆమె పేర్కొన్నారు. అయితే, కచ్చితంగా ఎంతమందిని తొలగిస్తున్నారనే విషయాన్ని మాత్రం స్పష్టంగా చెప్పలేదు. టెక్ రంగంలోని ఇతర కంపెనీలు ఎదుర్కొంటున్న సమస్యలనే కాన్వా కూడా ఎదుర్కొంటోంది. ఏఐ వాడకం ద్వారా వేగంగా కొత్త సేవలను తీసుకురాగలుగుతున్నా, దీనికి అయ్యే ఖర్చులు కూడా భారీగా ఉంటున్నాయి. అదే సమయంలో, కొత్త సేవలను ప్రవేశపెడుతున్నా వాటి ద్వారా ఆదాయం రావడానికి ఆలస్యం అవుతోంది. ఏఐ బబుల్ పేలింది! చైనాలో మొదలైంది, తర్వాత ఏంటి మరోవైపు, ఏఐ వాడకంతో తక్కువ మంది ఉద్యోగులతోనే ఎక్కువ పనులు చేయించుకోవడం సాధ్యమవుతోంది. దీంతో కంపెనీలు ఉద్యోగుల సంఖ్యను వేగంగా తగ్గిస్తున్నాయి. ఇప్పుడు ఈ జాబితాలో కాన్వా కూడా చేరింది. "ఈ లేఆఫ్స్ వల్ల ఉద్యోగులకు కలిగే మానసిక వేదన, ఇతర ఇబ్బందులకు నేను చింతిస్తున్నాను. దయచేసి నన్ను క్షమించండి" అని మెలనీ పెర్కిన్స్ తన లేఖలో పేర్కొన్నారు. అంతేకాకుండా, ఉద్యోగం కోల్పోయిన వారికి కనీసం 6 నెలల జీతాన్ని పరిహారంగా ఇవ్వనున్నట్లు ప్రకటించారు. ఇది మాత్రమే కాకుండా, ఉద్యోగులు ప్రస్తుతం వాడుతున్న మ్యాక్‌బుక్ లేదా ల్యాప్‌టాప్‌ను వారికే ఇచ్చేస్తారు. దీంతో పాటు ఏడాది పాటు లింక్డ్‌ఇన్ ప్రీమియం సబ్‌స్క్రిప్షన్, కెరీర్ కోచింగ్, ఇతర కంపెనీల ఇంటర్వ్యూలకు సిద్ధమవడానికి సహాయం, రెజ్యూమె తయారీలో సాయం అందిస్తారు. ఉద్యోగుల వద్ద ఉన్న కంపెనీ షేర్లను అమ్ముకోవడానికి కనీసం ఏడాది ఆగాలన్న నిబంధనను కూడా తొలగించారు. వీటన్నింటితో పాటు 12 నెలల పాటు మెడికల్ ఇన్సూరెన్స్ కూడా కల్పించనున్నారు.

హైదరాబాదీలకు గుడ్ న్యూస్.. గ్రీన్ ఎస్ఎం క్యాబ్ కి.మీ. కు రూ.9 లే ఛార్జీ..!



క్యాబ్ ఛార్జీతో అల్లాడిపోతున్న హైదరాబాదీలకు శుభవార్త వచ్చింది. వియత్నాం దేశానికి చెందిన గ్రీన్ ఎస్ఎం ఎలక్ట్రిక్ క్యాబ్స్ త్వరలో హైదరాబాద్ ప్రారంభం కానుంది. ఈ క్యాబ్ ప్రయాణిస్తే కిలో మీటర్ కు కేవలం రూ.9 లే వసూలు చేస్తారు. మీరు 10 కిలో మీటర్లు ప్రయాణం చేస్తే కేవలం రూ.90 చెల్లించాల్సి ఉంటుంది. ఇది ఆటో కన్న తక్కువ ఛార్జీ. ఇప్పటికే ఈ సంస్థ ఢిల్లీ ఎన్సీఆర్ ప్రాంతంలో సేవలు అందిస్తోంది. ఇప్పుడు హైదరాబాద్ లో కార్యకలాపాలు విస్తరించేందుకు సిద్ధమైంది. కాగా.. వియత్నాం ఆటోమొబైల్ తయారీ సంస్థ విన్‌ఫాస్ట్ మాతృ సంస్థ అయిన విన్‌గ్రూప్ యాజమాన్యంలోని వియత్నాం మొబిలిటీ సర్వీస్ ప్రొవైడర్ గ్రీన్ ఎస్ఎమ్, భారతదేశంలో కొన్ని నెలల క్రితం తన పూర్తి ఎలక్ట్రిక్ టాక్సీ సర్వీస్ 'గ్రీన్ ఎస్ఎమ్ లిమో'ను ప్రారంభించింది. ఈ సర్వీస్ ప్రారంభంతో,భారత మార్కెట్లోకి ఈ సంస్థ తొలిసారిగా ప్రవేశించింది. వియత్నాం, లావోస్, ఇండోనేషియా, ఫిలిప్పీన్స్ తర్వాత, గ్రీన్ ఎస్ఎమ్‌కు భారతదేశం ఐదవ అంతర్జాతీయ మార్కెట్‌గా మారడం గమనార్హం. జూన్ లో ఢిల్లీలో ఈ క్యాబ్ సర్వీస్లు మొదటగా స్టార్ట్ చేశారు. భారతదేశంలో పూర్తి ఎలక్ట్రిక్ టాక్సీ సర్వీస్ రావడం ఇది మొదటిసారి కాదు. హర్యానాలోని గురుగ్రామ్‌కు చెందిన రైడ్-హెయిలింగ్ స్టార్టప్ బ్లూస్మార్ట్, జనవరి 2019లో ప్రారంభమై, మొదట ఢిల్లీ-ఎన్సీఆర్‌లో పనిచేసి, ఆ తర్వాత బెంగళూరు, ముంబైలకు విస్తరించింది. అయితే ఆర్థిక అస్థిరత, నాయకత్వ నిష్క్రమణలు, నియంత్రణ విచారణల కారణంగా బ్లూస్మార్ట్ 2025 ఏప్రిల్ మధ్యలో తన కార్యకలాపాలను నిలిపివేసింది. గుడ్ న్యూస్ చెప్పిన టీజీఎస్ ఆర్టీసీ.. టికెట్లపై భారీ రాయితీ ప్రకటన..! గ్రీన్ ఎస్ఎమ్ లిమో ప్రస్తుతం ఢిల్లీలో అందుబాటులో ఉంది. ఇప్పుడు హైదరాబాద్ లో తన సేవలు ప్రారంభించనుంది. ఈ కంపెనీ ప్రీమియం ప్రయాణికుల రవాణా కోసం ప్రత్యేకంగా నిర్మించిన ఏడు సీట్ల పూర్తి ఎలక్ట్రిక్ ఎస్‌యూవీ అయిన విన్‌ఫాస్ట్ లిమో గ్రీన్ ఉపయోగిస్తోంది. ఈ వాహనం విశాలమైన క్యాబిన్, సున్నా కార్బన్ ఉద్గారాలు,సున్నితమైన ప్రయాణం దీనిని రోజువారీ ప్రయాణాలు, విమానాశ్రయ బదిలీలు, కుటుంబ ప్రయాణాలు, వ్యాపార పర్యటనలకు ఒకే విధంగా అనుకూలంగా చేస్తాయని గ్రీన్ ఎస్ఎమ్ పేర్కొంది. గ్రీన్ ఎస్ఎం ఎలక్ట్రిక్ క్యాబ్స్ ర్యాపిడో, ఓలా, ఉబెర్ గట్టి పోటీ ఉంటుంది. కాగా ఈ సంస్థ హైదరాబాద్ లో కార్లు నడిపేందుకు డ్రైవర్లను కూడా రిక్రూట్ చేసుకోనుంది. 12 గంటు పని చేస్తే నెలకు రూ.35 వేల జీతం ఇవ్వనుంది. ఇందుకు సంబంధించి రిక్రూట్ మెంట్ జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఈ వియత్నామీస్ మొబిలిటీ సర్వీస్ ప్రొవైడర్ ప్రతి వాహనంలో త్రాగునీరు, వెట్ టిష్యూలు, అవసరమైన సౌకర్యాలను అందుబాటులో ఉంచుతున్నట్లు పేర్కొంది. అంతేకాకుండా, ఈ వాహనాలలో సెక్యూర్-టు-సేఫ్ భద్రతా వ్యవస్థను పొందుపరుస్తారు. ఇందులో ఇంటీరియర్, ఎక్స్‌టీరియర్ కెమెరాలు, ఏఐ-ఆధారిత పర్యవేక్షణ సాంకేతికత, డ్రైవర్లు, ప్రయాణీకుల కోసం అత్యవసర సహాయ బటన్లు ఉంటాయి. డిస్క్లెమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

బెంగళూరు వాసులకు షాక్.. భారీగా పెరిగిన బస్ ఛార్జీలు..!



కర్ణాటక ప్రభుత్వం బుధవారం నాడు రాష్ట్రంలోని నాలుగు ప్రభుత్వ రవాణా సంస్థల బస్సు ఛార్జీలను పెంచింది. ఈ కొత్త ఛార్జీలు బుధవారం అర్ధరాత్రి నుంచి అమల్లోకి వచ్చాయి. కర్ణాటక రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ లో సగటున 23 శాతం, బెంగళూరు మెట్రోపాలిటన్ రవాణా సంస్థ లో 33 శాతం నుంచి 35 శాతం వరకు ఛార్జీలు పెంచాయి. రిటైర్డ్ ఐఏఎస్ అధికారి అతుల్ కుమార్ తివారీ నేతృత్వంలోని 'పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ ఫేర్ రెగ్యులేటరీ కమిటీ' మూడు రవాణా సంస్థలకు 25 శాతం, దీమీజకి 40 శాతం ఛార్జీల పెంపును సిఫార్సు చేసిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. పీటీఏఫ్ఆర్సీ సిఫార్సు చేసిన 45 శాతం పెంపుతో పోలిస్తే ప్రస్తుతం అమలు చేసిన పెంపు తక్కువగానే ఉంది. ఈ నాలుగు సంస్థల బోర్డులు 90 శాతం వరకు ఛార్జీలను పెంచాలని కోరినట్లు తెలిసింది. అయితే ప్రభుత్వం మాత్రం తక్కువ స్థాయిలోనే పెంచింది. బెంగళూరు మెట్రోపాలిటన్ రవాణా సంస్థ సాధారణ బస్సుల్లో రెండు కిలోమీటర్ల వరకు ప్రయాణానికి ఛార్జీ రూ. 4, రెండు నుంచి నాలుగు కిలోమీటర్ల వరకు రూ. 6 చొప్పున పెరిగాయి. గరిష్టంగా రూ. 12 వరకు పెంచారు. కెంపెగౌడ బస్ స్టేషన్ నుంచి శివాజీనగర్‌కు వెళ్లే ఛార్జీ రూ. 12 నుంచి రూ. 18కి, బనశంకరికి వెళ్లే ఛార్జీ రూ. 23 నుంచి రూ. 35కి పెరిగింది. బెంగళూరు వాసులకు గుడ్ న్యూస్ చెప్పిన సౌత్ వెస్టర్న్ రైల్వే.. నవంబర్ 1న వందే భారత్ స్లీపర్ ట్రై ఎయిర్ కండిషన్డ్ 'వజ్ర' సర్వీసుల్లో 6 కిలోమీటర్ల వరకు రూ. 5, ఆరు నుంచి 18 కిలోమీటర్ల వరకు రూ. 10, గరిష్టంగా రూ. 15 వరకు ఛార్జీలు పెరిగాయి. సెంట్రల్ సిల్క్ బోర్డ్ నుంచి హెబ్బాల్‌కు వెళ్లే ఛార్జీ రూ. 55 నుంచి రూ. 65కి పెరిగింది. ధరలు పెంచినప్పటికీ ఈ సంస్థలు నష్టాల్లోనే ఉంటాయని ఈ పెంపు ద్వారా నష్టాలను దాదాపు 25 శాతం వరకు తగ్గించవచ్చని రవాణా శాఖ మంత్రి తెలిపారు. ఈ రవాణా సంస్థలు మొత్తం 26,125 బస్సులను నడుపుతున్నాయి. వీటిలో 1,02,646 మంది సిబ్బంది పనిచేస్తున్నారు. ప్రతిరోజూ దాదాపు 1.24 కోట్ల మంది ప్రయాణికులు వీటిలో ప్రయాణిస్తుండగా, వారిలో సుమారు 74.40 లక్షల మంది మహిళలు 'శక్తి' పథకం కింద ఉచితంగా ప్రయాణిస్తున్నారు. ఛార్జీల పెంపు సాధారణ, ఎక్స్‌ప్రెస్, సుదూర ప్రాంతాలకు వెళ్లే బస్సులు, విమానాశ్రయ సర్వీసులన్నింటికీ వర్తిస్తుందని తెలిపారు. ప్రయాణ దూరానికి అనుగుణంగా సాధారణ బస్సు ఛార్జీలు గరిష్టంగా రూ. 9 వరకు పెరగనున్నాయి. గతంలో జనవరి 2025లో ఛార్జీలను సవరించినప్పుడు నార్త్ వెస్ట్రన్ కర్ణాటక రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ కళ్యాణ కర్ణాటక రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ సంస్థలు 33 శాతం పెంపును, అలాగే దీమీజ సంస్థ 42 శాతం పెంపును కోరాయని.. అయితే ప్రభుత్వం 15 శాతం పెంపునకు మాత్రమే ఆమోదం తెలిపింది. డీజిల్ ధరల పెరుగుదల, విడిభాగాలు, బస్సుల నిర్వహణ వ్యయం పెరగడం, అలాగే రవాణా సంస్థల ఉద్యోగుల వేతన సవరణ అవసరం వంటి కారణాల వల్ల ఈ ఛార్జీల పెంపు చేపట్టినట్లు తెలుస్తోంది. ఈ నాలుగు రవాణా సంస్థలకు కలిపి ఏటా సుమారు రూ. 2,000 కోట్ల నష్టం వస్తోందని, సంస్థల ఆర్థిక స్థిరత్వాన్ని కాపాడేందుకు ఎప్పటికప్పుడు ఛార్జీలను సవరించడం అవసరమని రవాణా శాఖ మంత్రి చెప్పారు. =వఽశీఎఎవఅఎవఽఎ టశీతీ ఎశీబ దీవఅస్త్రుశ్రీబతీబ నుంచి హైదరాబాద్‌కు 2 గంటలు.. చెన్నైకి 73 నిమిషాలు! బుల్లెట్ ట్రైన్ కారిడార్లకు ఆమోదం.. డిస్క్లెమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విష



గేమింగ్ రంగంలోకి సూపర్ స్టార్ మహేశ్ బాబు..

'టేక్‌డౌన్: జెనెసిస్'తో కొత్త ప్రయాణం!

టాలీవుడ్ సూపర్ స్టార్ మహేశ్ బాబు మరో కొత్త రంగంలోకి అడుగుపెట్టారు. ఇప్పటివరకు వెండితెరపై తన నటనతో ప్రేక్షకులను అలరిస్తున్న ఆయన.. ఇప్పుడు గేమింగ్ పరిశ్రమలోనూ తనదైన ముద్ర వేసేందుకు సిద్ధమయ్యారు. ముంబైకి చెందిన ప్రముఖ ఇంటరాక్టివ్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ షార్ట్ గన్ గేమ్స్‌లో వ్యూహాత్మక పెట్టుబడిదారుగా చేరారు. ఈ భాగస్వామ్యంతో మహేశ్ బాబు వ్యాపార ప్రయాణంలో మరో ఆసక్తికరమైన అధ్యాయం ముదలైంది. సినిమాలతో పాటు వ్యాపార రంగాలపైనా ఆసక్తి చూపించే మహేశ్ బాబు.. ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా వేగంగా విస్తరిస్తున్న గేమింగ్ పరిశ్రమలోకి రావడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ కొత్త భాగస్వామ్యం ద్వారా గేమింగ్ రంగంలో తన ఉనికిని చాటుకోవాలని ఆయన భావిస్తున్నట్లు తెలుస్తోంది. మహేశ్ బాబు పెట్టుబడిదారుగా చేరిన షార్ట్ గన్ గేమ్స్ సంస్థ 'టేక్‌డౌన్: జెనెసిస్' పేరుతో ఓ యాక్షన్ అడ్వెంచర్ గేమ్‌ను అభివృద్ధి చేయనుంది. ఈ గేమ్‌కు సంబంధించిన పూర్తి వివరాలు ప్రస్తుతం వెల్లడికాలేదు. గేమ్ కథాంశం, ప్రత్యేకతలు, ఏయే వేదికల్లో అందుబాటులోకి వస్తుంది, విడుదల తేదీ వంటి అంశాలపై సంస్థ ఇంకా అధికారిక ప్రకటన చేయాల్సి ఉంది. అలాగే ఈ సంస్థలో మహేశ్ బాబు ఎంత మొత్తాన్ని పెట్టుబడిగా పెట్టారనే వివరాలను కూడా వెల్లడించలేదు. ఆయన ఈ ప్రాజెక్టులో వ్యూహాత్మక పెట్టుబడిదారుగా భాగస్వామ్యం కావడం మాత్రమే ప్రస్తుతం అందుబాటులో ఉన్న సమాచారం. మహేశ్ బాబు ఇప్పటికే సినిమాలతో ఎంటు పలు వ్యాపార కార్యక్రమాల్లోనూ తనదైన ముద్ర వేస్తున్నారు. ఇప్పుడు గేమింగ్ రంగంలోకి అడుగుపెట్టడం ఆయన వ్యాపార ఆసక్తులకు మరో ఉదాహరణగా నిలుస్తోంది. ప్రపంచవ్యాప్తంగా గేమింగ్ పరిశ్రమకు ఆదరణ పెరుగుతున్న నేపథ్యంలో ఈ రంగంలో పెట్టుబడులు పెట్టడం ఆసక్తికరమైన పరిణామంగా మారింది.ముఖ్యంగా ప్రముఖ సినీ నటుడు ఈ ప్రాజెక్టులో భాగస్వామి కావడంతో 'టేక్‌డౌన్: జెనెసిస్'పై ప్రేక్షకుల్లో ఆసక్తి పెరిగే అవకాశం ఉంది. అయితే గేమ్ విజయానికి దాని కథ, రూపకల్పన, అటగాళ్లకు అందించే అనుభూతి వంటి అంశాలు కీలకం కానున్నాయి. సూపర్ స్టార్ కొత్త రంగంలోకి అడుగుపెట్టారనే వార్తతో అభిమానులు ఆసక్తిగా స్పందిస్తున్నారు. ఇప్పటివరకు సినిమాల్లో మాత్రమే చూసిన మహేశ్ బాబు పేరు ఇప్పుడు గేమింగ్ ప్రపంచంలోనూ వినిపించనుంది. ఈ భాగస్వామ్యం ద్వారా ఆయనకు ఎలాంటి ఫలితాలు వస్తాయి? 'టేక్‌డౌన్: జెనెసిస్' గేమ్ ఎప్పుడు విడుదలవుతుంది? అందులో మహేశ్ బాబు భాగస్వామ్యం ఏ స్థాయిలో ఉండనుంది? అనే ప్రశ్నలకు సంస్థ నుంచి వచ్చే తదుపరి ప్రకటనలతో సమాధానాలు లభించనున్నాయి.

హ్యాట్రిక్ కొట్టేందుకు సిద్ధమైన సూర్య..

'సీన్'పై భారీ అంచనాలు!



2026 సంవత్సరం కోలీవుడ్ స్టార్ హీరో సూర్య కెరీర్‌కు గోల్డెన్ పీరియడ్‌లా మారిపోయింది. దాదాపు దశాబ్ద కాలంగా బాక్సాఫీస్ వద్ద సరైన విజయాలు లేక ఇబ్బంది పడిన సూర్య, ఈ ఏడాది ఏకంగా రెండు బ్లాక్‌బస్టర్ హిట్‌లతో తన సత్తా చాటారు. 'కరుప్పు', 'విశ్వనాథ్ అండ్ సన్స్' సినిమాలతో రూ. 500 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టి సరికొత్త జోరుమీదున్న సూర్య, ఇప్పుడు తన మూడో సినిమా 'సీన్'తో హ్యాట్రిక్ విజయం సాధించేందుకు సిద్ధమవుతున్నారు. నవంబర్ 6న విడుదల కానున్న ఈ చిత్రంపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. గత కొద్ది సంవత్సరాలుగా 'ఎన్‌జీకే', 'కంగువ' వంటి సినిమాలు ఆశించిన స్థాయిలో విజయం సాధించకపోవడంతో సూర్య కథల ఎంపికపై తీవ్ర విమర్శలు వచ్చాయి. అయితే, వాటి నుంచి పాఠాలు నేర్చుకున్న ఆయన ఈ ఏడాది పూర్తిగా భిన్నమైన కథలతో ప్రేక్షకుల ముందుకు వచ్చి అదరగొట్టారు. మొదట ఆర్‌జే బాలాజీ దర్శకత్వం లో వచ్చిన ఫాంటసీ సోషల్ డ్రామా 'కరుప్పు' సినిమాతో సూర్యకు భారీ బ్రేక్ లభించింది. చట్టంలోని లూప్‌హోల్స్‌ను ప్రశ్నిస్తూనే, కమర్షియల్ హంగులతో తెరకెక్కిన ఈ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా దాదాపు రూ. 300 కోట్లు వసూలు చేసి ఆయన కెరీర్‌లోనే బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచింది. ఆ తర్వాత తెలుగు దర్శకుడు వెంకీ అట్లూరితో కలిసి సూర్య చేసిన 'విశ్వనాథ్ అండ్ సన్స్' చిత్రం కుటుంబ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. వయసులో తేడా ఉన్న ప్రేమకథాంశంతో తెరకెక్కిన ఈ చిత్రం ఎలాంటి భారీ యాక్షన్ సీన్లు లేకుండా చేపలం బలమైన భావోద్వేగాలు, చక్కని హాస్యంతో బాక్సాఫీస్ వద్ద రూ. 209 కోట్లకు పైగా వసూలు చేసింది. తెలుగు రాష్ట్రాల్లోనూ ఈ సినిమా ఘన విజయం సాధించడం విశేషం. ఇలా ఈ రెండు సినిమాల ద్వారా సూర్య తన బాక్సాఫీస్ స్థామినా ఏంటో మరోసారి నిరూపించారు. ఇప్పుడు మలయాళంలో 'రోమాంచం', 'అనేశం' వంటి విభిన్న చిత్రాలతో గుర్తింపు తెచ్చుకున్న జితూ మాధవన్ దర్శకత్వంలో సూర్య నటిస్తున్న తాజా చిత్రం 'సీన్'. నజ్రియా నజీమ్, నాస్లెన్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్న ఈ సినిమాపై భారీ అంచనాలున్నాయి. విభిన్నమైన కథాంశాలతో దూసుకుపోతున్న సూర్య, ఈసారికూడా విజయం సాధించి 2026ను తన నామ సంవత్సరంగా మార్చుకుంటారా లేదా అనేది నవంబర్ 6న తేలనుంది.

మమితా బైజు అసలు పేరు ఏంటో తెలుసా..? ఓ మిస్టేక్ వల్ల ఈ పేరు వచ్చిందట!



మమితా బైజు.. ఇప్పుడు సౌత్ఇండియాలో ఈ పేరు ఒక సంచలనం. ప్రేమలు మూవీతో మలయాళీలతో పాటు తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకున్న ఈ బ్యూటీ.. ఆ తర్వాత వరస సినిమాలతో దూసుకెళ్తోంది. ఇటీవల విశ్వనాథ్ అండ్ సన్స్, బెత్లెహోమ్ కుటుంబం యూనిట్‌తో భారీ విజయాలను అందుకుంది. ఈ ఏడాదిలో అత్యధిక హిట్లు అందుకున్న దక్షిణాది బూటీ మమితనే. తాజాగా ఈ బ్యూటీ ఓ ఆసక్తికర విషయాన్ని పంచుకుంది. ఇండస్ట్రీ ముత్తం మార్మోగుతున్న మమిత అనే పేరు..తనది కాదని..ఓ పొరపాటు వల్ల అసలు పేరు మారిపోయి ఈ పేరు స్థిరపడిందని వెల్లడించింది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మమిత మాట్లాడుతూ... 'నేను పుట్టినప్పుడు అమ్మనాన్నలు పెట్టిన పేరు సమిత. కానీ బర్త్ సర్టిఫికెట్ సమోదు చేసే సమయంలో జరిగిన పొరపాటు వల్ల 'సమిత' బాస్తా 'మమిత'గా రాశారు. ఈ విషయాన్ని మా నాళ్లు నాలుగైదేళ్ల వరకు గమనించలేదు. చివరికి నన్ను స్కూల్‌లో జాయిన్ చేసినప్పుడు సర్టిఫికెట్‌లో పేరు చూసి షాక్ అయ్యారు. కాకపోతే అప్పటికే చాలా ఏళ్లు గడిచిపోవడంతో చేసేదేమీ లేక వాళ్లకి ఇష్టం లేకున్నా ఆ పేరునే కొనసాగించారు. అలా నా పేరు సమిత నుంచి మమితగా మారిపోయింది' అని మమిత చెప్పుకొచ్చింది.

ఓటీటీలో 'రణబాలి'.. స్ట్రీమింగ్ ఎప్పుడంటే?



విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న జంటగా నటించిన తాజా చిత్రం 'రణబాలి'. రాహుల్ సంకృత్యాన్ దర్శకత్వం వహించిన ఈ సినిమా అక్టోబర్ 16న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ చిత్రం మిక్స్‌డ్ టాక్ సొంతం చేసుకుంది. బాక్సాఫీస్ వద్ద కూడా వసూళు ఫర్వాలేదనిపించింది. కాగా, ఈ సినిమా ఇప్పుడు ఓటీటీ విడుదలకు సిద్ధమైంది.

విడుదల తేదీపై సందేహాలు 'రణబాలి' నెట్‌ఫ్లిక్స్ వేదికగా ప్రేక్షకులను అలరించనుంది. ఈ నెల 13 నుంచి స్ట్రీమింగ్ కానున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ విషయాన్ని నెట్‌ఫ్లిక్స్ ఇటీవలే అధికారికంగా ప్రకటించినప్పటికీ.. ఆ తర్వాత ఆ పోస్టును తొలగించింది. దీంతో సినిమా ఓటీటీ విడుదల తేదీపై సందేహాలు నెలకొన్నాయి. నెట్‌ఫ్లిక్స్ ప్రకటించిన తేదీనే సినిమా స్ట్రీమింగ్ అవుతుందా? లేక విడుదల తేదీలో మార్పులు ఉంటాయా? అన్నది ఆసక్తికరంగా మారింది. దీనిపై ఓటీటీ సంస్థ నుంచి మరో సారి స్పష్టత రావాల్సి ఉంది. 1876--78 మధ్యకాలంలో మద్రాసు ప్రెసిడెన్సీలో వచ్చిన భయంకరమైన కరువు నేపథ్యంలో ఈ సినిమా సాగుతుంది. మద్రాసుకు కొత్తగా వచ్చిన కమిషనర్(అర్నాల్డ్ నోస్లూ)..అధికారులకు కొత్త కండీషన్ పెడతారు. ఇక్కడ పండించిన ప్రతి గింజా బ్రిటన్‌కు వెళ్లాల్సిందేనని ఆదేశిస్తాడు. ఎదురు తిరిగిన వాళ్లను దారుణంగా చంపేస్తాడు. ధాన్యాన్ని దేశం దాటించడానికి రైల్వే పనులు ప్రారంభిస్తాడు. కరువు సృష్టించి.. అక్కడ ప్రజలను పనికి వచ్చేలా చేస్తాడు. ఈ విషయం రాయలసీమ ప్రాంతానికి చెందిన పాలెగాడు సింగనమల బొబ్బిలి రణబాలి (విజయ్ దేవరకొండ) దృష్టికి వెళ్తుంది. భద్రమల్లన్న స్వామి ఆయుష్టుతో పెరిగిన రణబాలి.. బ్రిటీష్ పాలకులకు ఎలా ఎదురుదిరిగాడు? తినడానికి తిండిలేక అతి భయంకరమైన కరువుతో బాధపడుతున్న ప్రజలకు ఎలా అండగా నిలిచాడు? కరువుకు కారణమైన మద్రాసు కమిషనర్‌ని ఎలా అంతం చేశాడు? ఈ కథలో జయమ్మ(రష్మిక) పాత్ర ఏంటి? అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే.

షారుఖ్ ఖాన్ 'కింగ్' సంచలనం..

విడుదల ముందే రూ. 800 కోట్ల భారీ బిజినెస్!



బాలీవుడ్ బాద్షా షారుఖ్ ఖాన్ నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ మూవీ 'కింగ్' తెరపైకి రాకముందే బాక్సాఫీస్ వద్ద సరికొత్త చరిత్ర సృష్టిస్తోంది. టాలెంటెడ్ డైరెక్టర్ సిద్ధార్థ్ ఆనంద్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రం డిసెంబర్ 24, 2026న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. అయితే, సినిమా థియేటర్లోకి రాకముందే ప్రీ-రిలీజ్ బిజినెస్ పరంగా భారీ వసూళ్లను రాబట్టి బ్రేడ్ వర్గాలను ఆశ్చర్యపరుస్తోంది. ఇటీవల విడుదలైన 'తు మిలా జాయే' సాంగ్ టీజర్, రొమాంటిక్ విజువల్స్, యాక్షన్ సీక్వెన్సులు ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకోవడంతో సినిమాపై అంచనాలు తారాస్థాయికి చేరాయి. పలు మీడియా నివేదికల ప్రకారం.. 'కింగ్' సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ రైట్స్, థియేట్రికల్ డిస్ట్రిబ్యూషన్, ఓవర్సీస్ రైట్స్, మ్యూజిక్ అలాగే శాటిలైట్ లేదా టెలివిజన్ హక్కుల ద్వారా దాదాపు రూ. 800 కోట్లకు పైగా ప్రీ-రిలీజ్ బిజినెస్ లావాదేవీలను పూర్తి చేసుకున్నట్లు తెలుస్తుంది. ఈ భారీ డీల్స్ కారణంగా బాలీవుడ్ చిత్రసీమలో ఈ ప్రాజెక్ట్ అత్యంత భారీ క్రేజ్ సంపాదించుకున్న చిత్రంగా నిలిచింది. ఈ చిత్రానికి సంబంధించి మేకర్స్ పెట్టిన నిర్మాణ వ్యూహం కూడా హాట్ టాపిక్ అయింది. 'కింగ్' సినిమా అంచనా బడ్జెట్ దాదాపు రూ. 350 కోట్ల నుండి రూ. 450 కోట్ల వరకు ఉంటుందని సమాచారం. అంటే సినిమా విడుదలకు ముందే తన నిర్మాణ ఖర్చును సులభంగా అధిగమించడమే కాకుండా, పెట్టిన పెట్టుబడికి దాదాపు రెట్టింపు లాభాలను ప్రీ-రిలీజ్ డీల్స్ ద్వారా వెనక్కి రాబట్టినట్లు తెలుస్తోంది. ఈ చిత్రంలో షారుఖ్ ఖాన్ తో పాటు

M/S ACHUKATLA PUBLICATIONS D.NO. 9/1542, M.R. ROAD, GOOTY RS, ANANTHAPUR, ANDHRA PRADESH - 515402.